అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 17-8-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

నేడు మణిపూర్‌లో... రేపు ఎక్కడైనా...

బీజేపీ విచ్ఛిన్నకర రాజకీయాలపై బృందా కరత్, మరియం ధావలే వ్యాఖ్య



- బాధితులకేదీ సాయం?
- సీఎం బీరేన్ సింగ్‌ను తక్షణమే తొలగించాలి
- గవర్నర్ ఆందోళన సముచితమే
- రాష్ట్రపతిని కలిసేందుకు సమయం కోరాం

వివరాలు 6లో..

సంపుటి : 9 సంచిక : 228 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

గ్రీన్‌ఫీల్డ్‌పై జనాగ్రహం

ఖమ్మం కలెక్టరేట్‌ను ముట్టడించిన హైవే నిర్వాసితులు ... పోలీసుల అడ్డగింత

- బలవంతపు భూసేకరణపై అఖిలపక్ష నేతల ఆగ్రహం
- చట్టవిరుద్ధంగా భూసేకరణ సర్వే : తమ్మినేని
- రాజకీయాలకతీతంగా పోరాటం : కూనంనేని

నవతెలంగాణ-
ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నాగపూర్ టూ అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ సేకరణ సర్వేపై నిర్వాసితులు భగ్గుమంటున్నారు. బలవంతపు భూసేకరణను నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ముందుగా ఎస్‌ఆర్ గార్డెన్ వద్ద కలిసిన నిర్వాసితులు అక్కడి నుంచి వైరా రోడ్డు మీదుగా ప్రదర్శనగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. నిరసనకారులు కలెక్టరేట్ లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించగా అప్పటికే మోహరించిన పోలీసులు రోప్‌లు, బారికేడ్ల సహాయంతో అడ్డుకున్నారు. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రైతులు రెండు గంటలకు పైగా ఆందోళన నిర్వహించారు. అప్పటికే కలెక్టర్ బయటకు వెళ్లడంతో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. బలవంతపు భూసేకరణపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

చట్టవిరుద్ధంగా భూసేకరణ
తమ్మినేని వీరభద్రం,
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి

2013 భూసేకరణ చట్టానికి విరుద్ధంగా నాగపూర్- అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వే సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.. అందరినీ సంతోషపరిచే పద్ధతుల్లో తక్కువ నష్టంతో భూసేకరణ ఉండాలని చట్టం చెబుతున్నా.. తగిన పరిహారం ఇవ్వకుండా బలవంతంగా సర్వే చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆరైనా రైతుల గోడు వినాలని విజ్ఞప్తి చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలేవీ రైతుల బాధలు వినడం లేదన్నారు. రైతుల చట్టబద్ధ పోరాటాన్ని ప్రభుత్వం చట్టవిరుద్ధంగా అడ్డుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమక్షంలో జరగాల్సిన ...13లో

కార్పొరేట్ దోపిడీ

సమిథలు శ్రామికులే

- బతుకు భరోసా కోల్పోతున్న రవాణారంగ కార్మికులు

మొన్న వాడెవడో కరక్కాయల వ్యాపారం అంటూ కోట్లు కొల్లగొట్టేశాడు. ఈ మధ్యే మరొకడు పత్తితో ఒత్తుల వ్యాపారం అంటూ జనం నెత్తికి నూనె రాసి, కటకటాల్లోకి చేరాడు. మోసపోయేవాడు ఉంటే, మోసం చేసేవాడిది తప్పే కాదనే దుర్నీతి విస్తరిస్తోంది. 'తప్పు' అని నిర్ధారణ కానంతవరకూ అది సక్రమమే అని వాదించే కార్పొరేట్ దోపిడీకి పాలకులూ వత్తాసు పలుకుతున్నారు. ఇప్పుడు రవాణారంగంలో యాప్ ఆధారిత బహుళజాతి కంపెనీల హవా ఇలాంటి దోపిడీనే చేస్తోంది. రూపాయి పెట్టుబడి లేకుండా కోట్లు కొల్లగొట్టేస్తున్నారు.





ఎస్ఎస్ఆర్ శాస్త్రి

టూ వీలర్, కారు, ఆటో, ట్రాలీ, ట్రక్కు ఏదీ వాళ్లది కాదు. అవన్నీ కష్టజీవులు వాయిదాల పద్ధతుల్లో బతుకుతెరువు కోసం అప్పులు చేసి కొనుక్కున్నవే. వీళ్లనే పెట్టుబడిగా చూపించి యాప్ ఆధారిత రవాణా సంస్థలు ఆర్థిక, శ్రమ దోపిడీని కొనసాగిస్తున్నాయి. పాకెట్ మనీ కోసం ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు, ఎంతో కొంత ఆర్థిక వెసులుబాటు కోసం కాంట్రాక్ట్ అధ్యాపకులు, చిరుద్యోగులు తమ ద్వి చక్ర వాహనాలను 'ర్యాపిడో' వంటి యాప్ ఆధారిత సంస్థలకు అనుసంధానం చేసుకుంటున్నారు. మరికొందరు నిరుద్యోగ యువకులు, సాంప్రదాయ డ్రైవర్లు తమ వాహనాలను ఊబర్, ఓలా వంటి సంస్థలకు అనుసంధానం చేసుకుంటున్నారు. తొలి రోజుల్లో కాస్తో కూస్తో ఆదాయం వచ్చినట్టు కనిపించినా, మూడు నెలలు గడిచాక యాప్ బేస్డ్ కార్పొరేట్ సంస్థల నిజస్వరూపం వెల్లడవుతున్నది. ప్రతి రైడ్‌లోనూ 20 నుంచి ...13లో

నిటి ఆయోగ్ దుర్నీతి



ఊబర్, ఓలా వంటి యాప్ బేస్డ్ ఆధారిత కార్పొరేట్ సంస్థలపై 2022లో నిటి ఆయోగ్ ఓ అధ్యయనం చేసింది. దానిలో పై సంస్థల్లో రైడర్లుగా పనిచేస్తున్నవారెవరికీ ఇది ప్రధాన ఆదాయ వనరు కాదని పేర్కొంది. అసలు వారిని కార్మికులుగా గుర్తించేందుకు కూడా అంగీకరించలేదు. ఇక్కడ పనిచేసేవారంతా తమకు సౌకర్యవంతమైన సమయంలో, తక్కువ పనిగంటల్లో అదనపు ఆదాయన్ని సముపార్జించుకోవాలని చూసే వారేనని స్పష్టం చేసింది. ఈ వాదనపై బెంగలూరులోని నేషనల్ లా స్కూల్, లేబర్ స్టడీస్ సెంటర్, మౌంట్‌ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ సంస్థలు తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) సహకారంతో హైదరాబాద్‌లో అధ్యయనం చేశాయి. నిటి అయోగ్ వాదన ఏమాత్రం హేతుబద్ధమైంది కాదనీ, ఈ యాప్ ఆధారిత రవాణా సంస్థల్లో పనిచేస్తున్న మెజారిటీ డ్రైవర్లకు ఇదే ప్రధాన ఆదాయ వనరు అని నిరూపణ చేశాయి. వాహన యజమానుల ఆదాయాలు, ఖర్చులు అంచనా వేసి యాప్ ఆధారిత కార్పొరేట్ సంస్థల దోపిడీని బహిర్గతం చేశాయి.

వారం రోజుల్లో డబుల్..

లబ్దిదారుల ఎంపికలో రాజకీయ ప్రమేయం ఉండదు: మంత్రి కేటీఆర్

- ఇండ్ల నిర్మాణం, పంపిణీపై ఉన్నత స్థాయి సమీక్ష



వివరాలు 7లో

ఏడు మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఓకే

రూ.32,500 కోట్ల అంచనా వ్యయం

- తొమ్మిది రాష్ట్రాలు, 35 జిల్లాలు, 2,339 కిలో మీటర్ల రైల్వే నెట్‌వర్క్ విస్తరణ
- విశ్వకర్మ పథకానికి రూ.13 వేల కోట్లు
- పీఎం ఈ-బస్ సేవకు రూ.57,613 కోట్లు
- 169 పట్టణాల్లో 10 వేల ఈ-బస్సులు : కేంద్ర మంత్రి వర్గ నిర్ణయాలు

వివరాలు 6లో

సీటు కోసం పోటాపోటీ..

తమకే సీట్లివ్వాలంటూ అధిష్టానానికి మొర

- జనగామలో ముత్తిరెడ్డికి వ్యతిరేకంగా గ్రూపులు
- ఎమ్మెల్సీ పల్లాకు సీటివ్వాలంటూ భేటీలు
- ఘన్‌పూర్ తనదేనంటున్న రాజయ్య
- ఉప్పల్‌లోనూ అదే తిప్పలు
- శేరిలింగంపల్లిలోనూ అలాంటి సీనే
- అధికార బీఆర్ఎస్‌లో పరిస్థితి ఇది...





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనసభకు ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ అధికార బీఆర్ఎస్‌లో సీట్ల కోసం పోటా పోటీ నెలకొంటున్నది. ఒకటి కాదు.. రెండు కాదు... ఏకంగా 30 నుంచి 40 నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి తలెత్తుతున్నది. సిట్టింగులకు, ఆశావహులకు, మాజీ ఉద్యమకారులకు మధ్య సీట్ల కోసం పంచాయితీ నడుస్తున్నది. తాజాగా జనగామ స్థానం నుంచి ఈసారి ...6లో

ఇవేమి రేటింగ్స్ సామీ...!?

ఎర్రకోట వద్ద మోడీ డాబులు.. వాస్తవ చిత్రం అందుకు భిన్నం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుండి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగంలో అనేక విషయాలను ప్రస్తావించారు. అయితే వీటిలో కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలించి, వాటిలో వాస్తవమెంత అనే విషయాన్ని విశ్లేషిస్తే...

- బీజేపీ పాలనలో పలు సూచికలలో దిగజారిన స్థానాలు

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ తన తొమ్మిది సంవత్సరాల పాలనలో సాధించిన విజయాలను ఏకరువు పెట్టారు. భారత్‌ను ఆపడం అసాధ్యమని ప్రపంచ నిపుణులు చెబుతున్నారని, ప్రపంచంలోని ఏ రేటింగ్ సంస్థ అయినా భారత్‌ను గొప్పగానే చూపుతోందని మోడీ తెలిపారు. అయితే ప్రధాని చెప్పింది నిజమేనా? రేటింగ్ సంస్థలు మన దేశాన్ని గొప్పగా చూపుతున్నాయా? అంతర్జాతీయ సూచికలలో భారత్ స్థానం అంత అద్భుతంగా ఉన్నదా? అసలు ప్రపంచంలోని వివిధ సూచికలలో భారత్ ఏ స్థానంలో ఉందో చూద్దాం...

- 2022 ప్రపంచ అవినీతి అవగాహన సూచికలో భారత్ 85వ స్థానంలో ఉంది. 2014లో కూడా అదే స్థానంలో ఉంది. అంటే గత తొమ్మిది సంవత్సరాలలో ప్రపంచంలోని అవినీతి రేటింగ్‌లో మన పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు.
- 2022వ సంవత్సరపు ప్రపంచ సామాజిక పురోగతి సూచికలో భారత్ 127వ స్థానంలో (2014లో 114వ స్థానం) ఉండగా, 2020వ సంవత్సరపు సులభతర వాణిజ్య సూచికలో 63వ స్థానంలో (190 దేశాలలో)నూ, 2022వ సంవత్సరపు ప్రపంచ ఆవిష్కరణల సూచికలో 40వ స్థానంలోనూ నిలిచింది.



- ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ప్రకారం ప్రపంచ మానవాభివృద్ధి సూచికలో మొత్తం 191 దేశాలలో మన స్థానం 132. 2019లో ఈ స్థానం 129గా ఉంది. అంటే గత ఐదు సంవత్సరాల కాలంలో భారత్ మూడు స్థానాలు కోల్పోయింది.

తరువాయి 13లో

అణచివేత ఉన్న చోటే

విప్లవాలు, తిరుగుబాటు

సురవరం ప్రతాపరెడ్డి ధిక్కారానికి ప్రతీక: ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అణచివేత ఉన్నచోటే విప్లవాలు, తిరుగుబాటు వస్తాయని ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణలో పీడితుల పక్షాన రైతాంగ సాయుధ పోరాటం, నక్సలైట్, మావోయిస్టు పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. బషీర్‌బాగ్‌లోని టీయూడబ్ల్యూజే కార్యాలయాన్ని మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ బుధవారం పున:ప్రారంభించారు. అనంతరం సురవరంప్రతాపరెడ్డి ఆడిటోరియంలో ఐజేయూ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సురవరం ప్రతాప్‌రెడ్డి ధిక్కారానికి ప్రతీక అని, నిజాంకు వ్యతిరేకంగానే మాత్రమే పనిచేయలేదని, ప్రజలకు అన్యాయం చేస్తేవారిపై పోరాడారని, మనుషులంతా ఒక్కటేనని చాటిచెప్పారని తెలిపారు. విద్యంలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడారని, వితంతు వివాహాలను ప్రోత్సహించారని తెలిపారు. ఆయన వనపర్తి ఎమ్మెల్యేగా గెలిచారని, ఆయనొస్తే తమ ఆటలు సాగవని గమనించిన భూస్వామ్యవర్గాలు మంత్రి కాకుండా అణగదొక్కాయని గుర్తుచేశారు. రాజకీయంలో కులపిచ్చి పెరిగిందని, జాతికోసం పోరాడిన చాకలి అయిలమ్మ, కొమురంభీం, అంబేద్కర్‌లను కులాలకు అంటగట్టి పరిమితం చేస్తున్నారని అన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదన్నారు. సమాజంలో మంచిగా చదివినా, మంచిగా దందా చేసుకున్న, రాజకీయంలో మంచి పలుకుబడి ఉన్నా ఓర్చుకోలేని పరిస్థితి ఉందని, గౌరవ మర్యాదలు కూడా కరువయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ శిలాఫలకాల్లో మంత్రి పేరుండదని, ఒక్కోసారి దు:ఖం వస్తుందని, బాధనిపిస్తోందని అసహనం వ్యక్తంచేశారు. జర్నలిస్టుల పరిస్థితి 'బాహార్ శర్వానీ...అందర్ ఫరేషానీ'గా ఉంటుందని అన్నారు. ఉద్యోగుల తరహాల్లోనే జర్నలిస్టులకు సైతం హెల్త్‌కార్డులను రూపొందించే పని జరుగుతుందని తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ భావప్రకటనకు స్వేచ్ఛకు ప్రతిరూపమని అన్నారు. భావజాలానికి, జ్ఞానసంపదకు విజ్ఞాన కేంద్రమన్నారు. ప్రజల కోసం రష్యాలో లెనిన్, చైనాలో మావో, భారతదేశంలో మహాత్మగాంధీ, తెలంగాణలో సురవరం పత్రికలను స్థాపించారని గుర్తుచేశారు.

నేటి సమాజంలో జర్నలిస్టుల పని కత్తిమీద సాములా ఉందని, పత్రికలు వ్యాపారకేంద్రాలుగా మారాయని తెలిపారు. జలియన్‌వాలాబాగ్ సంఘటన జరిగి 100ఏండ్లు పూర్తయిన సందర్భంగా బ్రిటీషువారు క్షమాపణ చెప్పాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తుందని భావించామని, కానీ దేశభక్తికల్గిన బీజేపీ ప్రభుత్వం అలా చేయలేదని విమర్శించారు. సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సురవరం ప్రతాప్‌రెడ్డి ఓ లెజెండ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, హెచ్‌ఎండీఏ ఎస్‌ఈ పరంజ్యోతి, ఏపీ ప్రభుత్వ మీడియా సలహాదారులు డి.అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు విరాహత్‌అలీ, శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

హర్యానాలో మహిళా కోచ్ సస్పెన్షన్

మంత్రిపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన ఫలితం

చండీఘడ్ : లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ హర్యానా మంత్రి సందీప్ సింగ్‌పై ఆరోపణలు చేసిన మహిళా జూనియర్ అథ్లెటిక్ కోచ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు రాష్ట్ర క్రీడా శాఖ డైరెక్టర్ యషేంద్ర సింగ్ ఈ నెల 11న ఉత్తర్వులు జారీ చేశారు. పంచకుల జిల్లా క్రీడా అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అథ్లెటిక్ కోచ్‌ను సస్పెండ్ చేశామని, ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని ఆ ఉత్తర్వులలో వివరించారు. అయితే సస్పెన్షన్‌కు కారణాలను అందులో తెలియజేయలేదు. వెంబడించడం, అక్రమంగా నిర్బంధించడం, లైంగిక వేధింపులు, భయ పెట్టడం వంటి ఆరోపణలకు సంబంధించి సందీప్ సింగ్‌పై గత సంవత్సరం డిసెంబర్‌లో కోచ్ ఫిర్యాదు చేశారు. తన సస్పెన్షన్‌పై మహిళా కోచ్ స్పందిస్తూ 'అవును. నన్ను సస్పెండ్ చేశారు. కేసును ఉపసంహరించుకొని రాజీ చేసుకోవాలని నాపై బాగా ఒత్తిడి వచ్చింది. నన్ను ఎందుకు సస్పెండ్ చేశారో చెప్పలేదు. ఈ చర్యను ఎందుకు తీసుకున్నారో నాకు తెలియదు. నాపై ఒత్తిడి తెచ్చేందుకే ప్రభుత్వం మరోసారి ఈ ప్రయత్నం చేసింది. కానీ నేను తలవంచను' అని స్పష్టం చేశారు. ఆమె సోమవారం విధులకు హాజరైనప్పటికీ సాయంత్రం ఇంటి వద్ద సస్పెన్షన్ ఉత్తర్వులు అందజేశారు. ఎఫ్ఐఆర్ నమోదైన వారం రోజుల తర్వాత మంత్రిని క్రీడ, యువజన వ్యవహారాల శాఖ నుండి తప్పించారు. అయితే ఆయన ఇప్పటికీ ప్రింటింగ్, స్టేషనరీ శాఖ మంత్రిగా కొనసాగుతూనే ఉన్నారు. మాజీ ఒలింపియన్ అయిన సింగ్ గతంలో జాతీయ హాకీ జట్టుకు నేతృత్వం వహించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సైతం మంత్రికి వత్తాసు పలికారు. ఆరోపణలు వచ్చినంత మాత్రాన తప్పు చేసినట్లు కాదని చెప్పుకొచ్చారు.

IN THE COURT OF THEHON' BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD

O.S. NO. 1673 OF 2023

BETWEEN :
ICICI Bank Limited ...**Plaintiff**
AND
Sri Raja Rupavath ...**Defendant**

To,
Sri Raja Rupavath,
S/o. Sukriya Rupavath,
R/o. Flat No. 124, Amnagal,
Ranga Reddy, Raghavendra Nagar, Hyderabad- 500074

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **11-09-2023.** Therefore you are hereby directed to appear before the said court on **11-09-2023** either in person or through an advocate at **10:30 A.M.** or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
(R. RAJENDRA PRASAD)
Advocate

PUBLIC NOTICE

This is to inform the general public that **Bank of Baroda Gachibowli branch** intends to accept the undermentioned property standing in the name of **M/s DSR-SR PRIME SPACES LLP, Flat No. 1901, 18th floor, Block C, in the Project "THE WORLD AT JUBILEE HILLS", Jubillee Hills, Shaikpet Village, Hyderabad, Telangana - 500032** as a security for a loan/credit facility requested by one of its customers.

In case anyone has got any right/title/interest/claims over the undermentioned property, they are advised to approach the bank within 7 days along with necessary proof to substantiate their claim.

If no response is received within 7 days, it is presumed that the property is free of any charge/claim/encumbrance and bank shall proceed with the mortgage.

DETAILS OF PROPERTY: (Along with Survey No./ extent/ boundary)

Residential Flat bearing Flat No 1901, 18th Floor, Block C, admeasuring super built up area of 12440 Sq. ft in the Project "The World At Jubilee Hills", Jubilee Hills, Shaikpet Village, Hyderabad, Telangana-500081.

Branch Details/Contact No: **Bank of Baroda, Gachibowli Branch, No. 60/A & 61/A, Housing Board Colony, KSR Complex, Near DLF Road, Ground Floor, Hyderabad - 500032. Phone: 040-29554357, 8367788536. E-mail: vjgach@bankofbaroda.com / Web: www.bankofbaroda.com**

C. Rama Kumari, Advocate
H.No. 1-4-879/72, Flat No. 202, in Second Floor (Middle) in "UDAYA ISLAND B-BLOCK, SBI Officers Colony, Bakaram, Hyderabad - 80, **Ph.No.: 040-35579108, Cell: 9948337388.**

బహిరంగ ప్రకటన

ICICI Home Finance

రిజిస్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్రా-కుర్లా కాంప్లెక్స్, బంద్ర(ఈ), ముంబయి-400051.

బ్రాంచిని మార్చుట

మాస్టర్ డైరెక్షన్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ- హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వు బ్యాంక్) డైరెక్షన్స్, 2021 యొక్క పారాగ్రాఫ్ 39, 56 & 93 యొక్క నియమాలననుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అనుసటి, 9వ అంతస్తు, యూనిట్ నం.1005, వాసవి ఎంపిఎం గ్రాండ్, యెల్లారెడ్డిగూడ, అమీర్‌పేట్, హైదరాబాద్-500073 వద్దగల ఎన్‌డిఎంఎ బ్రాంచి ని, బిజినెస్ రికాలిబ్రేషన్ కారణంగా, నవంబర్ 2023 నుండి వర్తిస్తూ, డోర్ నం. 8-3-903/10, నాగార్జున నగర్ కాలనీ, యెల్లారెడ్డిగూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ-00073 వద్ద రిలోకేట్‌చేయుటకు ప్రతిపాదిస్తుంది. ఇతర వ్యాపార లావాదేవీలు (ఎన్‌డిఎంఎ బిజినెస్‌కు ఇతరత్రా)లను దయచేసి గమనించగలరు మరియు బ్రాంచి అమీర్‌పేట్ వద్ద గల పై చెప్పిన ఆవరణ నుండి పనిచేయుట కొనసాగిస్తుంది.

రెగ్యులేటరీ ప్రమాణాల ప్రకారం సూచించిన నోటీసు కాలవ్యవధి పూర్తి అయిన తరువాత బ్రాంచి ఆపరేట్‌చేయు సీజ్‌చేయబడుతుంది.

ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కం. లిమిటెడ్ తరఫున
ప్రియాంక శెట్టి
కంపెనీ సెక్రటరీ

Nagarjuna Fertilizers and Chemicals Limited

Regd. Office: D. No 6-2-248, Nagarjuna Hills, Punjagutta, Hyderabad 500082, Telangana, Website: www.nfcl.in ; Email: investors@nfcl.in ; Ph. 040-66544500
CIN: L24129TG2006PLC076238

వాటాదారులకు ప్రకటన

(ఎన్ఎఫ్‌సిఎల్ యొక్క ఈక్విటీ వాటాదారులు శ్రద్ధవహించుట కొరకు)

ఇందుమూలంగా నాగార్జున ఫెర్టిలైజర్స్ & కెమికల్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్‌సిఎల్) యొక్క సభ్యులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూరిటీస్ & ఎక్స్చేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)చే జారీచేయబడిన వరుసగా సర్క్యులర్ నంబరు సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79, సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11, సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62 మరియు సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/పిఓడి-2/పి/సిఐఆర్/2023/4 తేది: మే 12, 2020, జనవరి 15, 2021, మే 13, 2022 మరియు జనవరి 05, 2023తో చదువబడే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖచేత జారీచేయబడిన వరుసగా జెనరల్ సర్క్యులర్ నంబరు 14/2020, 17/2020, 20/2020, 02/2021, 02/2022 మరియు 10/2022 తేది ఏప్రిల్ 08, 2020, ఏప్రిల్ 13, 2020, మే 05, 2020, జనవరి 13, 2021, మే 05, 2022 మరియు డిసెంబర్ 28, 2022తో అనుసరించి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరులేకుండానే వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ ఇతర ఆడియో విజువల్ మాధ్యమాలు (ఓఎవిఎం) ద్వారా ఎన్ఎఫ్‌సిఎల్ యొక్క 17వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) సమీక్షించవచ్చును.

17వ ఏజియం సమాచార ప్రకటనలో ఇచ్చినట్లుగా వ్యాపారంను సమీక్షించుటకు విసి/ఓఎవిఎం ద్వారా శుక్రవారం, సెప్టెంబర్ 15, 2023న ఉ॥ 10.00గం.లు (భా.కా.ప్ర) కు ఎన్ఎఫ్‌సిఎల్ యొక్క 17వ ఏజియం నిర్వహించబడుతుంది. ఎంసిఎ సర్క్యులర్స్ & సెబీ సర్క్యులర్స్‌తో అనుసరించి, కంపెనీ/ డిపాజిటరీస్‌తో రిజిస్టరైన ఇమెయిల్ అడ్రెస్ గల అట్టి సభ్యులకు, వార్షిక రిపోర్టు 2022-23తో పాటు 17వ ఏజియం నోటీసు ఈ నోటీసు తేది నుండి కనీసం మూడు రోజుల్లోగా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పంపబడుతుంది. మరియు ఏదేని సభ్యునికి 17వ ఏజియం మరియు 2022-23 ఆర్థిక సం॥ కొరకు వార్షిక రిపోర్టు యొక్క భౌతిక కాపీలు పంపబడవు.

ఎన్ఎఫ్‌సిఎల్ యొక్క 17వ ఏజియం సమాచార ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.nfcl.in, వద్ద మరియు ఎక్కడైతే కంపెనీ యొక్క సెక్యూరిటీస్ జాబితాగా ఉంటాయో అట్టి స్టాక్ ఎక్స్చేంజిల వెబ్‌సైట్ల పై అనగా., బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com వద్ద మరియు www.nseindia.com వద్ద వరుసగా అందుబాటులో ఉంటాయి.

వారి ఇమెయిల్ అడ్రెస్ రిజిస్టరుచేసుకోని సభ్యుల కొరకు డీమేట్ విధానం, భౌతిక విధానంలో వాటాలు కలిగియున్న సభ్యులచే 17వ ఏజియం కాలవ్యవధిలో రిమోట్ ఇ-ఓటింగ్ & ఓటింగ్ కొరకు విధానం 17వ ఏజియం నోటీసులో ఇవ్వబడును.

సభ్యులు తమతమ ఇమెయిల్ అడ్రెస్‌ను/ బ్యాంకు ఖాతా వివరాలను దిగువ సూచనలు పాటిస్తూ కంపెనీ/ ఆర్‌టిఏ/డిపాజిటరీస్‌తో రిజిస్టర్‌చేసుకోవలసిందిగా కోరబడుచున్నది.

భౌతిక రూపంలో వాటాలు కలిగియున్న	investors@nfcl.in వద్ద కంపెనీస్ ఇన్-హౌస్ ఆర్‌టిఏతో నిర్ణీత ఫారం ఐఎస్ఆర్-1 మరియు ఇతర సంబంధిత ఫారాలలో వివరాలు రిజిస్టర్/అప్‌డేట్‌చేయవలెను. సభ్యులు నిర్ణీత ఫారాలను కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.nfcl.in/inv_InhouseRtaSta.htm వద్ద డౌన్‌లోడ్‌చేసుకోవచ్చును.
డిమేట్ హోల్డర్స్	దయచేసి మీ డిమేట్ ఖాతాలో మీ ఇమెయిల్ అడ్రెస్ & బ్యాంకు వివరాలు రిజిస్టర్‌చేసుకొనుట మరియు డిపిని సంప్రదించగలరు.

సభ్యులు 17వ ఏజియం, వార్షిక రిపోర్టు & ఇతర సమాచారాలను స్వీకరించుటకు వీలుగా వారు వెంటనే తమతమ ఇమెయిల్ అడ్రెస్ & బ్యాంకు ఖాతా వివరాలను రిజిస్టర్‌చేసుకోవలసిందిగా కోరబడుచున్నది, ఎలక్ట్రానిక్ ఫారంలో కాని మరియు సమయానుసారం కంపెనీచే ప్రకటించబడిన ఏదేని డివిడెండ్ సదరు బ్యాంకు ఖాతాలో నేరుగా జమఅవుతాయి.

For Nagarjuna Fertilizers and Chemicals Limited
సం/-
కె. రాహుల్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్

హైదరాబాద్
ఆగస్టు 17, 2023

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ బోడ సత్య నాగ సూర్యనారాయణ తండ్రి శ్రీ భాస్కర సత్యనారాయణ, వయసు సుమారు 64 సం॥లు, వృత్తి: సిఏ, నివాసం: ఫ్లాట్ నం.34, నిహార్ హౌస్, గణేష్ నగర్, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ-500 026, ఫోన్: +91 98480 53336, అనువారు బీబీనగర్ గ్రామం & మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నం.415 లో ఎక.1-10 1/2గుంటల విస్తీర్ణంతో వ్యవసాయ భూమి కలిగియున్నారు. అతను సరైన యజమాని, పట్టాదారుగా క్లెయించేస్తున్నారు మరియు ఎస్ఆర్ఓ-భువనగిరి వారి కార్యాలయంలో నిర్వహించిన రిజిస్టర్డు సేల్ డీడ్ నం.2121/1984, తేది: 06.12.1984 యొక్క విర్యూ ద్వారా పై పేర్కొన్న వ్యవసాయ భూమి యొక్క కబ్జాదారుగా ఉన్నారు. తదుపరి అతను మారేడ్‌పల్లి, సికింద్రాబాద్‌లోని అతని ఇల్లు & కవ్‌బోర్డులకు పేయింటింగ్ వేయించు సమయంలో 02.05.2023న ఒరిజినల్ రిజిస్టర్డు లింక్ సేల్ డీడ్ 2121/1984ను పోగొట్టుకున్నారు/తప్పిపోయినది. నా క్లయింట్ సాధ్యమైన అన్ని చోట్ల వెతికినప్పటికీ దానిని కనుగొనలేకపోయారు. పోగొట్టుకున్న ఏదైతే డాక్యుమెంట్‌ను ఎవరైనా కనుగొన్నచో, దానిని నా క్లయింట్ లేదా క్రింది సంతకందారుకు అప్పగించగలరు, దేనికైతే అతనికి/ఆమెకు బహుమతి ఇవ్వబడుతుంది. సదరు ఆస్తిలో ఎవరైనా వ్యక్తి ఏదేని హక్కులు, క్లెయింలు లేదా ఆసక్తి కలిగియున్నచో, వారు ఈ ప్రచురణ తేది నుండి పదిహేను రోజుల్లోగా రుజువు పత్రంతో క్రింది సంతకందారున్ని సంప్రదించవలెను. లేని పిమ్మట, నా క్లయింట్ లోన్ లావాదేవీలతో ముందుకు సాగుతారు, మరియు ఆ తరువాత ఎటువంటి క్లెయింలకు ఆస్కారం ఉండదు.

బిట్ల సదానందం, న్యాయవాది
ఫ్లాట్ నం.102, బాబా రెసిడెన్సీ,
ఇ.నం.11-1-439, చిలకలగూడ, సికింద్రాబాద్,
ఫోన్: +91 97 01 89 10 89

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 16 ఆగస్టు, 2023

నేటి నుంచి ఇంజినీరింగ్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్

అందుబాటులో ఉన్న సీట్లు 19,049

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎంసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలనీ, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. శుక్రవారం ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. గురువారం నుంచి ఈనెల 19 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు చేయాలని కోరారు. 23న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. 25 నాటికి కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. లేదంటే కేటాయించిన అభ్యర్థుల సీట్లు రద్దవుతాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ఇంకా 19,049 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇతర వివరాలకు https://tseamcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

SIGACHI INDUSTRIES LIMITED
229/1 & 90, KALYAN'S TULSIRAM CHAMBERS, MADINAGUDA, HYDERABAD - 500049, TELANGANA
CIN: L24110TG1989PLC009497

పిఎఎస్-1

(కంపెనీస్ (ప్రాస్పెక్టస్ & అలాట్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీస్) రూల్స్, 2014 యొక్క సెక్షన్ 27(1) మరియు రూల్ 7(2) అనుసరించి)

ఏదైతే జారీచేయబడిన ప్రాస్పెక్టస్ కొరకు అంశాలలో మార్పులు లేదా ప్రాస్పెక్టస్‌ను సిఫారసుచేసిన ఏదేని కాంట్రాక్ట్ యొక్క నియమాలను సవరించుట కొరకు ప్రత్యేక తీర్మానం యొక్క నోటీసు వివరాలు ఇచ్చే ప్రకటన.

కార్పొరేట్ గుర్తింపు సంబరు (సిఐఎన్)- ఎల్24110టిజి1989పిఎల్‌సి009497
కంపెనీ పేరు- సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు చిరునామా- 229/1&90, కళ్యాణ్ తుల్సిరామ్ చాంబర్స్, మదీనగూడ, హైదరాబాద్-500049- తెలంగాణ.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, తేది 10.08.2023 నాటి తీర్మానం ద్వారా, ఇష్యూ ధర రూ.163/- వాటా ఒక్కింటికి సరాసరిగా రూ.12,542.85 లక్షల వద్ద సుమారు 76,95,00 వరకుగల ఈక్విటీ వాటాల జారీతో సంబంధించి (జారీచేయబడిన ఏదైతే తేది 08.11.2021 కొరకు సవరణకు లేదా) తేది 08.11.2021నాటి ప్రాస్పెక్టస్‌ను పేర్కొంటూ కాంట్రాక్టు నియమాలలో సవరణకు బోర్డు ప్రతిపాదిస్తుంది.

సదరు తీర్మానం అనుసరించి, తదుపరి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు ప్రతిపాదన ఆమోదం కొరకు, వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులచే ప్రత్యేక తీర్మానం చేయబడుతుంది.

అట్టి సవరణ/మార్పులుకు సంబంధించిన వివరాలు దిగువ విధంగా ఉన్నవి:-

1) కాంట్రాక్టు నియమాలలో అంశాల సవరణ (అంశాలు మార్చుట)-తేది 22.10.2021 నాటి ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న పబ్లిక్ ఇష్యూ అంశాలలో ఎక్స్పాన్షన్ ప్రాజెక్టులలో ఒక దాని లొకేషన్ మార్చుటకు.
2) ప్రతిపాదిత సవరణ/ మార్పు వివరాలు- కర్నూలు (ఆం.ప్ర) నుండి దహేజ్ (గుజరాత్)కు సిసిఎస్ (క్రాస్‌కర్మెల్లోస్ సోడియం) ప్రాజెక్టు యొక్క రీలొకేషన్.
3) సవరణ కొరకు కారణం/పరిధి-
కర్నూలు (ఆం.ప్ర) నుండి దహేజ్ (గుజరాత్)కు సిసిఎస్ (క్రాస్‌కర్మెల్లోస్ సోడియం) ప్రాజెక్టు యొక్క రిలొకేషన్ కొరకు కారణం మరియు పరిధి దిగువ విధంగా:
- పరిపాలనా/ ఆపరేషనల్ సౌలభ్యం: దహేజ్ అనునది మద్దతు పరిపాలనా మరియు ఆపరేషనల్ వాతావరణాలను ఆఫర్‌చేస్తున్నది. ఏవైతే సుస్థిర రెగ్యులేటరీ ప్రాసెస్సర్స్ & మంచి మౌళికసదుపాయాలు, సిసిఎస్ ప్రాజెక్టును ఖచ్చితంగా నిర్వహించుటకు సులభ వాతావరణం కలిగియుంది.
- ముడి సరుకు సులభంగా లభ్యమవుతుంది: దహేజ్‌లో సులభంగా పొందు విలువలు ముడిసరుకు ఉన్నందున, అది సిసిఎస్ ప్రాజెక్టుకు లాభసాటి, ధరలో పొదుపు మరియు త్వరితగతిన ఆపరేషన్‌ను అభివృద్ధిచేయవచ్చును. సముద్ర తీరం ఉన్నందున, తదుపరిగా ఎగుమతి & దిగుమతి సదుపాయాలు కు సులభతరం.
- ప్రత్యేక ఆర్థిక జోన్ (సేజ్) లొకేషన్: సేజ్ లొకేషన్‌లో ఉన్నందున, అదనపు లాభాలు కలుగును, అంతేకాకుండా ఎగుమతి & దిగుమతి సులభం, హార్డిలెస్ తగ్గింపు మరియు అంతర్జాతీయ ట్రేడ్ అవకాశాలు మెండుగా ఉన్నవి.
- విలువలు బదిలీచేయవచ్చు: దహేజ్ యొక్క విసినిటీలో కంపెనీ యొక్క ప్రస్తుత తయారీ సదుపాయాలు ప్రత్యక్షంగా ఉన్నవి. వాటితోసహా కార్యకలాపాలు ఉన్నవి, సినర్జీస్ బదిలీచేయుట మరియు మార్చుట అవకాశాలు మరియు మొత్తానికి ప్రాజెక్ట్ సామర్థ్యం మెరుగుపరుచుట.
- మంచి వ్యాపార ప్రాస్పెక్టస్: దహేజ్ అనుకూలమైన మార్కెట్ అవకాశాలు మరియు సిసిఎస్ ఉత్పత్తుల కొరకు డిమాండ్‌ఉంది. అత్యధిక వ్యాపారంను చూరగొనుటకు అవకాశాలు మరియు కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీస్ కొరకు డిమాండ్ పెరుగుట, ప్రాజెక్టు కొరకు ప్రత్యామ్నాయం.
- కాంప్లెక్స్ ఎక్సిపియంట్ తయారీ సదుపాయాలు: దహేజ్ అనునది కాంప్లెక్స్ ఎక్సిపియెంట్ తయారీ సదుపాయాలు నెలకొల్పుట కొరకు తగినది ఇది సిసిఎస్ ప్రాజెక్టు సక్సెస్ లేదా లాభసాయి పరిశ్రమగల సిసిఎస్ ప్రాజెక్టుకు ఇది సిగ్నిఫికెంట్ కంట్రిబ్యూట్.

4) కంపనీ యొక్క ఆర్థిక స్థితి పై ప్రభావం పడదు- అందు కంపెనీ యొక్క ఏదేని ఆర్థిక స్థితిపై ప్రభాగం పడదు.
5) కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన మేజర్ రిస్క్ ఫ్యాక్టర్స్- తయారీ స్వభావం అదే విధంగా కేటాయించిన మొత్తంలో మార్పులేదు, దహేజ్, గుజరాత్ వద్ద ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న రిస్క్ ఫ్యాక్టర్స్ మినహాయించి సిసిఎస్ ప్రాజెక్టు యొక్క రిలొకేషన్‌కు సంబంధించిన ఏవేని తదుపరి రిస్క్ ఫ్యాక్టర్స్ లేవు.
6) డైరెక్టర్ల పేర్లు ఎవరైతే ప్రతిపాదిత మార్పు/సవరణపై ఓటువేస్తున్నవారు- నిల్
7) ఎవరైనా ఆసక్తిగల వ్యక్తి ఎక్స్‌ప్లెనేటరీ స్టేట్‌మెంట్‌తోపాటు ప్రత్యేక తీర్మానాల కాపీని ఉచితంగా కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద లేదా కంపెనీ సెక్రటరీ మిస్ శ్రేయ మిత్ర వారి కార్యాలయం: 229/1 & 90, కళ్యాణ్ తులసిరామ్ చాంబర్స్, మదీనగూడ, హైదరాబాద్-500049, తెలంగాణ వద్ద పొందవచ్చును లేదా దాని కాపీ కొరకు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా., www.Sigachi.com పై చూడవచ్చును.

సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
సం/- శ్రేయ మిత్ర
కంపెనీ సెక్రటరీ & కాంప్లైన్స్ ఆఫీసర్

తేది: 16.08.2023
ప్రదేశం: హైదరాబాద్

SIGACHI INDUSTRIES LIMITED
229/1 & 90, KALYAN'S TULSIRAM CHAMBERS, MADINAGUDA, HYDERABAD - 500049, TELANGANA
CIN: L24110TG1989PLC009497

34వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు, రికార్డు తేది మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఏజియం నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపార సమీక్షకుగాను, సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క సభ్యుల 34వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) 7 సెప్టెంబర్, 2023, గురువారం రోజున ఉ॥ 11:00గం.లకు ("విసి")/ ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాలు ("ఓఎవిఎం") ద్వారా నిర్వహించబడుతుంది.

సెబీ సర్క్యులర్ నం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79 తేది: మే 12, 2020 మరియు సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11 తేది: జనవరి 15, 2021న వరుసగా మరియు సర్క్యులర్ నం.14/2020 తేది: ఏప్రిల్ 08, 2020 మరియు సర్క్యులర్ నం.17/2020 తేది ఏప్రిల్ 13, 2020, 22/2020 తేది జూన్ 15, 2020, 33/2020 తేది సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేది డిసెంబర్ 31, 2020, 10/2021 తేది జూన్ 23, 2021, 20/2021 తేది డిసెంబర్ 08, 2021 మరియు సర్క్యులర్ నం.03/2022 తేది: 05.05.2022 (సేకరణలో "ఎంసిఏ సర్క్యులర్స్"గా పేర్కొనబడును)తో సంబంధించి సర్క్యులర్ నం.11/2022 తేది డిసెంబర్ 28, 2022, సర్క్యులర్ నం.20/2020 తేది మే 05, 2020తో చదువబడే ఎంసిఏ జనరల్ సర్క్యులర్ నం.02/2021 తేది జనవరి 13, 2021తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలతో అనుసరించి విసి/ఓఎవిఎం ద్వారా ఏజియం తెలియజేయబడుతుంది. ఏజియం వద్ద సభ్యుల భౌతిక హాజరు అవసరంలేదు. విసి/ఓఎవిఎం ద్వారా ఏజియంకు హాజరైన సభ్యులు, ఏజియం నోటీసులో సిఫారసుచేసిన విధానాలను పాటించుట ద్వారా ఏజియంకు కూడా హాజరవవచ్చును.

ఏజియం నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు మరియు వార్షిక రిపోర్టును సెబీ సర్క్యులర్ తేది మే 12, 2020తో అనుసరించి కంపెనీ/ డిపాజిటరీస్‌తో ఎవరి ఇమెయిల్ ఐడిలైతే రిజిస్టర్‌చేసుకున్నారో అట్టి వాటాదారులందరికి ఆగస్టు 16, 2023న పంపుట జరిగింది.

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 అనుసరించి, వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ & వాటా బదిలీ పుస్తకాలు 01.09.2023 నుండి 07.09.2023 (రెండు రోజులతో కలిపి) ముగిసియుంటాయి.

సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) ద్వారా విసి/ఓఎవిఎం ద్వారా ఏజియంకు హాజరగుటకు సభ్యులకు సదుపాయం కల్పించబడుచున్నది. సభ్యులు దానిని www.evotingindia.com వద్ద యాక్సెస్‌చేయవచ్చును.

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 యొక్క నియమాలలో, సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) (రిమోట్ ఇ-ఓటింగ్) యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఏజియం ప్రకటనలో ఇచ్చిన తీర్మానాలన్నింటి పై ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా వారి ఓటువేయుటకు సదుపాయంను కంపెనీ కల్పిస్తుంది. ఏజియం వేదిక రిమోట్ ఇ-ఓటింగ్ అదే విధంగా ఇ-ఓటింగ్ విధానం వినియోగించి సభ్యునిచేత ఓట్లువేయుటకు సదుపాయంను సిడిఎస్ఎల్‌చేత సమకూర్చబడును. సభ్యులందరికి తెలియజేయనది:

(1) 34వ ఏజియం నోటీసులో ఇవ్వబడిన వ్యాపారంను ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఓటింగ్ ద్వారా సమీక్షించవచ్చును.
(2) రిమోట్ ఇ-ఓటింగ్ 04.09.2023న ఉ॥ 9:00గం.లకు ప్రారంభమవుతుంది.
(3) రిమోట్ ఇ-ఓటింగ్ 06.09.2023న సా॥ 5.00గం.లకు ముగించబడుతుంది.
(4) డివిడెండ్ పరిగణించుట మరియు ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా లేదా ఏజియం వద్ద ఓటుకు అర్హత నిర్ధారణచేయుట కొరకు కటాఫ్ తేది 31.08.2023.
(5) కంపెనీ వాటాలు సేకరించిన మరియు ఏజియం నోటీసు పంపబడిన తరువాత కంపెనీ సభ్యుడైనా ఎవరైనా వ్యక్తి helpdesk.evoting@cdslindia.com వద్ద అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.
(6) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా లేదా ఏజియం వద్ద ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటుకు అర్హతగల ఇతరులు తీర్మానాలపై వారి ఓటువేయని ఎవరైనా, విసి సదుపాయం ద్వారా ఏజియంలో హాజరైన అట్టి సభ్యులుకు రిమోట్ ఇ-ఓటింగ్ మాధ్యమాలు సదుపాయం ఏజియం వద్ద అందుబాటులో ఉంటుందని సభ్యులు గమనించగలరు. ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేసిన సభ్యులు ఏజియంకు హాజరవవచ్చును కాని అచ్చట తిరిగి ఓటువేయుటకు అనుమతించబడరు.
(7) సభ్యులు ఎవరైతే వారి ఇమెయిల్ అడ్రెసెస్ రిజిస్టరు చేసుకోలేదో అట్టి వారిని వారి ఇమెయిల్ అడ్రెసెస్ ను డిపాజిటరీస్/కంపెనీ/రిజిస్ట్రార్ & వాటా బదిలీ ఏజెంట్ అనగా., బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో 34వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసుతోపాటు 2022-23 వార్షిక రిపోర్టు యొక్క కాపీలు స్వీకరించుటకు వారి ఇమెయిల్ అడ్రెసెస్‌ను రిజిస్టర్‌చేసుకోవలసిందిగా కోరబడుచున్నది.
(8) ఏజియం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.sigachi.com మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ https://www.evotingindia.com/. పై అందుబాటులో ఉంటుంది.
(9) సందేహాల విషయంలో, సభ్యులు సభ్యుల కొరకు తరుచుగా అడిగే ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) మరియు https://www.evotingindia.co.in యొక్క డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద అందుబాటు లోగల వాటాదారుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను పరిశీలించవలసిందిగా కోరబడుచున్నది లేదా సంప్రదించండి: మిస్ శ్రేయ మిత్ర, కంపెనీ సెక్రటరీ, 229/1 & 90, కళ్యాణ్ తులసిరాం చాంబర్స్, మదీనగూడ, హైదరాబాద్-500049, తెలంగాణ, ఇమెయిల్ ఐడి: cs@sigachi.com ఫోన్: 040 40114874.

ప్రశాంతంగా మరియు పారదర్శక విధానంలో ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు ఏజియం వద్ద ఓటింగ్‌ను స్క్రూటినైజ్‌చేయుటకు స్క్రూటినైజర్‌గా మిస్ ఆకాంక్ష, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీని కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు నియమించారు. స్క్రూటినైజర్ రిపోర్టుతోపాటు ఫలితాలు ఏజియం ముగిసిన సమయం నుండి 48 గంటలల్లోగా స్టాక్ ఎక్స్చేంజికి సమాచారం ఇవ్వబడు తుంది మరియు కంపెనీ వెబ్‌సైట్ www.sigachi.com పై ఉంచబడుతుంది.

సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున బోర్డు ఆదేశం ద్వారా
సం/-
శ్రేయ మిత్ర,
కంపెనీ సెక్రటరీ & కాంప్లైన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 16.08.2023

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేది (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. **HHEHYD00387365** 1. అబ్దుల్ జిలాని 2. షేక్ జైబున్నీసా	ఫ్లాట్ నం. 427, 4వ అంతస్తు, సారా హోమ్స్ రెసిడెన్సీ, బ్లాక్ 2 సర్వే నం. 18/3, ఉప్పర్‌పల్లి గ్రామం, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500030, తెలంగాణ	04.08.2023	08.08.2023 నాటికి రూ. 7,53,228.54/- (ఏడు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తలెంటిమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్ని చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.

సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, "బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున,
అధీకృత అధికారి

స్థలం : హైదరాబాద్

తేది : 16.08.2023 మా ప్రచురణకు సవరణ

BARTRONICS INDIA LIMITED

Registered Office: Survey No. 351, Raj Bollaram Village, Medchal Mandal & District, Telangana-501401, India
Website:www.bartronics.com, Ph: 040-49269269, Email: ashwani.singh@bartronics.com. CIN: L29309TG1990PLC011721

30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండలోన్ ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		30-06-2023 ఆడిట్‌చేయనివి	31-03-2023 ఆడిట్‌చేయనివి	30-06-2022 ఆడిట్‌చేయనివి	31-03-2023 ఆడిట్‌చేసినవి	31-03-2022 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుంచి రెవెన్యూ	1,207.25	1,205.41	1,536.71	5,262.71	6,556.18
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	50.51	(76.95)	(1,283.38)	(2,783.14)	(5,088.18)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	50.51	15,675.24	(1,283.38)	12,969.05	(5,088.18)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	45.66	13,770.14	(1,357.73)	11,022.44	(5,030.12)
5	కాలవ్యవధికి పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	45.66	10,081.67	313.69	11,022.44	(3,848.37)
6	ఈక్విటీ వాటా మూలధనం	3,045.77	3,045.77	3,404.89	3,045.77	3,404.89
7	గత సంవత్సరపు యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	(504.98)	(504.98)	(14,656.48)	(504.98)	(14,656.48)
8	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.1/- చొప్పున 04.11.2022 నుంచి)					
	- బేసిక్ (రూ.)	0.01	4.52	(3.99)	3.62	(14.77)
	- డైల్యూటెడ్ (రూ.)	0.01	4.52	(3.99)	3.62	(14.77)

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజి వెబ్‌సైట్: (www.bseindia.com & www.nseindia.com) మరియు కంపెనీస్ వెబ్‌సైట్: www.bartroncis.com పై లభించును.

బోర్డు తరఫున మరియు కొరకు
సం/- క్రిష్ణ కిషోర్ మాదివర్ల
డైరెక్టర్
DIN : (07582428)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2023

IVRCL LIMITED

Regd.Off: "MIHIR", 8-2-350/5/A/24/1B, Road No.2 Panchavati Colony, Banjarahills Hyderabad. Website: www.ivrcl.com Email: info@ivrinfra.com
CIN: L45201TG1987PLC007959

జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక (రూపాయలు ఇపిఎస్ మినహా లక్షల్లో)

క్ర. స.	వివరాలు	స్టాండ్అలోన్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సం॥నికి
		June 30, 2023 UNAUDITED	March 31,2023 AUDITED	June 30, 2022 UNAUDITED	March 31, 2023 AUDITED
I.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2,897.74	2,540.18	1,077.77	8,814.12
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహా యింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(62,132.33)	(62,246.43)	(53,855.51)	(230,201.26)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(62,132.33)	(62,246.43)	(53,855.51)	(230,201.26)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలతరువాత)	(62,169.90)	(62,284.00)	(53,893.08)	(230,351.55)
5.	సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	(62,150.85)	(62,288.38)	(53,866.22)	(230,275.35)
6.	ఈక్విటీ వాటా మూలధనం	15,657.95	15,657.95	15,657.95	15,657.95
7.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (త్రైమాసిక ఫలితాల కొరకు వార్షికం కానిది)	(7.94)	(7.96)	(6.88)	(29.41)

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజితో దాఖలుచేయబడిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక/ అర్థ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజి (ల) వెబ్‌సైట్లు అనగా., www.nseindia.com; www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.ivrcl.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

సం/-
సుతాను సిన్హా
IVRCL లిమిటెడ్ యొక్క లిక్విడేటర్
IBBI/IPA-003/IP-N00020/2017-18/10167

ప్రదేశం: హైదరాబాద్
తేది: ఆగస్టు 14, 2023

ABHISHEK INFRAVENTURES LIMITED

CIN: L45204tg1984plc111447
Reg. Off: 6c-B, 6th Floor, Melange Tower, Sy.No 80-84 3/B7,4,5,5/A,B,6,6/A,8(P)&17,9/A/16&25/9, Madhapur Hyderabad Rangareddi Tg 500081 In

30.06.2023తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (మొత్తం రూ.లక్షల్లో ఇపిఎస్‌కు మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సం॥	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సం॥
		30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	-	40.69	-	40.69	-	40.69	22.75	63.45
2	పూర్తి వ్యయాలు	4.22	7.83	2.87	39.60	4.72	10.25	24.30	63.46
3.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-4.22	32.86	-2.87	1.09	-4.72	30.44	-1.55	-0.01
4.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-4.22	32.86	-2.87	1.09	-4.72	30.44	-1.55	-0.01
5.	పన్ను తర్వాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-4.22	32.86	-2.87	1.09	-4.72	30.44	-1.55	-0.01
6.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-4.22	32.86	-2.87	1.09	-4.72	30.44	-1.55	-0.01
7.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/-చొ॥న)	504.90	504.90	324.90	504.90	504.90	504.90	324.90	504.90
8.	వాటా ఒక్కింటికి రాబడులు (కొనసాగుతున్న మరియు నిలిచి పోయిన ఆపరేషన్ల కొరకు) 1) బేసిక్ 2) డైల్యూటెడ్	-0.08	0.65	-0.08	0.02	-0.09	0.60	-0.04	-

ముఖ్యాంశాలు:

1. పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సిఫారసు చేయబడినవి మరియు వారి యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 14-08-2023 తేదీన నిర్వహించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ పరిమితంగా సమీక్షించబడినవి అవి స్టాక్ ఎక్స్చేంజ్‌తో అందుబాటులో ఉన్నవి.

అభిషేక్ ఇన్‌ఫ్రావెంచర్స్ లిమిటెడ్ తరఫున
సం/- నాగరాజు సూకల, పూర్తి కాలపు డైరెక్టర్
DIN: 09083708

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2023

ట్రెజరీలోనే వడగండ్ల పరిహారం

నిధులు విడుదలైనా పంపిణీ కాని వైనం ● ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు

వడగండ్ల వర్షాల పరిహారం పంపిణీకి నోచుకోవడం లేదు. ప్రభుత్వం నిధులు విడుదల చేసినా ట్రెజరీ లోనే ఉండి పోయాయి. మార్చిలో భారీ వర్షాలు, వడగండ్లతో వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పెద్దఎత్తున పంట నష్టం జరిగింది. రెండు జిల్లాల్లో 76 వేల ఎకరాల్లో పంటలను రైతులు నష్టపో యారు. 64 వేల మంది రైతులు నష్టాల్లో కూరుకున్నారు. వీరిని ఓదారుస్తూ సీఎం కేసీఆర్ పరిహారం ప్రక టించారు. కౌలు రైతులనూ ఆదుకుం టామని హామీ ఇచ్చారు. చెప్పినట్టే రూ.67.12 కోట్లు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కానీ, అవి పంపిణీకి నోచుకోలేదు. అధికారులంతా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాల్లో నిమగ్న మయ్యారు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

దిక్కుతోచని స్థితిలో వరంగల్ రైతులు


(ఫైల్)

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వడగండ్ల వర్షాలు వరంగల్, హన్మకొండ జిల్లాలను తీవ్రంగా దెబ్బతీశాయి. వరంగల్ జిల్లాలో ఎక్కువ నష్టం జరిగింది. జిల్లాలో 57 వేల 855 ఎకరాల్లో 56 వేల 843 మంది రైతులు తీవ్రంగా నష్టపోయినట్టు అధికారులు నిర్ధారించారు. హన్మకొండ జిల్లాలోనూ 6 వేల 200 ఎకరాల్లో 7,340 మంది రైతులు పంటలను నష్టపోయారు.

వరంగల్ జిల్లాలోని 11 మండలాల్లో 81 గ్రామాల్లో మొక్కజొన్న, 91 గ్రామాల్లో మిర్చి పంట భారీగా దెబ్బతింది. ఉద్యానపంటలు సైతం తీవ్రంగా దెబ్బతిన్నాయి. నష్టపరిహారం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడంలో కొంత జాప్యం జరిగింది.

ఈ క్రమంలో ఎన్నికల సంఘం శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి కేంద్రీకరించి సన్నాహక సమావేశాలను వేగవంతం చేసింది. కలెక్టర్లతోపాటు రెవెన్యూ యంత్రాంగం ఈ పనుల్లోనే నిమగ్నమయ్యారు.

దీంతో పంట నష్టపరిహారం కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ట్రెజరీలో మూలుగుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే నష్టపరిహారం పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ట్రెజరీలోనే రూ.67.12 కోట్లు

దెబ్బతిన్న పంటలను సీఎం కేసీఆర్ నర్సంపేట నియోజకవర్గం అడవి రంగాపురంలో స్వయంగా పరిశీలించారు. రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ప్రకటించారు. ప్రభుత్వం రూ.67.12 కోట్లు విడుదల చేసింది. అయితే, ఈ నిధులు ట్రెజరీలోనే వున్నాయి. గత ఏడాది జనవరిలో కురిసిన వడగండ్ల వర్షాలకు జిల్లాలో మిర్చి, మొక్కజొన్న పంటలు 16 వేల 810 ఎకరాల్లో దెబ్బతిన్నట్టు అంచనా వేసి రూ.8.89 కోట్ల నష్టపరిహారాన్ని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దాన్ని రైతులకు పంపిణీ చేసింది. గతంలో ఎప్పుడూ వర్షాలకూ దెబ్బతిన్న పంటలకు పరిహారం ప్రకటించిన దాఖలాలు లేవు. విమర్శలు రావడంతో గత ఏడాది జనవరిలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ప్రకటించి, నిధులు విడుదల చేయడమే కాకుండా, తాజా వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి బాధిత రైతాంగాన్ని ఓదార్చడానికి సీఎం కేసీఆర్ రావడం పట్ల రైతాంగానికి కాస్త ఊరటనిచ్చింది. వెంటనే నష్టపరిహారాన్ని పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



హాస్టల్లో వసతుల్లేవ్..

రోడ్డెక్కిన మోడల్ స్కూల్ విద్యార్థినులు

నవతెలంగాణ- మల్లాపూర్

తమకు కనీస మౌలిక వసతులు లేవని జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థి నులు రోడ్డెక్కారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పాఠశాలలో కనీసం దగ్గు, జలుబు, జ్వరానికి కూడా మందులు అందుబాటులో లేవని వాపో య్యారు. పాఠశాలలో కేర్ టేకర్, ఏఎన్ఎంలు లేరని ఏమైనా అనారోగ్య సమస్యలు వస్తే ఎవరికి చెప్పు కోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులుగా వార్డెన్ సెలవు పెట్టి వెళ్లారని, రాత్రి వేళ భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని చెప్పారు. సంబంధిత అధికారులు వచ్చి హామీ ఇస్తే తప్ప ధర్నా విరమింపజేసేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అలీముద్దీన్ విద్యార్థినులతో మాట్లాడారు. తాము అనుభవిస్తున్న బాధలు చెప్పలేనివి అని, ఎవరికి చెప్పుకున్నా తీర్చేవారే లేరంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ నవీన్‌కుమార్ ఘటనా స్థలానికి వచ్చి విద్యార్థి నులతో మాట్లాడారు. వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్క రిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మనది పేగు బంధం..

వారిది ఓటు బంధం

ప్రతిపక్షాలవి కుప్పిగంతులు

- సీనియారిటీకి- సిన్సియారిటీకి మధ్య ఎన్నికలు : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ-బోధన్

"ఎన్నికల ముందు ప్రతిపక్షాలు కుప్పిగంతులు వేస్తున్నాయి.. లేనిపోని హామీలు గుప్పించి ప్రజలను ఆగం చేస్తున్నాయి.. వారి మాటలు నమ్మి మోసపోవద్దు.. మనది (బీఆర్ఎస్) తెలంగాణ పేగు బంధం అయితే.. ప్రతిపక్షాలది ఓటు బంధం" అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఎన్ఎస్ఎఫ్ గ్రౌండ్లో బూత్ కమిటీలు, కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిందన్నారు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సహించడం లేదని, అందుకే కుల మతాల పేరుతో ప్రజలను విడగొడుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో జీవించడానికి ఏ ప్రాంతం నుంచి వచ్చినా ఆదరిస్తున్నామని చెప్పారు. బోధన్ నుంచి పనిచేసిన మాజీ మంత్రి సుందర్శన్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమీ చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 150 చెరువులను బాగు చేశామన్నారు. అందువల్ల ఈ ఎన్నికలు సీనియార్టీకి, సిన్సియారిటీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. ఎమ్మెల్యే షకిల్ ఆమీర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. బూత్ కమిటీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. రాష్ట్రంలో లక్ష 30 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ప్రయివేట్ సంస్థల్లో 30 లక్షలకుపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, బోధన్‌లో నిర్వహించిన ఉద్యోగమేళాలో ఎమ్మెల్యే షకీల్ 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని గులాబీ దండు తిరగబడితే తట్టుకోలేరని హెచ్చరించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర అంటూ పనికిరాని యాత్ర చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గరీబోళ్లని మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే షకీల్, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్, ఎంపీపీలు బుద్దె సావిత్రి, కొండెంగల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మెన్ విఆర్ దేశాయ్, జెడ్పీటీసీ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు బుద్దే రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

రెగ్యులర్ చేయాలని దీక్ష



నవతెలంగాణ-బాసర

నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం అభ్యర్థన దీక్ష చేపట్టారు. యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆర్జీయూకేటి ప్రధాన ద్వారం వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. డిగ్రీ లెక్చరర్ల వలే యూనివర్సిటీ గ్రాంట్స్ నిబంధనలు తమకు వర్తిస్తాయని, తమను కూడా రెగ్యులర్ చేయాలని కోరారు. లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు గోపాల్‌కృష్ణ, వినోద్ పాల్గొన్నారు.

25న వైద్య గర్జన సన్నాహక సభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రాథమిక సభ్యుల వైద్యగర్జన సన్నాహక సభ ఈ నెల 25న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు బుధవారం హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ అలుమ్ని బిల్డింగ్‌లో సమావేశమయ్యారు. ప్రభుత్వ వైద్యుల పెండింగ్ సమస్యలు -.వాటి పరిష్కార మార్గాల కోసం భవిష్యత్ కార్యాచరణ, వైద్యగర్జన సభపై వారు చర్చించారు. అన్ని విభాగాల్లో ఉన్న వైద్యులంతా ఒక్కటిగా ముందుకు వచ్చి సూచనలు, సలహాలివ్వాలని సమావేశం కోరింది. అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయాలతో ఐక్యంగా ముందుకెళ్లాలని తీర్మానించింది.

కేంద్రం విధానాలపై 1 నుంచి నిరసనలు

10 నుంచి తెలంగాణ విలీన వారోత్సవాలు ● విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



సాగర్ నీటివిడుదల చేయాలి
విలేకర్ల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1 నుంచి వారం రోజులపాటు గ్రామస్థాయి నుంచి నిరసన కార్యక్రమాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాల గూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా క్షేత్ర స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య పర్చ నున్నట్టు చెప్పారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై ప్రజలకు వివరిస్తామన్నారు. దేశంలో తెలంగాణ విలీనమైన సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. వీర తెలం గాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు వివరిం చాల్సిన అవసరం ప్రభు త్వంపై ఉందన్నారు. ఆనాడు జరిగిన ఉద్యమంలో వెట్టిచాకిరీ రద్దు, భూ పంపిణీ, 4వేల మంది ఆత్మబలిదానం, అప్పటి పరిస్థితిని ప్రజలకు వివరించాలన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 నుంచి 17వ తేదీ వరకు వారం రోజులపాటు సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు.

నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో ఇప్పటికే వరి నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, భూగర్భ జలాలు అడు గంటిపోయి సాగు కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీశైలం నుంచి కొంత వరకు నీరు సాగర్‌కు వస్తున్నందున ఉన్న నీటి నుంచి కొంత విడుదల చేసి చెరువులు, కుంటలు నింపితే భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. కొంతవరకు వరి నాట్లు, నారు మడులకు జీవం పోసినట్టు అవుతున్నదన్నారు. తక్షణమే నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాల న్నారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తులను వెంటనే క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేసి నిధులను విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పాపిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డు అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



సందీప్ కుమార్ సుల్తానియాకు టీజీయూఎఫ్ఏయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఫీల్డు అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ, జీతాలు పెంచాలని తెలంగాణ గ్రామీణ ఉపాధి ఫీల్డు అసిస్టెంట్ల యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.భూపాల్, ఎం.నారాయణగౌడ్, నాయకులు అంజయ్య తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ..రాష్ట్రంలో 7,651 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు 17 ఏండ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు అందుబాటు లో ఉంటూ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ పథకాలు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు గత పీఆర్సీ ఆధారంగా 30 శాతం జీతం పెంచి అమలు చేశారన్నారు. ఫీల్డు అసిస్టెంట్లకు మాత్రం పెంచలేదన్నారు. నిత్యావస రాల ధరలు విపరీతంగా పెరగడంతో ఫీల్డు అసి స్టెంట్ల కుటుం బాలు ఆర్థిక ఇబ్బందులకు గురవు తున్నాయని తెలి పారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.9,800 వేతనం కూడా అందరికీ సమానంగా రావడం లేదని వాపో యారు. జాబ్‌కార్డు హోల్డర్స్ పర్సంటేజీ సిస్టమ్ పెట్టడం వల్ల కొందరికి రూ.6,500, మరికొందరి రూ.8,000, అతి తక్కువ మందికి రూ.8,900 వేత నాలు అందుతున్నాయని వివరించారు. అందరికీ సమాన వేతనాలివ్వాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం ఫీల్డు అసిస్టెంట్లకు కూడా రూ.22,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లిస్టు-3లో ఉన్నవారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరారు. సర్క్యులర్ 4779ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వారిని సొంత మండలాల పరిధి లోకి బదిలీ చేసే అవకాశం కల్పించాలని కోరారు.

కేసీఆర్ పక్కన శకునిలా సోమేశ్‌కుమార్ | కేసీఆర్ హర్ ఘర్ మద్యం అంటున్నడు :బూర నర్సయ్యగౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ పక్కనున్న సోమేశ్‌కుమార్ శకునిలా తయారయ్యాడని బీజేపీ నేత, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ విమర్శించారు. బీజేపీ హర్‌ఘర్ తిరంగ అంటుంటే..కేసీఆర్ మాత్రం హర్ ఘర్ మద్యం అంటున్నాడన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 30 వేల మద్యం దుకాణాలు, పదివేలకుపైగా పబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్లు, 60 వేలకుపైగా బెల్టు షాపులు నడుస్తున్నాయన్నారు. బెల్టుషాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చొద్దని కోరారు. గౌడ్‌లకు, ఎస్టీలకు, ఎస్సీలకు రిజర్వేషన్లు పెట్టి మద్యం దుకాణాల టెండర్ దరఖాస్తును రెండు లక్షల రూపాయల నాన్ రీఫండ్ పెట్టారన్నారు. ఆర్థికంగా వెనుకబడినవారు అంత ఫీజు పెట్టి టెండర్లు ఎలా వేస్తారని ప్రశ్నించారు. దేశంలో అత్యధికంగా మద్యం రేట్లు ఉన్న రాష్ట్రం తెలంగాణేనని విమర్శించారు. రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్ మన రాష్ట్రంలో రూ.880 ఉందనీ, అదే యూపీలో రూ.560 మాత్రమే ఉందని చెప్పారు. గౌడ్‌లకు రిజర్వేషన్ చేసిన మద్యం దుకాణాలను గీత కార్మికుల సొసైటీలకివ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాలకు టెండర్ వేయడానికి రూ. 25 వేల ఫీజు పెట్టాలని సూచించారు. ఎలైట్ షాప్‌లను కేవలం కేసీఆర్ బినామీలే తీసుకుంటున్నారని ఆరోపించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా

మరో 25 రోజుల్లో

ఎన్నికల నోటిఫికేషన్

పనులు వేగవంతం చేయండి

సమీక్షలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కొత్తగూడెం

మరో 25 రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, ఈలోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధికారులకు సూచించారు. నియోజవర్గంలో రూ.3 వేల కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు వెంటనే చేయాలని, ముఖ్యమంత్రిని అడిగి నిధులు తీసుకు వస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. బుధవారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గంలో నెల రోజులుగా వాతావరనం స్తబ్ధుగా ఉందని, సీఎం కేసీఆర్ ఆశీర్వాదం, దేవుడి దయవల్ల కోర్టులో న్యాయం గెలిచిందని అన్నారు. కొత్తగూడెం నుంచి మీరే పోటీ చేయాలని కేసీఆర్ చెప్పారని వివరించారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు సుమారు రూ.215 కోట్ల నిధులు మంజూరు చేశారని, నియోజకవర్గంలోని 4 మండలాల్లో అభివృద్ధికిగాను పంచాయతీ రాజ్ శాఖకు సీఎం నిధుల నుంచి రూ.96 కోట్లు కేటాయించారని చెప్పారు. కొత్తగూడెం ప్రజలకు తాగునీటి కోసం కిన్నెరసానినూతన పైప్‌లైన్ నిర్మాణానికి రూ.135 కోట్లు మంజూరు చేయించినట్టు తెలిపారు. మెర్రెడు వాగు ఒడ్డు కోత నుంచి రక్షించేందుకు రూ.33 కోట్లతో పనులు చేపట్టనున్నట్టు చెప్పారు.

పాల్వంచ అస్పత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేస్తామన్నారు. పాల్వంచలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. త్వరలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు వస్తారన్నారు. సుజాత నగర్ మండల పరిధిలోని మంగపేట వంతెన ప్రారంభోత్సవానికి పంచా యతీ శాఖ మంత్రి రానున్నారని చెప్పారు. త్వరలో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలలో వివిధ రకాల 500 అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పనులకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీ సీఈఓ మెరుగు విద్యాలత, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కొత్వాల శ్రీనివాస్, ఎంపీపీలు బాదవత్ శాంతి, భూక్య సోనా, డాక్టర్ రవిబాబు, డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నర్సింగ్ కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించాలి : టీఎన్ఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ నర్సింగ్ సమితి (టీఎన్ఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎన్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కురుమేటి గోవర్ధన్, అధ్యక్షులు కె.ధనుంజయలు బుధవారం సచివాలయంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం.రిజ్వీని కలిసి వినతిపత్రం సమర్పించారు. 1964లో వచ్చిన చట్ట ప్రకారం కౌన్సిల్‌కు ఎన్నికలు జరపాల్సి ఉన్నప్పటికీ గత 52 సంవత్సరాలలో ఒక్కసారి కూడా నిర్వహించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పురుషులకు అవకాశం కల్పించాలి

ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో బీ.యస్సీ నర్సింగ్ కోర్సుల్లో పురుష అభ్యర్థులకు అవకాశం కల్పించాలని వారు కోరారు. పురుషుల పట్ల వివక్షకు వ్యతిరేకంగా 2005లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి ప్రభుత్వం నర్సింగ్ వృత్తిలో అవకాశాలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని వారు గుర్తుచేశారు. వైద్య ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్ వంటి కోర్సుల్లో లింగ భేదం లేకుండా అవకాశాలు కల్పిస్తూ నర్సింగ్ కళాశాలల్లో మాత్రం పురుషులకు అవకాశం కల్పించడం లేదని రిజ్వీ దృష్టికి తీసుకెళ్లారు.

ఇల్లందలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీకొన్న లారీ.. ఆరుగురు మృతి
- మృతులు బీహార్‌కు చెందిన కూలీలు, వరంగల్ జిల్లా ఆటో డ్రైవర్
- మరొకరి పరిస్థితి విషమం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన వరంగల్ సీపీ రంగనాథ్



నవతెలంగాణ-వర్ధన్నపేట

బతుకుదెరువు కోసం బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన కూలీలను లారీ చిదిమేసింది.. కాయకష్టం చేసుకుని కుటుంబాలను పోషించుకున్న వలస కూలీలు బుధవారం ఉదయం పని కోసం ఆటోలో వెళతుండగా రాజస్థాన్‌కు చెందిన లారీ కబళించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతిచెందారు. ఇందులో ఒకరు ఆటో డ్రైవర్. ఈ ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

బీహార్ రాష్ట్రానికి చెందిన కొన్ని కుటుంబాలు 20 ఏండ్ల కిందట బీహార్ నుంచి హైదరాబాదుకు వచ్చాయి. అందులో కొందరు కొన్ని రోజుల కిందట వరంగల్ చేరుకున్నారు. అడవుల్లో చెట్లపై తేనె తుట్టెలు తీసి రహదారుల వెంట తేనె విక్రయించి జీవనం సాగిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఆరుగురు యువకులు వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన ఆటోను కిరాయికి మాట్లాడుకుని వర్ధన్నపేటకు బయలుదేరారు. ఆటో 7.45 గంటల సమయంలో ఇల్లంద గ్రామానికి చేరుకోగానే తొర్రూర్ వైపు నుంచి వరంగల్ వైపు వెళ్తున్న రాజస్థాన్ లారీ ఆటోను బలంగా ఢీకొంది. దాంతో ఆటోలో ఉన్న భట్టు శ్రీనివాస్(45) (వరంగల్ శివనగర్ ఆటో డ్రైవర్), బీహార్‌కు చెందిన జాబోదు కురెరి (25), సురేష్ బీహార్ (50), నితీష్ మండల్ (20), మేరీ బీహార్(20), రూప్‌చంద్(35) మృతిచెందారు. అమీర్ అనే మరో వ్యక్తి మాక్స్‌కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన పరిస్థితి విషమంగా ఉంది. మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలను పరిశీలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్టు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మృతదేహాలను వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పరిశీలించిన వరంగల్ సీపీ రంగనాథ్

ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంపై వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ విచారం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఆయన ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అధికారులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. లారీ అతివేగం నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లే ఈ ప్రమాదం జరిగిందన్న సీపీ విచారణ చేస్తున్నట్టు వెల్లడించారు. బతుకుదెరువు కోసం వలస కూలీలుగా వచ్చిన వారు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమన్నారు.

సంపాదకీయం


(ఎ)జెండా ఊంచా రహే హమారా!

77వ స్వాతంత్ర్య దినోత్సవాన ఢిల్లీలో ప్రధాని మోడీ ఎ'జెండా'ను ఎగురవేశారు. ఆయన ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ఇది పదోసారి. అనంతరం 89నిమిషాల పాటు జాతినుద్దేశించి చేసిన సుదీర్ఘ ప్రసంగంలో పసలేదు. ఎక్కువ తన పేరును తానే చెప్పుకోవడం, కాంగ్రెస్ పేరును ఉచ్చరించడం కనిపించాయి. ఇందులో కొత్తదనం కనపడకపోగా

తాను తెచ్చిన సంస్కరణల వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ బాగుందని చెప్పారు. ప్రపంచంలో మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మార్చేందుకు వాగ్దానం చేశారు. అసలు దేశంలో ప్రజల కొనుగోలు శక్తి మందగించింది. పెట్రోల్, డీజిల్ భారాన్ని తమ భుజాలపై మోస్తున్నారు. విద్య, వైద్య రంగాలు అచేతనంగా ఉన్నాయి. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ వంటి వాటితో బాదుతూనే ఉన్నారు. ఇవేవీ ప్రధాని ప్రసంగంలో ప్రస్తావనకు కూడా నోచుకోలేదు కదా! ఇంకా యువత గురించి కూడా మాట్లాడారు. ఏటా తాను ఇస్తానని చెప్పిన రెండు కోట్ల ఉద్యోగాల వాగ్దానం గుర్తుకు రాకపోవడం విచారకరం.

పార్లమెంట్‌లో, వేదికల్లో, ప్రారంభోత్సవాల్లో మాట్లాడినట్టుగానే ప్రతిపక్షాలపై విమర్శల బాణాన్ని ఎక్కుపెట్టారు. మళ్లీ ప్రజల ఆశీర్వాదాల కోసం యాభైఆరు ఇంచుల ఛాతిని కిందకు వంచారు. గెలిపిస్తే వచ్చే ఏడాది ఇక్కడినుంచే ప్రసంగిస్తా నన్నారు. తాను కలగన్నా, చెమటోడ్చినా అంతా ప్రజల కోసమేనని, ఆశ, శ్వాస, ధ్యాస అంతా దేశమేనని చెప్పుకొచ్చారు. అయితే మూడునెలలుగా మణిపూర్‌లో మండుతున్న విభజన మంటలు ఆయనకు కళ్లోకి రాకపోవడం అక్కడి ప్రజలు చేసుకున్న పాపం! ఈ తొమ్మిదేండ్ల పాలనలో దేశంలో తాను తీసుకొచ్చిన సంస్కరణలు, అభివృద్ధి అంశాల గురించి మరిచిపోయారు. ఉంటే కదా మాట్లాడేందుకు...ఆయనదంతా కులం, మతం, విధ్వంసం, విభజనవాదం! అందుకే పదేపదే ప్రధాన ప్రతిపక్షంపై నిందలు మోపారు. వారి పాలనపై చిందులు తొక్కారు. ఎమర్జెన్సీ, ముఖ్యమంత్రుల మార్పు, అవినీతి, వారసత్వ పాలన గురించి వ్యాఖ్యలు చేశారు. ఇందులో వాస్తవ అవాస్తవాలను పక్కనపెడితే అవినీతి గురించి మోడీ మాట్లాడటం ఆశ్చర్యకరం. తను గెలవడానికి సహకరించిన బడాపెట్టుబడిదారులకు లాభం చేకూర్చేందుకు చేసిన విదేశీ వ్యూహాలు, స్వదేశీ ఎత్తుగడలు తెలియనివా? కార్పొరేట్ కబంధ హస్తాల్లో నేడు దేశం కొట్టు మిట్టాడుతుంటే చూస్తూ మిన్నకుండే విన్యాసాల గురించి చెప్పతరమా?


ముఖ్యమంత్రులను మార్చడం గురించి మాట్లాడం మరీ హాస్యాస్పదం. ఎందుకంటే వీరు ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రుల్నే సకల కళల(ఈడీ, సీబీఐ, ఐటీ)తో మార్చే పనుల్లో నిమగ్నమై ఉంటారు కదా! విద్వేషాలు రగిల్చిన మణిపూర్ సీఎం గద్దెదిగాలని ప్రజలు డిమాండ్ చేస్తే 'ఆయన ఏ తప్పు చేయలేదు. మార్చడం కుదరదు' అని నిర్మోహమాటంగా చెప్పిన కేంద్రహోంమంత్రి అమిత్‌షా ధైర్యం ఎవరికీ ఉండదేమో! అందుకే వారు ముఖ్య మంత్రుల్ని మారుస్తూ వచ్చారేమో! దేశం అల్లకల్లోమైనా పదవులు, సీట్లను పట్టుకుని వేలాడటమే కదా బీజేపీ - ఆరెస్సెస్ పరివారం పని.



ప్రతిపక్షాలపై శ్రద్ధ పెట్టి చేసిన ఉపన్యాసమంతా సొంతపార్టీపై పెడితే కనీసం జనాల్ని ఆత్మవంచనకు గురిచేస్తున్నామనే ఆలోచనైనా వచ్చేది. వారసత్వం గురించి మాట్లాడటం కూడా మంచిదే. కానీ వీరు చెప్పే తల్లిలాంటి ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందని గుండెమీద చేయివేసుకోని చెప్పగలరా? సృష్టిస్తున్న సమస్యలన్నీ ప్రజల్ని పక్కదారి పట్టించేవే కదా! జరుగుతున్న నేరాలు, ఘోరాలకు సజీవ సాక్ష్యాలు డబులింజన్ సర్కార్లు! ముందు ఇవన్నీ వీరు తమ ఇంట్లో (పార్టీలో) మాట్లాడిన తర్వాత ఇతరుల గురించి చెబితే వినడానికైనా బాగుంటుంది. కానీ అవన్నీ వదిలేసి ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నట్టుగా స్వాతంత్ర్యదినోత్సవంలో మాట్లాడితే ఎలా?

తాను తెచ్చిన సంస్కరణల వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ బాగుందని చెప్పారు. ప్రపంచంలో మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మార్చేందుకు వాగ్దానం చేశారు. అసలు దేశంలో ప్రజల కొనుగోలు శక్తి మందగించింది. పెట్రోల్, డీజిల్ భారాన్ని తమ భుజాలపై మోస్తున్నారు. విద్య, వైద్య రంగాలు అచేతనంగా ఉన్నాయి. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ వంటి వాటితో బాదుతూనే ఉన్నారు. ఇవేవీ ప్రధాని ప్రసంగంలో ప్రస్తావనకు కూడా నోచుకోలేదు కదా! ఇంకా యువత గురించి కూడా మాట్లాడారు. ఏటా తాను ఇస్తానని చెప్పిన రెండు కోట్ల ఉద్యోగాల వాగ్దానం గుర్తుకు రాకపోవడం విచారకరం. మహిళల కృషిని కొనియాడారు. చంద్రయాన్-3లో వారి ప్రతిభ గురించి మాట్లాడారు. కానీ అహర్నిశలు శ్రమించి రాకెట్ విజయవంతానికి కారణమైన శాస్త్రవేత్తలకు వేతనాలెందుకు ఇవ్వడం లేదు. ఇవన్నీ 'మాన్‌కీబాత్'లో మాట్లాతారమో! చూద్దాం. ఇప్పటికైతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలవడం అషామాషీ కాదని అర్థమైనట్టుంది... కర్నాటక ఫలితాలు మామూలుగా లేవుకదా! ముందు ఐదు రాష్ట్రాలు, ఆ పైన పార్లమెంట్ ఎన్నికలు ఎంతో దూరంలో లేవు మరి...! అందుకే మణిపూర్‌పై ముప్పయి సెకన్లు కార్చిన మొసలికన్నీరు ఎర్రకోటపైనా కనిపించింది.

పౌరసత్వ చట్టానికి వక్ర భాష్యాలు



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

2019 జనవరి 8న పార్లమెంట్‌లో పౌరసత్వ చట్టానికి సవరణ ఆమోదం పొందింది. దీని ప్రకారం విదేశాల నుండి వచ్చిన మైనార్టీలకు పౌరసత్వం కల్పించడానికి సవరణ చేసింది. ముస్లిం వలసదారులను మినహాయిస్తూ, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుండి వచ్చిన హిందూ, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన, పార్శిలకు మాత్రమే పౌరసత్వం కల్పించటానికి సవరణ చట్టం తీసుకొచ్చారనేది స్పష్టం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 16, 58, 66, 124, 217 ప్రకారం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950లోని సెక్షన్ 16 ప్రకారం పౌరసత్వం ఇవ్వొచ్చు. కానీ ఇందుకు విరుద్ధంగా బీజేపీ కొన్ని అంశాలకే చట్ట సవరణ చేసింది. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని అమలు చేయబోమని పన్నెండు రాష్ట్రాలు ప్రకటించడాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతున్నది. పార్లమెంట్‌లో మెజార్టీ ఉన్నదని చట్టాలు చేసినంత మాత్రన భారతదేశంలోని లౌకికతత్వాన్ని, భిన్నత్వంలోని ఏకత్వాన్ని మార్పు చేయడం సాధ్యం కాదు. పౌరసత్వ చట్టానికి చేసిన సవరణలో మయన్మార్ నుండి వచ్చిన రోహింగ్యా ముస్లింలకు, శ్రీలంక తమిళులకు, నేపాల్, భూటాన్ నుండి వలసొచ్చిన వారికి మాత్రం పౌరసత్వం వర్తింప చేయలేదు.

ఇక భారత్-పాకిస్థాన్‌కు జరిగిన ఒప్పందాలను వక్రీకరిస్తూ ఈ మధ్య అభూతకల్పనలు ప్రచారం చేస్తున్నారు. భారత ప్రధాని నెహ్రూ, పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ ఒప్పందాన్ని కూడ వక్రీకరించారు. 1950 ఏప్రిల్ 8న ఇరు ప్రధానుల మధ్య పది అంశాలతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం తమ తమ రాజ్యాంగంలో మార్పులు చేసుకుంటున్నట్లు ఇద్దరు ప్రధానులు ప్రకటించారు. "The Prime Minisiter of India has drawn attention to the fact that these rights are guaranteed to all minorities in India by its Constitution. The Prime Minister of Pakistan has pointed out that similar provision exists in the Objectives Resolution adopted by the Constituent Assembly of Pakistan" అని ఒప్పందంలో ఉంది. దీన్ని కూడా వక్రీకరించారు. ఒప్పందం ప్రకారం తూర్పు బెంగాల్, పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపురలో జరిగిన మత ఘర్షణల కారణంగా చాలా మంది వలసబాట పట్టారు. వలసలు వెళ్ళినవారి స్థిర చర ఆస్తులను మరొకరు ఆక్రమించకూడదని 1950 డిసెంబర్ 31లోపు వచ్చిన వారికి తిరిగి వారి ఆస్తులు అప్పగించాలని ఒప్పందంలో ఉంది. రెండు దేశాలలో మైనార్టీ కమిషన్లు ఏర్పాటు చేయాలి. ఆ మైనార్టీ కమిషన్ల అనుమతితో తిరిగొచ్చిన వారికి పునరావాసం కల్పించాలి. ఇరు దేశాల మంత్రులు చైర్మన్‌లుగా ఒక మెజార్టీ, ఒక మైనార్టీ వ్యక్తులను ఆ కమిషన్లలో వేయాలి. రెండు దేశాల మైనార్టీ కమిషన్లు వీలును బట్టి చర్చించుకుని వలసదారుల సమస్యలను పరిష్కరించాలి. దొంగిలించబడిన ఆస్తులను రికవరీ చేయడానికి అన్ని అవకాశాలను వినియోగించాలి. వలసొచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వారు అంగీకరించిన దేశంలో పౌరసత్వ హక్కులు కల్పించాలి' అని ఒప్పందంలో అంగీకరించారు. దాని ప్రకారమే 1955 పౌరసత్వ చట్టం రూపొం దింది. పౌరసత్వ చట్టం అమలులోకి వచ్చిన తరువాత 1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందిన సందర్భంగా దాదాపు 1.20కోట్ల మంది వలసలు వెళ్లారు. బంగ్లాదేశ్ విముక్తికి భారత సైన్యాలు సహకరించాయి. ఆ సందర్భంగా వలసొచ్చిన వారిని తిరిగి వారి ప్రదేశాల్లోకి పంపటానికి ప్రధాని ఇందిరాగాంధీ, బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్ రెహ్మాన్ మధ్య 1972 మార్చి 19న ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందంలో పన్నెండు అంశాలను అంగీకరిస్తూ రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలను కొనసాగించాలని నిర్ణయించారు. ఈ ఒప్పందం పాతిక సంవత్సరాలు అమలులో ఉంటుందని ఆ తరువాత ఇరు దేశాల అభిప్రాయాలను బట్టి పొడిగించుకోవచ్చని అంగీకరించారు.

సుప్రీం తీర్పునకు వ్యతిరేక నిర్ణయం

1971లో పెద్ద ఎత్తున బంగ్లాదేశ్ నుండి అస్సాంలోకి వలసలు రావడంతో అస్సాంలోని విద్యార్థి సంఘాలు అఖిల భారత అస్సాం విద్యార్థి యూనియన్, విద్యార్థి గణపరిషత్ సంఘం కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేశాయి. ఆ సందర్భంగా పౌరసత్వ చట్టం 1955కు సవరణ చేస్తూ 1971 మార్చి 24కు ముందు వచ్చిన వారికి పౌరసత్వం కల్పిస్తూ చట్ట సవరణ చేశారు. అంతకుముందే 1966 జనవరి ఒకటికి ముందు అస్సాంలోకి వచ్చిన వారికి ఆటోమెటిక్‌గా పౌరసత్వం లభిస్తుంది. ఈ పౌరసత్వాన్ని రుజువు చేసుకోవడానికి అస్సాం ప్రజలకు ఎన్ఆర్‌సి (నేషనల్ రిజిష్టర్ సర్టిఫికేట్) సర్వే చేశారు. ఆ సందర్భంగా "ఇల్లిగల్ మైగ్రెంట్స్ డిటర్మినేషన్ బై ట్రిబ్యునల్ యాక్ట్" చట్టం చేశారు. సుప్రీంకోర్టు 2005లో తీర్పునిస్తూ పౌరసత్వ ప్రక్రియ రిజిష్టర్‌ను దేశ వ్యాప్తంగా చేపట్టవద్దని అస్సాం ప్రాంతానికే (ఈశాన్య రాష్ట్రాలకే) పరిమితం

ఒకే దేశం, ఒకే జాతి, ఒకే మతం, ఒకే భాషా పేరుతో ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం పౌరసత్వ రాజ్యాంగ సవరణలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాజ్యాంగం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కాశ్మీర్‌కు ఇచ్చిన రిజర్వేషన్లను తోసిపుచ్చి కాశ్మీర్-లడక్ రాష్ట్రాలుగా విభజన చేసింది. 35ఎ చట్టాన్ని కూడా రద్దు చేసింది. పదకొండు సంవత్సరాలుగా వలస ఉన్న వారిని ఆరేండ్లకు కుదిస్తూ బీజేపీ ప్రభుత్వం సవరణ చేసింది. 18 సెక్షన్లతో ఉన్న పౌరసత్వ చట్టం 1953 డిసెంబర్ 30న రూపొందింది. దానికి సవరణలు చేస్తూనే అస్సాంతో ముడిపడిన సమస్యను భారతదేశానికి వర్తింపజేసి 2021 జనాభా లెక్కలలో "జాతీయ ప్రజారిజిష్టర్‌ను" రూపొందించటానికి ఆదేశించారు. మొత్తం భారతదేశంలోని ప్రజలందరు హిందూవులేనంటూ ఈ మధ్య హైదరాబాద్‌లో ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ ప్రకటించారు.

చేయాలని స్పష్టంగా ఆదేశించింది. కానీ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం భారతదేశానికి వర్తింపచేస్తూ తీసుకున్న నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఉంది. సరిహద్దుల్లో ఉన్న బంగ్లాదేశ్ నుండి వలస వచ్చిన వారు 14 సర్టిఫికేట్‌లలో ఏదో ఒకదాని ఆధారంగా తమ పౌరసత్వాన్ని రుజువు చేసుకోవాలని కోరారు. భారత్‌కు వలస వచ్చిన వారిలో ముస్లింలు, హిందువులు, క్రైస్తవులతో పాటు అనేక మతాల వారు స్థిరపడ్డారు. 2004లో పౌరసత్వాన్ని చట్ట సవరణ జరిగిన దానిని సుప్రీంకోర్టు రద్దు చేయలేదు. 1983లో తెచ్చిన ఐఎండిటి (ఇల్లీగల్ మైగ్రెంట్స్ డిటర్మినేషన్ బై ట్రిబ్యునల్ యాక్ట్) చట్టాన్ని చెల్లదని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇది చారిత్రక వాస్తవం కాగా ఒకే దేశం, ఒకే జాతి, ఒకే మతం, ఒకే భాషా పేరుతో ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం పౌరసత్వ రాజ్యాంగ సవరణలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాజ్యాంగం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కాశ్మీర్‌కు ఇచ్చిన రిజర్వేషన్లను తోసిపుచ్చి కాశ్మీర్-లడక్ రాష్ట్రాలుగా విభజన చేసింది. 35ఎ చట్టాన్ని కూడా రద్దు చేసింది. పదకొండు సంవత్సరాలుగా వలస ఉన్న వారిని ఆరేండ్లకు కుదిస్తూ బీజేపీ ప్రభుత్వం సవరణ చేసింది. 18 సెక్షన్లతో ఉన్న పౌరసత్వ చట్టం 1953 డిసెంబర్ 30న రూపొందింది. దానికి సవరణలు చేస్తూనే అస్సాంతో ముడిపడిన సమస్యను భారతదేశానికి వర్తింపజేసి 2021 జనాభా లెక్కలలో "జాతీయ ప్రజారిజిష్టర్‌ను" రూపొందించటానికి ఆదేశించారు. మొత్తం భారతదేశంలోని ప్రజలందరు హిందూవులేనంటూ ఈ మధ్య హైదరాబాద్‌లో



ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ ప్రకటించారు.

'ఘర్ వాపసీ' పేరుతో నిర్బంధం

కానీ భారత దేశంలో 14 ప్రధాన జాతులు, 300పైగా చిన్న జాతులు కలిసి ఉంటున్న వాస్తవాన్ని బీజేపీ గుర్తించడం లేదు. జాతుల కలయికతో ఏర్పడిన భారత ఫెడరేషన్ రాష్ట్రాల సమాఖ్యగా రాజ్యాంగం రూపొందిం చుకొని 1950 జనవరి 26 నుండి అమలు జరుపుతున్నది. ఆ రాజ్యాంగం ప్రకారం భారతదేశంలోని వారంతా సమాన హక్కును పొందాలని అంగీకరించారు. కానీ బీజేపీ ప్రభుత్వం హిందూ మతం వారు మాత్రమే ఉండాలని, ఇతర మతాలలోని వారు "ఘర్ వాపసి" నినాదంతో హిందూ మతంలోకి రావాలని నిర్బంధంగా ప్రచారం చేస్తున్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతదేశ లౌకిక విధానానికి భంగం కలిగే విధంగా రాజ్యాంగ సవరణలకు బీజేపీ ప్రభుత్వం పూనుకుంది. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను క్రమంగా రద్దు చేస్తూ ఆర్టికల్ 371ని కూడా రద్దు చేసే అవకాశం కనబడుతున్నది. 371ఏ నుండి జె వరకు నాగాలాండ్, అస్సాం, మణిపూర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సిక్కిం, మిజోరాం, అరుణాచల్‌ప్రదేశ్, గోవా రాష్ట్రాలకు రక్షణ కల్పించారు. 370 రద్దుతో కాశ్మీర్‌లో నేటికి ఐదు వేల మంది జైళ్ళలోనో, గృహ నిర్బంధంలోనో ఉంటున్నారు. దేశ సమగ్రతను కాపాడాలని ఆందోళనలు చేస్తున్న ప్రజలపై పెద్దఎత్తున్న దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారు. ప్రభుత్వ యాంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. యూనివర్సిటీలలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై భౌతికదాడులు చేస్తూ గాయపడిన వారిపైనే కేసులు పెడుతున్నారు. జామీయా మిలియా

తాను ప్రకటించిన 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి సాధించలేమన్న వాస్తవాన్ని గుర్తించి ప్రజలను ఈ వైపునకు ఆలోచించకుండా తప్పుదారి పట్టిస్తున్నారు. వ్యవసాయ రంగం 2.1 వృద్ధిరేటుతో ఉండగా మొత్తం జీడీపీ4.5శాతం వృద్ధి రేటు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్న ప్పటికీ ఆర్థిక నిపుణులు అరవింద్ సుబ్రమణ్యం చెప్పినట్లు "ప్రభుత్వం చేప్పే వృద్ధిరేటు" వాస్తవం కాదని సోదా హరణంగా వివరించారు. ఆర్థికవేత్తలందరూ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు మత సమస్యను కేంద్ర బిందువుగా చేసి ప్రజల కోర్కెలను వక్రమార్గం పట్టించే పనిలో పడ్డారు.

యూనివర్సిటీ, అలిఘడ్ ముస్లిం యూనివర్సిటీ, బెనార్స్ ముస్లిం యూనివర్సిటీలతో పాటు ఇతర యూనివర్సిటీలను ఆర్ఎస్ఎస్ వారు తమ లక్ష్యాలుగా పెట్టుకున్నారు.

జాతుల మధ్య వైరుధ్యాలు

అంబేద్కర్‌ను గౌరవిస్తూనే అతని నేతృత్వంలో ఆమోదించబడిన రాజ్యాంగానికి సవరణ తెచ్చి మూల విధానాన్ని మార్చడానికి చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలందరూ ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే భాషతోపాటు ఆహారపు అలవాట్లలో మార్పులకు ప్రయత్నిస్తున్నారు. సమైక్యంగా ఉన్న జాతుల మధ్య వైరుధ్యాలు సృష్టించి దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. దేశంలో కొనసాగుతున్న ఆర్థిక మాంద్యం వల్ల నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం పెరిగిపోతున్నది. ఏటా 12,600మంది రైతులు మరికొన్ని వేల మంది పారిశ్రామిక కార్మికులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. ప్రపంచంలోని 195 దేశాలలో భారత దేశం ఆకలి సమస్యలో చివరి స్థానంలో ఉంది. ప్రజలు తమ ఆర్థిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తున్నారు. ఈ ఆందోళనలను తప్పుదారి పట్టించడానికి పౌరసత్వాన్ని ఎజెండాపైకి తెచ్చారు. రానున్న 4 సంవత్సరాలు మత సమస్యలను కేంద్రంగా చేసుకోవడం ద్వారా కాలం గడపవచ్చని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆశిస్తున్నది. తాను ప్రకటించిన 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి సాధించలేమన్న వాస్తవాన్ని గుర్తించి ప్రజలను ఈ వైపునకు ఆలోచించకుండా తప్పుదారి పట్టిస్తున్నారు. వ్యవసాయ రంగం 2.1 వృద్ధిరేటుతో ఉండగా మొత్తం జీడీపీ4.5శాతం వృద్ధి రేటు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్న ప్పటికీ ఆర్థిక నిపుణులు అరవింద్ సుబ్రమణ్యం చెప్పినట్లు "ప్రభుత్వం చేప్పే వృద్ధిరేటు" వాస్తవం కాదని సోదా హరణంగా వివరించారు. ఆర్థికవేత్తలందరూ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు మత సమస్యను కేంద్ర బిందువుగా చేసి ప్రజల కోర్కెలను వక్రమార్గం పట్టించే పనిలో పడ్డారు. అనేక అనుభవాలు ఉన్న భారత ప్రజానీకం ఈ తాత్కాలిక మళ్లింపులకు లొంగదన్న వాస్తవాన్ని కేంద్ర బీజేపీ పాలకులు గుర్తించడం మంచిది.

యుసిసి-వికలాంగులపై ప్రభావం


ఒకే దేశం, ఒకే చట్టం పేరుతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏకరూప పౌరస్మృతిని (యుసిసి) తీసుకురావాలని చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న యుసిసి పరిధిలోకి ఈ కింది అంశాలు వస్తున్నాయి. వివాహ వ్యవస్థ - నిబంధనలు (భార్య, పిల్లలు), దత్తత, సంరక్షణ, వారసత్వం వ్యవస్థ, ఆస్తి హక్కు, ట్రస్ట్/బహుమతులు/ఎండోమెంట్స్, గిరిజన ప్రజలకు సంబంధిత ఆస్తులు, స్థానిక పంచాయతీల నిర్వహణలో ఉన్నటువంటి అటవీ భూములు, పోరంబోకు భూములు, కమ్యూనిటీ ఆస్తులు వంటివి సామూహికంగా ప్రజల అవసరాల కోసం వినియోగించడం జరుగుతుంది. వీటిని వికలాంగులతో సహా ప్రజలందరూ వినియోగించు కుంటున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం యుసిసి అమలు చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చట్టాలను మార్చినట్లయితే వికలాంగులు, వారి కుటుంబసభ్యులు తీవ్రంగా ప్రభావితం అవుతారు. ఎందుకంటే వికలాంగులు, పిల్లలు, భార్యాభర్తలు, తోబుట్టువులు, తల్లిదండ్రులు, తాతముత్తాతలు, మేనమామలు, కుటుంబ సభ్యులకు దూరంగా జీవిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. సమాజంలో సభ్యులుగా ఉన్నప్పటికీ వీరు భిన్నమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారు. తమ జీవిత కాలంలో వయస్సు, లింగం, కుల, మతపరమైన గుర్తింపులకు నోచుకోరు. ఈ నేపథ్యంలో సమాజంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అవసరాలు తీరే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలి.

హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులకు తమ మతాలకు అనుగుణంగా అనేక చట్టాలున్నాయి. ముస్లిం, క్రిస్టియన్లు వేర్వేరు చట్టాలు ఉన్నాయి. దేశంలో పెళ్లి, విడాకులు, వారసత్వ అస్తి, దత్తత వంటి అంశాల్లో చట్టాలు ఒకేలా లేవు. హిందూ మతంలో



భార్య లేదా భర్త చనిపోతే రెండో వివాహం చేసుకునేందుకు గోవా పౌరస్మృతి అనుమతిస్తుంది. ఇతర మతాల్లో ఇలాంటి అవకాశం లేదు. సమాజ, కుటుంబ, సామాజిక రంగాలలో అనేక రకాలుగా వికలాంగులు అవమానాలు, అన్యాయాలు, వివక్షత, దోపిడీలకు గురవుతున్నారు. కుటుంబ సభ్యులు తలిదండ్రుల నుండి వికలాంగులకు వారసత్వంగా వస్తున్న ఆస్తిలో వారి వాటాను ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సమాజంలో నేడు వికలాంగులకు కుటుంబ సభ్యులు కనీస రక్షణ కల్పించే పరిస్థితి లేదు. వికలాంగులకు భద్రత కల్పించాలనే కనీస ఆలోచన లేకపోవడం వలన వారసత్వంగా వచ్చే ఆస్తిని సైతం పొందలేకపోతున్నారు. కుటుంబం నుండే అవమానాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నేడు సమాజంలో ఉంది. ఇప్పటికే దేశంలో అమలులో ఉన్న చట్టాలు వికలాంగులకు కొన్ని అంశాల్లో ప్రయోజనాలు కల్పిస్తున్నాయి. కానీ కుటుంబంలోని ఇతర సభ్యులతో సమాన అవకాశాలు పొందడం ఉండాలి. ఉదాహరణకు, ముస్లిం చట్టం ప్రకారం కూడా వికలాంగులు పుట్టుక, వివాహం, రక్తసంబంధం ద్వారా వారసత్వంగా పొందుతారు. వారి వాటా ఇతర వారసులతో సమానంగా ఉండాలి. వికలాంగుల హక్కుల చట్టం-2016, మానసిక ఆరోగ్య చట్టం-2017 ఆమోదించి అందిం చిన విధంగా, విక లాంగుల జీవితాలకు సంబంధించిన చట్టపర మైన అంశాలను పరిష్కరించేం దుకు అవసరమైన చర్యలు తీసు కోవాలి. వికలాంగులకు సంబంధించి వ్యక్తిగత చట్టాలతో పాటు, ఇతర పౌర చట్టాలు, పథకాల అమలుపై యుసిసి ప్రభావం ఉంటుంది. ఐక్యరాజ్యసమితి హక్కుల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం 2007లో ఆమోదించింది. దీనికి అనుగుణంగానే 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్-2017 చట్టాలు అమల్లోకి వచ్చాయి. ఈ చట్టాలు వికలాంగులకు సంబంధించి ఇల్లు, కుటుంబం, ఆస్తిపై హక్కును పునరుద్ఘాటి స్తున్నాయి. నేషనల్ ట్రస్ట్ ఫర్ ది వెల్ఫేర్ ఆఫ్ పర్సన్స్ ఆఫ్ ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ, మెంటల్ రిటార్డేషన్, మల్టిపుల్ డిజెబిలిటీస్ యాక్ట్ 2000... వంటి చట్టాలు కూడా వికలాంగులకు సంక్షేమం కోసం కృషి చేస్తున్నాయి. వికలాంగులతో సహా అందరూ సమాజంలో ఇవ్వబడిన హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. వ్యక్తిగత న్యాయ విధానాలు వికలాంగులకు కొన్ని రక్షణలను అందిస్తున్నాయి. ఆచార, వ్యక్తిగత చట్టాలలోని ఈ రక్షణలు మరింత పటిష్టంగా ఉంటే, వికలాంగులతో పాటు ప్రజలందరూ న్యాయం పొందడం సులభం అవుతుంది. గతంలో బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను నిర్మూలించేందుకు ప్రభుత్వాలు కృషి చేసినప్పటికీ అది పోవడానికి దాదాపు ఒక శతాబ్దం పట్టింది. బాల్య వివాహాలు ఇప్పటికీ కొనసాగు తున్నాయి. అటువంటి సందర్భంలో వికలాంగులైన మైనరులను వారి ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకుంటే న్యాయం పొందడం చాలా కష్టం. హిందూ చట్టానికి 2005లో సవరణ చేసి కుమార్తెలకు కోపర్సనరీ హక్కులను కల్పించింది. ఇది మహిళలు తమ హక్కులను పొందేందుకు ఒక మార్గాన్ని అందించింది.

వ్యక్తిగత చట్టాలను సంస్కరించాలనుకున్నప్పుడు, దాని కోసం ఏదైనా చట్టం చేయాలనుకున్నప్పుడు ప్రజలతో విస్తృత సంప్రదింపులు జరపాలి. యుఎన్‌సిఆర్‌పిడి నిబంధనలకు అనుగుణంగా దేశంలోని చట్టాలను మార్చాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 15(1), 15(2), 15(4), 16(2)లను వికలాంగుల పట్ల వివక్షను నిషేధించే విధంగా సవరణ చేయాలి. వికలాంగుల పట్ల వివక్షను నిషేధిస్తున్న ఆర్‌పిడబ్ల్యుడి చట్టం-2016 లోని సెక్షన్ 3(3)ని అమలు చేయాలి. వికలాంగులు ఎన్నికల్లో పోటీచేయకుండా నిరోధించే చట్టాలను (మున్సిపల్, పంచాయతి, సహకార సంఘాలు) రద్దు లేదా సవరణ చేయాలి. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు, కుటుంబ చట్టాలకు మధ్య ఉన్న ఘర్షణను తొలగించకుండా ఏకరూప పౌరస్మృతిని తీసుకువచ్చి అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదు.




యం. అడివయ్య
9490099713

ఎదురుదాడి సమస్యకు పరిష్కారమా?

"ఉపన్యాస విన్యాసాలతో దేశ ప్రజల శిరస్సులకు చేతబడి జరుగుతుంది" అని ఓ కవి పలికినట్లు.. మణిపూర్ ఘటనలు ఒక ఎత్తైతే దాని పర్యవసానాలు దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలపై చూపుతున్న ప్రభావం మరింత ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. మణిపూర్‌పై ప్రధాని నోరు విప్పడానికి ఏకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాల్సి వచ్చింది. అయినప్పటికీ దిద్దుబాటు చర్యలుండబో తున్నాయన్న సంకేతాలు రాలేదు సరికదా, పూర్తిగా ప్రతి విమర్శలకే పరిమితమయ్యారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నట్లు సాక్షాత్తూ ప్రధానియే ప్రశ్నించిన వారిపై ఎదురు దాడికి దిగితే పరివారమంతా అదే చేస్తుందిగా! రాహుల్ గాంధీ చేసిన ఒక సంజ్ఞ ఒక ఫ్లయింగ్ కిస్‌గా కనిపించి భంగపడిన స్మృతీ ఇరానీ గారికి మహిళలను నగ్నంగా ఊరేగించినా బాధ కలగలేదు!

కేంద్రంలోని బీజేపీ పాలనలో చోటు చేసుకుంటున్న ప్రధాన మార్పు ఏమంటే జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకించిన వాళ్లపై దాడి జరుగుతుంది. వండివార్చిన అభిప్రాయాలను ప్రజల ఆలోచనలపై నిండుకుండలా కుమ్మరించి అంధభక్తులను తయారు చేయడంలో నేటి మితవాద పాలకులు సఫలీకృతం అవుతున్నారు. ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి అంగాంగ ప్రదర్శన చేయడమే కాకుండా వాటిని తమ వికత చేష్టలతో తడుముతూ బహిరంగ మానభంగం చేసి హతమార్చిన ఘటనను దేశం కళ్ళారా చూసింది. జరిగిన 72రోజుల తర్వాత గాని ఈ అంశం బాహ్య ప్రపంచం దృష్టికి రాలేదు. ఇలాంటి సంఘటనలు మరొక రాష్ట్రంలో జరగలేదా, మానభంగాలు, మర్డర్లు మరెక్కడా జరగలేదా? అంటూ సమర్థించుకుంటున్నారు. అబలలపై జరిగిన ఆకృత్యాలను సమర్థించుకునేదా సంస్కారం అంటే? ఇది ఒక్కటే కాకుండా మహిళలకు జరిగిన అన్యాయాలపై తిరగబడిన ఒక యువకుడి తల నరికి ఇంటి ముందున్న తడికెకు వేలాడదీసిన ఫొటో జూలై 22న ఒక పత్రికలో దర్శనమిచ్చింది. వెంటనే భక్తులు రంగంలోకి దిగి "కాశ్మీరీ పండిట్లకు జరిగిన అన్యాయం సంగతి చెప్పండి" అంటున్నారు. జరుగుతున్న అన్యాయా లన్నింటికీ చారిత్రక తప్పిదాలే సమాధానాలా? తెలంగాణకు చెందిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ లాంటివాళ్లు ట్విట్టర్ వేదికగా ఈ అంశాన్ని ఖండిస్తే వారిని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు. ఇదేనా సంస్కారమంటే? జగన్మాత, భారతమాత, కాళీమాత అంటూ ఏవేవో పేర్లు పెట్టి మహిళలకు గౌరవం ఇస్తున్నట్టుగా ఫోజులు కొట్టేవాళ్లు మహిళలపై జరుగుతున్న దాడులను కనీసం ఖండించడానికి మొహం చాటేస్తున్నారు ఇది సిగ్గుచేటు కాదా? మత ఛాందసవాదులు రాజకీయాలను మతంతో ముడిపెట్టి, మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలను నడిపిస్తున్న నేటి పాలకులు వారి అనుయాయులు, వారి మాధ్యమాలు ఎన్నడూ మహిళల గౌరవానికి ప్రాధాన్యత నివ్వలేదు, ఇవ్వలేరు కూడా. ఎందుకంటే ఆధిపత్య భావజాలంలో అది అసాధ్యం. "ఎత్తి చూపిన పాలిండ్లు కరుణ చూపని కఠిన శిలలయ్యే వరకూ, గగుర్పొడిచేలా గరళ బీజాలు నాటిన గర్భసంచుల్లో గన్నేరు కాయలు కాసే వరకూ, ఈ యాత్ర ఇలాగే కొన సాగుతోంది" అంటూ కవయిత్రి పాటిబండ్ల రజని చెప్పిన ఆగ్రహ వాక్యాలు నిజమనిపిస్తున్నవి.

ఇక తమ ఆగడాలను కప్పిపుచ్చుకోవడానికి దేశం, మతం అభద్రతలో ఉన్నాయనే ముసుగును కప్పుకుంటున్నారు. దేశంలోకి మయన్మార్ ప్రాంతం నుండి రోహింగ్యాలు చొరబడుతున్నారని, ఇది మయన్మార్, చైనా దేశాల కుట్ర అంటూ అసత్య ప్రచారాలతో ఊదరగొడుతున్నారు. తొమ్మిదేండ్ల నుంచి పాలిస్తున్న వారు, దేశ సరిహద్దులను తమ హద్దులలో పెట్టుకున్న వారు, ఈ మాట అంటుంటే నమ్మడానికి మనకున్న వివేకం ఏపాటైనట్టు? ప్రతి సంఘటనను విదేశీ కుట్రతో ముడిపెట్టడం కుసంస్కారం కాదా? ఇక మణిపూర్‌లో హిందూ మతం అభద్రతలో పడిందంటూ క్రైస్తవ మతం ఆధిపత్యం చెలాయిస్తుందంటూ మరో అసత్య వాదనకు నిస్సిగ్గుగా తెరదీస్తున్నారు. మూడు నెలల నుంచి జరుగుతున్న హింసాత్మక ఘటనలు



ప్రపంచ దృష్టిని ఆకర్షించి భారతదేశ పరువును బజార్లో పెట్టాయి. భారత్‌లో మతసహనం లేదని ఒక్క మణిపూర్ రాష్ట్రంలో 250చర్చిలకు పైగా కూల్చ బడ్డాయని ఐక్యరాజ్యసమితిలో చర్చ జరిగింది. యూరోపియన్ యూనియన్ పార్లమెంట్‌లో, ఇంగ్లాండ్ లోని హౌస్ ఆఫ్ కామన్ సభలో ఇదే రకమైన చర్చ జరుగుతోంది. ఇలాంటి పర్యవసానాలు దేశానికి నష్టదాయకం కావా? అసలు పరిస్థితి ఇంత దాకా ఎందుకు వచ్చింది. "ఏ స్టిచ్ ఇన్ టైం సేవ్స్ నైన్" అనే ఇంగ్లీషు సామెత అర్థం ఏమంటే సరైన సమయంలో స్పందిస్తే సమస్య పెరిగి పెద్దది కాదు అని. సరైన సమయంలో స్పందించకపోవడమే కాక రాష్ట్ర ప్రభుత్వం వహించిన అలసత్వం, రిజర్వేషన్లపై కోర్టు తీర్పును పునఃసమీక్షించని విధానం, ఈ దుస్థితికి దారితీసాయి. ఒక రాష్ట్రంలోని ఎన్నికల దృష్ట్యా వ్యవసాయ సంస్కరణల నల్ల చట్టాలపై వెనక్కి తగిన కేంద్రం మణిపూర్ అంశంలో అదే చొరవ చూపలేకపోయింది. మణిపూర్ ప్రజలపై నిప్పుల వర్షం కురుస్తుంటే కర్నాటక ఎన్నికల ర్యాలీలో పూలజల్లు కురిపించుకోవడానికి ఇష్టపడిన పెద్దలు దీనికి బాధ్యత వహించాలి. ఒక అమ్మాయిని దుశ్శాసనులంతా కలిసి నగ్నంగా ప్రదర్శిస్తున్న అంశాన్ని కళ్ళారా చూసిన తర్వాత గాని పెద్ద మనిషికి నోరు పెగలలేదు. తెరిచినా ఆ నోటి తుంపరలు పక్క రాష్ట్రాలపై వెదజల్లెందుకు తహతహలాడాయి.

ఈ సందర్భంగా చరిత్రను ఒకసారి గమనించాలి. 1946లో బెంగాల్ ప్రావిన్స్‌లోని నొవాకలి ప్రాంతంలో జరిగిన మత ఘర్షణలు అత్యంత దారుణమైనవి. ముస్లిం లీగ్, హిందూ మహాసభలు భారతదేశ వేరువేరు మత రాజ్యాలుగా ఉండాలని ప్రజల్లో నూరి పోయడంతో, క్షేత్రస్థాయిలో అవి మత ఘర్షణలకు దారితీసాయి. ముస్లింలు మెజారిటీగా ఉన్న ఆ ప్రాంతంలో అనేకమంది హిందువులను ప్రభుత్వ అండదండలతోనే ఊచకోత కోశారు. హిందువులు మైనారిటీలో ఉన్నప్పటికీ అనేకమంది హిందువులు భూస్వాములుగా చెలామణి అవుతూ ఉండేవారు. కానీ హిందువులను ఏనాడు వారు రక్షించడానికి ప్రయత్నం చేయలేదు. అరకొరగా అందిన వార్తల ఆధారంగా మహాత్మా గాంధీ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేయసాగారు. కానీ అప్పటి బెంగాల్ ప్రభుత్వం అసత్య సమాచారాన్ని ఇస్తూ అంతా సవ్యంగా ఉంది అనే సంకేతాలను

ఒక రాష్ట్రంలోని ఎన్నికల దృష్ట్యా వ్యవసాయ సంస్కరణల నల్ల చట్టాలపై వెనక్కి తగిన కేంద్రం మణిపూర్ అంశంలో అదే చొరవ చూపలేకపోయింది. మణిపూర్ ప్రజలపై నిప్పుల వర్షం కురుస్తుంటే కర్నాటక ఎన్నికల ర్యాలీలో పూలజల్లు కురిపించుకోవడానికి ఇష్టపడిన పెద్దలు దీనికి బాధ్యత వహించాలి. ఒక అమ్మాయిని దుశ్శాసనులంతా కలిసి నగ్నంగా ప్రదర్శిస్తున్న అంశాన్ని కళ్ళారా చూసిన తర్వాత గాని పెద్ద మనిషికి నోరు పెగల లేదు. తెరిచినా ఆ నోటి తుంపరలు పక్క రాష్ట్రాలపై వెదజల్లెందుకు తహతహలాడాయి.

పంపింది. ఒకానొక రోజు గాంధీ ఆనాటి కాంగ్రెస్ అధ్యక్షులు జేబీ కృపలానిని బెంగాల్ సందర్శించడానికి ఆదేశించవలసి వచ్చింది. ఆయన తన సతీమణి సుచేత కృపలాని నీ వెంటబెట్టుకొని వెళ్లారు. అక్కడి దీన వ్యవస్థలోని ప్రజల ఆర్తనాదాలు అభ్యర్థనలు సుచేత కృపలాని నీ అక్కడే మరో ఆరు నెలలు ఉండేలా చేశాయి. పరిస్థితి సద్దుమణిగే వరకు సుచేత కృపలాని గారిని అక్కడే ఉంచి జేబీ కృపలాని ఢిల్లీ వెళ్లారు. మనందరికీ తెలుసు దేశమంతా స్వాతంత్ర్య సంబరాల్లో మునిగి ఉంటే, గాంధీ బెంగాల్‌లోని మత కలహాలను తగ్గించేందుకు అక్కడికి వెళ్లి మకాం వేసి, ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రయత్నించారని. ఇలాంటి చరిత్రకు వారసులుగా ఉన్న నేటి పాలకులు నివ్వుకు నీరెత్తినట్లుగా తమకు గర్వభంగం అవుతా మోననే చీకటి గౌరవాన్ని తలపై మోస్తూ దేశాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారు. ఇది దేశ ప్రజలలో విపరీత వైషమ్యాలకు దారితీస్తున్నది. అందుచేత పంతాలు, పట్టింపుల కన్నా పరిష్కారానికి చొరవ చూపాల్సిన సమయం, సందర్భమిది.

-జి. సునితారాణి, సెల్:9951300016

న్యూస్‌క్లిక్‌కు ఐపీటీఏ, ఎన్‌ఏపీఎం మద్దతు

స్వతంత్ర మీడియా పోర్టల్స్‌పై దాడులకు ఖండన

- భావప్రకటనా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణన



న్యూఢిల్లీ: స్వతంత్ర ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్‌పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మేధావులు, సామాజికవేత్తలు, పౌర సంఘాల నాయకుల నుంచి మద్దతు లభిస్తున్నది. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకులు, ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థకు మద్దతుగా కళాకారులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు సంఘీభావ ప్రదర్శనలో నిరసన వ్యక్తం చేశారు. న్యూస్‌క్లిక్ విషయంలో చేస్తున్న ఆరోపణల విషయంలో మోడీ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.

పశ్చిమ బెంగాల్‌లోని ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్(ఐపీటీఏ) తన సంఘీభావాన్ని ప్రకటించింది. రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛపై దాడిగా న్యూస్‌క్లిక్‌పై దాడిని అభివర్ణించింది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది. "న్యూస్‌క్లిక్ అణగారిన, ముఖ్యంగా దోపిడీకి గురవుతున్న కార్మికులు, రైతుల గొంతుల కోసం నిర్భయ న్యాయవాది. సామాజిక న్యాయం కోసం వారి పోరాటాలపై వెలుగునిస్తుంది" అని 100 మంది కళాకారులు, థియేటర్ ప్రాక్టీషనర్లు సంతకం చేసిన ఒక ప్రకటనలో ఐపీటీఏ పేర్కొన్నది. "ఇది ప్రజాస్వామ్యంలో స్వతంత్ర జర్నలిజం యొక్క మనస్సాక్షి పాత్రపై దాడి. ఇది ఈ దేశ ప్రజల సమాచార హక్కుపై దాడి" అని ఆరోపించింది. "వార్తల్లో కార్పొరేట్ ప్రయోజనాలు ఎక్కువగా ఆధిపత్యం చెలాయిస్తున్నందున, నిష్పాక్షికమైన రిపోర్టింగ్‌కు స్థలం తగ్గిపోయింది. ప్రస్తుతం న్యాయ విచారణలో ఉన్న న్యూస్‌క్లిక్‌పై ఆరోపణలు, పక్షపాతంతో కూడిన మీడియా విచారణతో పాటు, ప్రక్రియ నిష్పాక్షికత గురించి ఆందోళనలను పెంచుతున్నాయి" అని బెంగాల్ యొక్క సాంస్కృతిక, కళాత్మక సంఘం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

న్యూస్‌క్లిక్‌పై దాడి కేవలం అవుట్‌లెట్‌కే ముప్పు కలిగించడమే కాకుండా పౌరులందరి భావప్రకటనా స్వేచ్ఛకు విస్తత ముప్పును కలిగిస్తుందని ఐపీటీఏ ఆరోపించింది. న్యూస్‌క్లిక్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న రాజ్యాంగ విరుద్ధ కార్యకలాపాలకు ముగింపు పలకాలని" పిలుపునిచ్చింది.

నేషనల్ అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్ (ఎన్‌ఏపీఎం) కూడా ప్రగతిశీల మీడియా సంస్థలపై దాడులను ఖండించింది. న్యూస్‌క్లిక్ ఈ దాడులకు ప్రముఖ బాధిత సంస్థ అని ఆరోపించింది. ఈ దాడులను భారత రాజ్యాంగంలో పొందుపరిచిన వాక్, భావప్రకటనా స్వేచ్ఛ యొక్క ప్రాథమిక హక్కుపై ప్రత్యక్ష ఉల్లంఘనగా భావిస్తున్నట్టు పేర్కొన్నది. భారత్‌లో, వెలుపల ఉన్న విభిన్న, ప్రగతిశీల, శ్రామిక-తరగతి ఉద్యమాలపై న్యూస్‌క్లిక్ వెలుగునిస్తుందని ఎన్‌ఏపీఎం వివరించింది. ఈ దాడులు కార్పొరేటు ప్రయోజనాలకు లాభం చేకూర్చటం కోసమేనని ఆరోపించింది.

ఎస్సీ గురుకులంలో ఆయుష్ వైద్యుల అరణ్యరోదన

హెల్త్ అసిస్టెంట్ ఏఎన్‌ఎంను నియమించాలి

- డాక్టర్లకు మెడికల్ ఆఫీసర్ హోదా కల్పించాలి : తెలంగాణ ఇండియన్ మెడిసిన్ డాక్టర్ల సంక్షేమ సంఘం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్)లో పనిచేస్తున్న ఆయుష్ వైద్యుల పరిస్థితి దయనీయంగా మారింది. అధికారులు, మంత్రులకు సమస్యల గురించి చెప్పినా వారిది అరణ్యరోదనగా మిగిలింది. దీంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ ఇండియన్ మెడిసిన్ డాక్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ పి సత్యం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 24x7 వైద్య సేవలను 25 ఏండ్ల నుంచి విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యాసంస్థలో ఒక హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎం లేదా ఎంపీహెచ్‌డబ్ల్యూ అర్హత ఉన్న వారిని నియమించాలని కోరారు. అర్హత కలిగిన డాక్టర్లకు హెల్త్ సూపర్‌వైజర్‌గా కాకుండా మెడికల్ ఆఫీసర్ హోదా కల్పించాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం ఉండబోదని స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో డీసీవోల మాదిరిగా జిల్లా ఆరోగ్య అధికారి డిప్యూటేషన్ ఇవ్వాలని తెలిపారు. రీజినల్ లేదా జోనల్ స్థాయిలో ఆర్‌హెచ్ఎస్‌వో లేదా జోనల్ హెల్త్ ఆఫీసర్ నియమించాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో మాదిరిగా పేస్కేళ్లను వర్తింపచేయాలని కోరారు. ఆర్‌హెచ్ఎస్‌వోలను ప్రతి రీజినల్‌లో ఇచ్చి అవసరమైతే సాంఘిక సంక్షేమ శాఖతోపాటు బీసీ, గిరిజన, మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లోని విద్యార్థులకూ వైద్య సేవలను పర్యవేక్షించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. తమ సర్వీసులను ఆయుష్ శాఖలో లేదంటే వైద్య శాఖలోకి విలీనం చేయాలని కోరారు. డాక్టర్లను డాక్టర్లుగా గుర్తించి న్యాయం చేయాలని తెలిపారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

మంత్రి హరీశ్‌రావుకు పీఆర్టీయూటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పీఆర్టీయూటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావును బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. గత 14 నెలలుగా ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌లు, మెడికల్ బిల్లులు, సెలవు వేతనాలు, జెడ్పీ జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ బిల్లులు, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పీఆర్సీ బకాయిలు వంటివి బిల్లులను సంబంధిత ఉపాధ్యాయుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ అతి తొందరలోనే అన్ని పెండింగ్ బిల్లులనూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఖాతాల్లోకి జమ చేస్తామంటూ స్పష్టమైన హామీనిచ్చారని తెలిపారు. అదే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల కోసం ప్రవేశ పెట్టబోయే నూతన హెల్త్ స్కీమ్ మార్గదర్శకాల రూపకల్పన తుది దశకు చేరిందన్నారని పేర్కొన్నారు. అతి త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదంతో నూతన హెల్త్ స్కీమ్ ఉత్తర్వులు విడుదల చేస్తామంటూ మంత్రి హరీశ్‌రావు ప్రకటించారని తెలిపారు.

కాళేశ్వరంతో భూగర్భ జలాలు మాత్రమే పెరిగాయి

ట్విట్టర్‌లో కేటీఆర్ వ్యాఖ్యలపై షర్మిలారెడ్డి ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఎట్టకేలకు కాళేశ్వరం ప్రాజెక్టుతో భూగర్భ జలాలు మాత్రమే పెరిగాయని కేటీఆర్ ఒప్పుకున్నాడు. వైఎస్ఆర్ కేవలం గ్రావిటీ ద్వారా రూ.38వేల కోట్లతోనే ప్రాణహిత చేవెళ్లను పూర్తి చేయాలని భావిస్తే..కేసీఆర్ కమీషన్ల కోసం రీడిజైనింగ్ పేరుతో రూ.1.25 లక్షల కోట్లకు పెంచాడు' అని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి విమర్శించారు.

ట్విట్టర్ వేదికగా బుధవారం మంత్రి కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరంతో 45 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ 1.50లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, ఈ విషయాన్ని హరీశ్‌రావు అసెంబ్లీలో చెప్పారని గుర్తుచేశారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,400	▼	110
22 క్యారెట్లు	- 54,450	▼	100
కిలో వెండి	- 76,000	▼	-----



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 116
రిటైల్ (లైవ్)	రూ. 138
స్కిన్‌తో	రూ. 200
స్కిన్‌లెస్	రూ. 228

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

సీఐటీయూ యూనియన్ రాష్ట్ర నాయకులు బలరాం

- కోఠి డీఎంహెచ్ఎస్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున ధర్నా
- నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్
- రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో రెండో ఏఎన్ఎంలు



హైదరాబాద్ కోఠిలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్/మొఫసిల్ యంత్రాంగం

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు బలరాం డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మెలో భాగంగా బుధవారం హైదరాబాద్ కోఠిలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో పెద్దఎత్తున ఏఎన్ఎంలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎంలు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ వీరిని రెగ్యులర్ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి రాత పరీక్షల ద్వారా రెగ్యులర్ ఉద్యోగంలోకి రావాలనడం అన్యాయమన్నారు. నోటిఫికేషన్ రద్దు చేసి కాంట్రాక్టు ఏఎన్ఎంలందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నగర అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ.. కాంట్రాక్టు ఏఎన్ఎంలు సమ్మెలో ఉండటంతో ప్రభుత్వ కార్యక్ర మాలు, వైద్యారోగ్య శాఖలో వైద్య సేవలు నిలిచి పోయాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని కోరారు. ఇతర డిపార్ట్‌మెంట్లలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ, ఆర్టీసీ వారిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ వరాల జల్లు కురిపిస్తున్న ప్రభుత్వం.. అదే పద్ధతిలో వైద్యారోగ్య శాఖలో కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కవిత, నగర ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, నగర నాయకులు రాజేశ్వరి, లక్ష్మి, అమ్మాజీ, విజయ, ప్రణయశీల, వందన, నళిని, సునీత, శ్యామల, రమాదేవి, పుష్ప, స్వాతి పాల్గొన్నారు.

జిల్లాల్లో..

రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీటీడీ ధర్నాచౌక్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. వనపర్తి జిల్లా అసిస్టెంట్ వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేశారు. సంగారెడ్డిలోని డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాల యం ఎదురుగా సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. సెకండ్ ఏఎన్ఎంలు ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో పని చేస్తున్నా పర్మనెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. సిద్దిపేట, మెదక్‌లోని డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయాల ఎదుటా ధర్నా చేశారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, కొత్తగా రిక్రూట్‌మెంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చౌక్‌లో సమ్మెను సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంపీహెచ్ఏ పోస్టుల భర్తీ కోసం ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయడంతోపాటు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు లంక రాఘవులు అన్నారు. కలెక్టరేట్ ఎదుట తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు.

నేడు మణిపూర్‌లో... రేపు ఎక్కడైనా...

న్యూఢిల్లీ: ఈ రోజు మణిపూర్‌లో జరిగిందీ, రేపు దేశంలో మరొక చోట పునరావృతం కావచ్చని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కరత్, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే పేర్కొన్నారు. మణిపూర్ అల్లర్ల కారణంగా ఉద్యోగా ఖలు, ఆదాయాన్ని కోల్పోయిన వారికి తక్షణమే ఆహారం, ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9 నుంచి 11 వరకు మండుతున్న మణిపూర్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఐద్వా బృందం బుధవారం నాడిక్కడ పండిట్ రవి శంకర్ శుక్లా మార్గ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణిపూర్ లో మూడు నెలలకు పైగా సామాన్య ప్రజల జీవనం స్తంభించిపోయిందని, భౌగోళికంగా, మానసికంగా మణిపూర్ రెండుగా విడిపోయి వుందన్నారు. ఎవరూ పనికి వెళ్లలేరని, బియ్యం ధర విపరీతంగా పెరిగిపోయిందని తెలిపారు. చాలా కుటుంబాలకు ఒక పూట మాత్రమే భోజనం ఉంటుందని, అందరికీ 10 కిలోల ధాన్యం, ఇతర ఆహార పదార్థాలు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఆధార్ అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నేతలు కోరారు. మణిపూర్‌లో శాంతికి అతిపెద్ద అవరోధం న్యాయం నిరాకరించడమనీ, న్యాయపాలనకు ప్రధాన అడ్డంకి ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ అని విమర్శించారు. మణిపూర్‌లో కులం, మతం ఆధారంగా మహిళలపై దాడులు జరిగాయని, వారికి న్యాయం జరగాలని అన్నారు.

శాంతి స్థాపనకు తొలి అడుగుగా బీరెన్ సింగ్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. భారత్ మణిపూర్‌తో ఉందని ప్రధాని మోడీ చెప్పడం సరికాదన్నారు. భారతదేశం, భారతీయులు మణిపూర్‌తో ఉన్నారు. ప్రధాని మోడీ, బీజేపీ మణిపూర్‌తో లేరని అన్నారు. మణిపూర్‌ను బీజేపీ మోసం చేసిందని, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. మణిపూర్ గవర్నర్ స్పందిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారనీ, కానీ ఏమీ జరగలేదని అన్నారు. మణిపూర్ పరిణామాలను రాష్ట్రపతికి వివరించేందుకు సమయం కోరామన్నారు.

లింగ వివక్షను చూపే మూసపదాలను ఉపయోగించకండి !

- హ్యాండ్‌బుక్‌ను ప్రచురించిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: లింగ వివక్ష ప్రదర్శించేలా న్యాయమూర్తులు, న్యాయవాదులు తరచుగా తమ తీర్పుల్లో, వాదనల్లో ఉపయోగించే మూస పదాలను నివారించి, వాటి స్థానంలో ఉపయోగించాల్సిన ప్రత్యామ్నాయాలను పేర్కొంటూ సుప్రీంకోర్టు ఒక హ్యాండ్ బుక్‌ను తీసుకువచ్చింది. ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ బుధవారం ఈ మేరకు కోర్టులో ఒక ప్రకటన చేశారు. ఇప్పటివరకు న్యాయమూర్తులు, న్యాయవాదులు చేసిన కృషిని విమర్శించడం ఈ హ్యాండ్‌బుక్ ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. న్యాయ క్రమంలో మహిళలను గురించి ప్రస్తావిస్తూ వాడే కొన్ని మూస పదాలను గుర్తించడానికి, అర్థం చేసుకోవడానికి ఇది సహాయ పడుతుందని ముందు మాటలో చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ మూస పదాల వినియోగం ఒక కేసులో ఇచ్చే తీర్పును మార్చకపోవచ్చు కానీ మన రాజ్యాంగ నైతిక విలువలకు విరుద్ధమైన భావజాలాన్ని ప్రభావితం చేయవచ్చని అన్నారు. న్యాయ పరిభాషలో వాడే కొన్ని పదాలు లేదా వాక్యాలు పితృస్వామ్య భావజాలపు ఆలోచనలను ప్రతిబింబించేలా వున్నాయని అన్నారు. 30పేజీల ఈ పుస్తకంలో మార్చాల్సిన మూసపదాల వివరాలను, వాటి స్థానంలో పొందుపరచాల్సిన ప్రత్యామ్నాయాలను పేర్కొన్నారు. ఉదాహరణకు వ్యభిచారి అనే పదం బదులు సెక్స్ వర్కర్ అని వాడాల్సిందిగా సూచించారు.

రక్షణ శాఖ స్టాండింగ్ కమిటీలో రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : 'మోడీ' ఇంటిపేరుపై వ్యాఖ్యలు చేశారన్న కేసులో లోక్‌సభ సభ్యత్వం కోల్పోయిన రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరించారు. దీంతో ఇటీవల జరిగిన పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పాల్గొన్నారు. కాగా, తాజాగా రక్షణశాఖపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి రాహుల్ ఎంపికయ్యారు. మార్చి నెలలో సభ్యత్వం కోల్పోకముందు కూడా రాహుల్ ఈ కమిటీలోనే సభ్యుడిగా ఉన్నారు. ఇందులోకి కాంగ్రెస్ ఎంపీ అమర్ సింగ్ కూడా నామినేట్ అయినట్లు లోక్‌సభ బులిటెన్ వెల్లడించింది.

లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన ఆమ్‌ఆద్మీ తరపు ఎంపీ సుశీల్ కుమార్ రింకూ.. వ్యవసాయం, పశుసంవర్ధక, ఫుడ్ ప్రాసెసింగ్ స్టాండింగ్ కమిటీకి ఎంపికయ్యారు. ఇటీవల జలంధర్ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో రింకూ ఎన్నికయ్యారు. ఇక మార్చి నెలలో లోక్‌సభ సభ్యత్వం తిరిగి పొందిన ఎన్సీపీ ఎంపీ ఫైజల్ మొహమ్మద్.. వినియోగదారుల వ్యవహారాల స్టాండింగ్ కమిటీకి నామినేట్ అయ్యారు.

2019లో మోడీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యల కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడటంతో ఈ ఏడాది మార్చి 24న రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. అయితే, ఆయనకు దిగువస్థాయి కోర్టు విధించిన శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో రాహుల్ సభ్యత్వాన్ని ఈ నెల 7న పునరుద్ధరించారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో పాల్గొని.. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ ప్రసంగించారు.



ఏడు మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఓకే

న్యూఢిల్లీ : దేశంలో రైల్వే లైన్ల విస్తరణ, రైళ్ల రాకపోకలను క్రమబద్ధీకరించడం, రద్దీని తగ్గించడం కోసం ఏడు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులను రూ.32,500 కోట్ల అంచనా వ్యయంతో అమలు చేయనుంది. బుధవారం నాడిక్కడ ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశ అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రులు అనురాగ్ ఠాకూర్, అశ్వినీ వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. ఏడు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుల కింద ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, ఒరిస్సా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 35 జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న రైల్వే నెట్‌వర్క్‌ను 2,339 కిలో మీటర్ల మేర విస్తరించనున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ పనులతో ఆయా రాష్ట్రాల్లోని కార్మికులకు 7.06 కోట్ల పనిదినాల మేర ఉపాధి అవకాశాలు అందుతాయని అన్నారు.ప్రధానంగా గుంటూరు - బీబీ నగర్ మధ్య 239 కిలో మీటర్ల రైల్వే లైన్ డబ్లింగ్‌కు ఆమోదం తెలిపిన కేంద్రం.. ఇందుకోసం రూ.3,238 కోట్లు ఖర్చు చేయనున్నట్టు పేర్కొంది. తద్వారా ఇక హైదరాబాద్ - చెన్నై మధ్య 76 కిలో మీటర్ల దూరం తగ్గనుంది. మరోవైపు ముద్కేడ్ - మేడ్చల్, మహబూబ్ నగర్ - డోన్ మధ్య రైల్వే లైన్ డబ్లింగ్‌కు ఆమోదం లభించింది. దీనివల్ల హైదరాబాద్-బెంగళూరు మధ్య 50 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం నుంచి ఖుర్దా రోడ్ మీదుగా నెర్గుండి వరకు మూడో రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. అలాగే విశాఖపట్నం - చెన్నై మధ్య మూడో రైల్వే లైన్ డీపీఆర్ సిద్ధం కాగా.. మూడు వేల కోట్ల ఖర్చుతో నిర్మాణ పనులు జరగనున్నాయి.

పీఎం ఈ-బస్ సేవ కింద 10 వేల ఈ-బస్సులు

పీఎం ఈ-బస్ సేవ' పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 10 వేల ఈ-బస్సులు అందు బాటులోకి తేవాలని నిర్ణయించింది. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో 169 పట్టణాల్లో ఈ బస్సులను నడపనున్నట్టు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఇందుకోసం రూ.57,613 కోట్లు వెచ్చించనున్నట్టు తెలిపారు. ఇందులో రూ.20 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వమే సమకూర్చనున్నట్టు పేర్కొన్నారు. 181 నగరాల్లో గ్రీన్ ఈ-మొబిలిటి కోసం మౌలిక సదుపాయాలు పెంచాలని నిర్ణయించింది.

విశ్వకర్మ పథకానికి రూ.13 వేల కోట్లు

ఆగస్టు 15న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన విశ్వకర్మ పథకానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు ఇవ్వనున్నట్టు వెల్లడించింది. 'విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు మంజూరు చేయనున్నాం. గరిష్ఠంగా 5 శాతం వడ్డీరేటుతో ఈ రుణాలు పొందొచ్చు. ఇందుకోసం రూ.13 వేల కోట్లను కేంద్రం వెచ్చించనుంది' అని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. చేతివృత్తులు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారి కోసం ఈ పథకం కింద రెండు శిక్షణ కార్యక్రమాలను తీసుకురానున్నట్టు వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్న వారికి రోజుకు రూ.500 ఉపకార వేతనంతో మెరుగైన శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. శిక్షణ తరువాత పరికరాల కొనుగోలు కోసం రూ.15 వేల ఆర్థిక సాయం అందించనున్నట్టు చెప్పారు.

ఆ తరువాత వడ్డీపై రాయితీతో తొలుత రూ.లక్ష రుణం ఇవ్వనున్నట్టు వెల్లడించారు. తొలి విడత సద్వినియోగం చేసుకుంటే రెండో విడత కింద రూ. 2 లక్షల రుణం మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఈ పథకంతో ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన సంప్రదాయ కళాకారులు, చేనేతకారులు, స్వర్ణకారులు, వడ్రంగులు, రజకులు, క్షురకులు (నాయీ వృత్తి దారులు), పడవల తయారీదారులు, ఆయుధ, కవచ తయారీదారులు, కమ్మరులు, సుత్తి, ఇంకా పరికరాల తయారీ దారులు, తాళాల తయారీదారులు, కుమ్మరు లు, శిల్పులు (ప్రతిమలు, రాతి చెక్కడం పని చేసే టటువంటి వారు), రాళ్ళను పగులగొట్టే వృత్తిలో ఉండే వారు, చర్మకారులు, పాదరక్షల తయారీ దారులు, తాపీ పనివారు, గంపలు, చాపలు, చీపురులను తయారు చేసేవారు, కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువులను చేసే వారు, (సాంప్రదాయిక ఆటబొమ్మల రూప కర్తలు), మాలలు అల్లే వారు, దర్జీలు, చేపలను పట్టేందుకు ఉపయోగించే వలలను తయారు చేసేవారి కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నట్టు కేంద్రమంత్రి వెల్లడించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబరు 17 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు.

డిజిటల్ ఇండియాకు రూ.14,903 కోట్లు

డిజిటల్ ఇండియా పథకానికి రూ.14,903 కోట్లు కేటాయించినట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అండ్ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ ఫేజ్ (ఐఎస్ఈఏ) ప్రోగ్రామ్ కింద 2.65 లక్షల మందికి శిక్షణ అందిస్తామన్నారు. ఫ్యూచర్‌స్కిల్స్ ప్రైమ్ ప్రోగ్రామ్ కింద 6.25 లక్షల మంది ఐటీ నిపుణుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగుదలకు కార్యక్రమాలు అమలుచేస్తామన్నారు. యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్ ఫర్ న్యూ-ఏజ్ గవర్నెన్స్ (యూఎంఏఎన్జీ) యాప్/ ప్లాట్‌ఫారమ్ కింద 540 అదనపు సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

దీంతో పాటు మరో 9 సూపర్ కంప్యూటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు. 1,787 విద్యాసంస్థలను అనుసంధానించి పనిచేస్తున్న నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఎన్‌కేఎన్)ను ఆధునీకరిస్తామన్నారు. డీజీ లాకర్ కింద డిజిటల్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ సదుపాయం ఇకపై ఎంఎస్ఎంఈ, ఇతర సంస్థలకు అందుబాటులోకి వస్తుందనీ, టైర్ 2, 3 నగరాల్లో 1,200 స్టార్టప్‌లకు ప్రభుత్వం సహకారం అందిస్తుందనీ, ఆరోగ్యం, వ్యవసాయం సుస్థిర నగరాల అభివృద్ధి కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో 3 అత్యుత్తమ కేంద్రాలు ఏర్పాటుఅవుతాయని చెప్పారు.

12 కోట్ల మంది కళాశాల విద్యార్థులకు సైబర్-అవగాహన కోర్సులు అందిస్తామన్నారు. నేషనల్ సైబర్ కోఆర్డినేషన్ సెంటర్‌తో 200కి మించి సైట్‌ల ఏకీకరణతో టూల్స్ అభివృద్ధి సహా సైబర్ సెక్యూరిటీ రంగంలో కొత్త కార్యక్రమాలు అమలు జరుగుతాయని తెలిపారు.

సీటు కోసం పోటాపోటీ..

(మొదటిపేజీ తరువాయి)

సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి టిక్కెట్ ఇవ్వొద్దంటూ స్థానిక నేతలు పార్టీకి సూచించారు. ఆయన్ను ఈసారి పోటీలో ఉంచితే... తాము వ్యతిరేకంగా పని చేస్తామనే సంకేతాలను కూడా వారు ఇచ్చినట్టు సమాచారం. తాజాగా ఈ అసంతృప్త నేతలందరూ హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో భేటీ అయ్యారు. సీఎం అధికారిక నివాసమైన ప్రగతి భవన్‌కు కూత వేటు దూరంలో ఉన్న ఆ ప్లాజాలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డితో వారు ప్రత్యేకంగా సమావేశమైనట్టు సమాచారం. ఈ విషయం ఆ నోటా ఈ నోటా పడి... ఎమ్మెల్యే ముత్తిరెడ్డి చెవికి చేరటంతో ఆయన ఖంగు తిన్నారు. ఆ వెంటనే తేరుకుని హుటాహుటిన హైదరాబాద్‌కు వచ్చిన ఆయన... టూరిజం ప్లాజాకు చేరుకుని తనకు వ్యతిరేకంగా జట్టు కట్టిన నేతలపై సీరియస్ అయినట్టు తెలిసింది. 'మీరిక్కడికి ఎందుకు వచ్చారు...' అంటూ ఆయన వారిని నిల దీశారు. 'నియోజకవర్గ పనులపై మాట్లాడేందు కోసం వచ్చాం...' అంటూ వారు చెప్పటంతో ఆయన ఈ విషయమై సీఎంతో చర్చించేందుకు ప్రగతి భవన్‌కు వెళ్లినట్టు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అయితే ఈసారి ముత్తిరెడ్డికి కాకుండా పల్లాకు టిక్కెట్ ఇవ్వాలంటూ జనగామ స్థానిక నేతలు ఇప్పటికే సీఎంకు విజ్ఞప్తి చేయటం గమనార్హం.



ఇదే సమయంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తాటికొండ రాజయ్య సైతం... తన సీటు విషయంలో బాహాటంగానే ఆవేదన వ్యక్తం చేశారు. 'ఎన్నికల సమయంలో స్థానికేతర నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ నేను మాత్రం లోకల్.. ఈసారి కూడా నన్నే గెలిపించండి...' అంటూ ఆయన ఓటర్లను అభ్యర్థించటాన్ని బట్టి ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఉన్న పోటీ ఏంటో విదితమవుతున్నది. ఇదే క్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలోని ఉప్పల్‌లో ప్రస్తుత ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డికి... మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రూపంలో తీవ్ర పోటీ ఎదురవుతున్నదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఈసారి ఎలాగైనా సీటు దక్కించుకోవటమేగాదు.. గెలిచి తీరాలనే కాంక్షతో రామ్మోహన్ ఉన్నట్టు ఆయా వర్గాలు పేర్కొనటం గమనార్హం. మరోవైపు సెటిలర్లు ఎక్కువగా ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సైతం కారుకు తలనొప్పులు తప్పటం లేదు. అక్కడ ప్రస్తుత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి సొంత పార్టీ నుంచే పోటీ ఎదురవుతున్నది.

ఆ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండి రమేశ్... గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన ఎలాగైనా ఎమ్మెల్యే సీటు దక్కించుకోవాలని భావిస్తున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను కలిసి... తనకు ఎలాగైనా ఈసారి అవకాశమివ్వాలంటూ రమేశ్ కోరినట్టు తెలిసింది. ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఈ రకంగా బీఆర్ఎస్‌లో అసెంబ్లీ సీట్ల కోసం విపరీతమైన పోటీ నెలకొంది. మరి ఈ పోటీలను పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాలి.

నాలుగు రోజులు వర్షాలు

20న పలు జిల్లాల్లో భారీ వర్షాలు..
ఎల్లో హెచ్చరిక జారీ

- సీఎం మెదక్ జిల్లా పర్యటన 23కి వాయిదా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. ఈ నెల 20న కొమరంభీం అసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హెచ్చరించారు. ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 24 గంటల పాటు ఆకాశం మేఘావృతమై కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముందని పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం బుధవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు రాష్ట్రంలో 48 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అత్యధికంగా 27 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సీఎం కేసీఆర్ ఈనెల 19న మెదక్ జిల్లాలో తలపెట్టిన పర్యటనను వర్షాల నేపథ్యంలో 23వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు సీఎంఓ కార్యాలయం ప్రకటించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఐఎంఎస్ స్కామ్‌లో ఇంటరాగేషన్

- మాజీ డైరెక్టర్‌తో సహా పలువురిని ప్రశ్నించిన ఈడీ
- ఇదివరకే కొందరి ఆస్తుల జప్తు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

కోట్లాది రూపాయల ఈఎస్ఐ-ఐఎంఎస్ స్కామ్‌లో మాజీ డైరెక్టర్ డాక్టర్ దేవికారాణితో సహా పలువురిని బుధవారం ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఉదయమే మాజీ డైరెక్టర్ దేవికారాణితో సహా మాజీ జాయింట్ డైరెక్టర్ పద్మ, ఫార్మసిస్టు నాగలక్ష్మితో పాటు ఈఎస్ఐ-ఐఎంఎస్‌కు మందులు(డ్రగ్స్) సరఫరా చేసే పలు కంపెనీల యజమానులను కూడా పిలిచి ఈడీ విచారణ జరిపింది. 2015 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ఈఎస్ఐ-ఐఎంఎస్ విభాగంలో చోటు చేసుకున్న వందదల కోట్ల రూపాయల విలువైన వైద్య పరికరాలు, మందులు కొనుగోలు, సరఫరాకు సంబంధించి జరిగిన కుంభకోణాన్ని రాష్ట్ర ఏసీబీ అధికారులు వెలికి తీశారు. ఈ సందర్భంగా అప్పటి ఐఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ దేవికారాణి, జాయింట్ డైరెక్టర్ పద్మ, ఫార్మాసిస్టు నాగలక్ష్మితో సహా పలువురు అధికారులను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. అదే విధంగా, ఐఎంఎస్‌కు వైద్య పరికరాలు, మందులను సరఫరా చేసిన ప్రముఖ కంపెనీల ఎండీలతో పాటు యజమానులను, ఎండీలను, ఫార్మసీ కంపెనీ ఉద్యోగులను కూడా ఏసీబీ అధికారులు అరెస్టు చేసి ప్రశ్నించారు. ఐఎంఎస్‌కు మందుల సరఫరాలో భారీ ఎత్తున జరిగిన అక్రమాలు, కాగితాల పైనే కోట్లాది రూపాయల మందుల సరఫరా జరిగినట్టు చూపించి మోసం చేయటం, ఐఎంఎస్ ఆధ్వర్యాన సాగే వివిధ క్లినిక్‌లలో సైతం లక్షల రూపాయల్లో మందుల సరఫరా అయినట్టు, తర్వాత అవి వినియోగం చేసినట్టు కాగితాలను సృష్టించటం, తద్వారా వచ్చిన కోట్లాది రూపాయల డబ్బులను డైరెక్టర్ మొదలుకొని కొన్ని ఫార్మసీ కంపెనీల యజమానులు నొక్కేయటం వంటి కుట్రలు ఆ సమయంలో ఏసీబీ దర్యాప్తులో వెలుగు చూశాయి.

అయితే, ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ కూడా జరిగినట్టు కేసు నమోదు చేసి రంగంలోకి దిగింది. అనంతరం కేసు దర్యాప్తులో భాగంగా ఈ కేసులో భాగం ఉందంటూ అప్పటి కార్మిక శాఖ మంత్రి అల్లుడు శ్రీనివాస్‌రెడ్డి, మరో ఓఎస్డీ ముకుందరెడ్డిలను ఈడీ అరెస్టు చేసి విచారించింది. అనంతరం ఐఎంఎస్ మాజీ డైరెక్టర్ దేవికారాణి మొదలుకొని పలువురు అధికారులను కూడా అరెస్టు చేసింది. ఆ సమయంలోనే దేవికారాణితో పాటు పలువురు అధికారులు, కొన్ని ఫార్మసీ కంపెనీల యజమానుల కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేసింది. తాజాగా, ఈ కేసు దర్యాప్తు జరుపుతున్న ఈడీ అధికారులు, మాజీ డైరెక్టర్ దేవికారాణి, మాజీ జాయింట్ డైరెక్టర్ పద్మ మాజీ ఫార్మసిస్ట్ నాగలక్ష్మితో సహా పలువురు ఫార్మసీ కంపెనీల యజమానులను పిలిచి విచారించారు. ముఖ్యంగా, విదేశాలకు భారీ మొత్తంలో డబ్బులను పంపించి మనీ లాండరింగ్ పాల్పడ్డారనే కోణంలో విచారణ జరిపినట్టు తెలిసింది. ఈ కేసు దర్యాప్తును ముందుకు సాగిస్తూ మరికొందరు ఐఎంఎస్‌కు చెందిన అధికారులను కూడా ఈడీ అధికారులు పిలిచి విచారించే అవకాశం ఉన్నది.



పరీక్ష రద్దు చేయాలి

అన్ని రకాల ఏఎన్ఎంలను నేరుగా రెగ్యులర్ చేయాలి

- తేల్చి చెప్పిన టీయుఎంహెచ్ఇయూ
- డీహెచ్‌తో చర్చించిన నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అన్ని రకాల కాంట్రాక్ట్ ఏఎన్ఎంలందరిని ఎలాంటి పరీక్షలు లేకుండా నేరుగా రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ -సీఐటీయూ అనుబంధం) మరోసారి స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బలరాం, హైదరాబాద్ నగర అధ్యక్షులు జె.కుమార స్వామి, రాష్ట్ర కోశాధికారి కవిత, నాయకులు కిరణ్మయి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున డీహెచ్ మాట్లాడుతూ, పోస్టులు పెంచుతామనీ, పరీక్ష యధావిధిగా ఉంటుందనీ, వెయిటేజీ పెంచుతామనీ, మినిమం బేసిక్ ఇప్పిస్తామనీ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని ప్రతిపాదించారు. నోటిఫికేషన్ రద్దు చేయడానికి గానీ లేదా నేరుగా రెగ్యులర్ చేయడానికి గానీ అంగీకరించలేదు. దీంతో టీయుఎంహెచ్ఇయూ నాయకులు సెకండ్ ఏఎన్ఎం, ఈసీ ఏఎన్ఎం, అర్బన్ హెల్త్ సెంటర్ ఏఎన్ఎం, ఆర్ బీఎస్కె ఏఎన్ఎం, హెచ్ఆర్‌డీ ఏఎన్ఎం, 104 ఏఎన్ఎం తదితరులను నేరుగా రెగ్యులర్ చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్ రావును, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ఒప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

చర్చల అనంతరం భూపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ప్రతిపాదనలకు బీఆర్ఎస్కేవీ అంగీకరించిందనీ, ఏఐటీయూసీ రెగ్యులర్ చేయాలని కోరుతూనే, ఏపీ తరహాలో పరీక్ష పెట్టమని అడిగినట్టు తెలిపారు. ఒక్క సీఐటీయూ మాత్రమే పరీక్ష వద్దని స్పష్టంగా కోరిందని చెప్పారు. మరోసారి సమావేశం నిర్వహించాలనీ, సమ్మె చేస్తున్న వారిపై అణచివేత తగదని భూపాల్ హితవు పలికారు. డీహెచ్ చర్చలకు సంబంధించి బీఆర్ఎస్కేవీ, ఏఐటీయూసీ సంఘాలకు మంగళవారం సమాచారమిచ్చి, సీఐటీయూ నాయకులకు బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు చెప్పడం ఇబ్బంది పడ్డామని భూపాల్ తెలిపారు.

చారిత్రక సంపదను కాపాడుకుందాం

పురాతన కట్టడాల పరిరక్షణకు సర్కార్ పెద్ద పీట

పరిశోధనలు చేసేందుకు ఆగాఖాన్ ట్రస్టుతో పురావస్తు శాఖ ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



చారిత్రక కట్టడాలు, చారిత్రక సంపద పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా పురావస్తు శాఖ రాష్ట్రంలోని చారిత్రక ప్రాంతాల్లో తవ్వకాలు జరిపి అరుదైన కళాఖండాలను, చారిత్రక సంపదను గుర్తించి వాటిని పరిరక్షిస్తోంది. ఈ సంపదను సంరక్షించడమే కాకుండా వాటిని దేశ విదేశాలలో ప్రదర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ దేశాలకు తెలియపరుస్తోంది. రాష్ట్రంలోని మ్యూజియంల నిర్వహణపై కూడా ప్రత్యేక శ్రద్ధవహిస్తోంది. పురాతన మ్యూజియంల పునరుద్ధరణ, నూతన మ్యూజియంల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించింది. అందులో కొన్ని నిర్మాణదశలో ఉన్నాయి. మన చారిత్రక వైభవాలను వెలికితీసేందుకు కొత్తతవ్వకాలను జరిపేందుకు వ్యూహం రచించింది. యాదాద్రి-భువనగిరి జిల్లాలోని మూటకొండూరు మండలం చాడ గ్రామంలో చారిత్రక సంపద ఉన్నట్టు గుర్తించి అక్కడ తవ్వకాలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతిని కోరింది. సూర్యాపేట జిల్లాలోని ప్రముఖ బౌద్ధ కేంద్రం ఫణిగిరిలో కూడా తవ్వకాలను చేపట్టాలని నిర్ణయించింది. హైదరాబాద్ సెయిలింగ్ క్లబ్ సమీపంలోని సైధాని మాబావి, టూంబ్స్ పరిరక్షణ, చార్మినార్‌లోని బాద్- షాహి అషూర్ ఖానా అభివద్ధి కోసం, షేక్‌పేట్‌లోని షేక్‌పేట్ సరాయి అభివద్ధి కోసం ఆగాఖాన్ ఫౌండేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలతో పురావస్తు శాఖ రాత పూర్వకంగా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కళాఖండాల ప్రదర్శన, మ్యూజియంల నిర్వహణ

రాష్ట్రంలోని ఫణిగిరి, ధూళికట్ట, నేలకొండపల్లి ప్రాంతాలలో లభించిన క్రీ.శ.2వ శతాబ్దానికి చెందిన అరుదైన బౌద్ధ ఆరామాలకు చెందిన శిల్పకళా సంపదను న్యూయార్క్ పట్టణంలోని మెట్రోపాలిటన్ మ్యూజియంలో 2023 జూలై 17 నుంచి నవంబర్ 23 వరకు ప్రదర్శించడం ద్వారా అక్కడి చరిత్రకారులను మరోసారి ఆకట్టుకోనుంది. ఈ శిల్పకళా సంపదనే కొరియాలోని నేషనల్ మ్యూజియంలో 2022 డిసెంబర్ 23 నుంచి 14 ఏప్రిల్ 2024 వరకు నిర్వహించే ప్రదర్శనలోనూ ఏర్పాటు చేయనుంది.



చారిత్రక తవ్వకాలలో లభించిన సంపద

మహబూబ్‌నగర్ జిల్లాలో పురావస్తుశాఖ జరిపిన తవ్వకాల్లో 229 కాపర్ నాణాలు లభించాయి. ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన 5 పెద్ద కాపర్ నాణాలు, 16వ శతాబ్దంలో కుతుబ్‌షాకి చెందిన 95 చిన్న కాపర్ నాణాలను వరంగల్ జిల్లా మట్వాడ పోలీస్ స్టేషన్ నుంచి స్వాధీనం చేసుకుని భద్రపరిచింది. రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆధునిక కాలానికి చెందిన మరో కాపర్ నాణెంను స్వాధీనం చేసుకుంది. జయశంకర్ భూపాలపల్లిలో 17, 18 శతాబ్దాలకు చెందిన మరికొంత అరుదైన చారిత్రక సంపదను పురావస్తు శాఖ స్వాధీనం చేసుకుంది. అందులో 41 వెండి నాణాలు, 2 రాగి నాణాలు, 4 ఇత్తడి ఉంగరాలు, 1 ఇత్తడి రేకు ఉన్నాయి. ఇవి మొఘల్ కాలానికి చెందినవిగా గుర్తించారు. రాష్ట్రంలోని చారిత్రక ప్రదేశాలలో మరిన్ని తవ్వకాలు జరిపి చారిత్రక ఆనవాళ్లను, చారిత్రక సంపదను వెలికితీసేందుకు, వాటిని పరిరక్షించేందుకు పురావస్తు శాఖ వివిధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది.

మత్స్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- సీఎం కేసీఆర్‌కు కూనంనేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్ర మత్స్యశాఖలో వివిధ స్థాయిలలో పనిచేస్తున్న 193 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు బుధవారం ఆయన లేఖ రాశారు. ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ (ఎఫ్ఎఫ్ఓ), ఫిషరీస్ అసిస్టెంట్ (ఎఫ్ఏ), ఫిషర్ మెన్ (ఎఫ్ఎమ్), డాటా ఎంట్రీ ఆపరేటర్లు (డీఈఓ) గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా మెరిట్ ఆధారంగా వారు నియమితుల య్యారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ, సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌పీఎంఎంఎస్ ఐదు మంది మత్స్య సహకార సంఘాల సభ్యులకు, సుమారు 38 లక్షల మత్స్యకార కుటుంబాలకు, నాలుగు వేల మంది మత్స్య రైతులను తయారు చేయడంలో, 5100 మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేయడంలో వారు కీలక పాత్ర పోషించారని తెలిపారు. తొలి ఏడాది రూ.2,252 కోట్ల విలువైన మత్స్య సంపదను సృష్టించారనీ, 2022-2023 నాటికి రూ.6,656 కోట్లకు పెరిగిందని వివరించారు. ఏడేండ్లలో 22.5 లక్షలకు పెరిగిన చేపల ఉత్పత్తి తద్వారా రూ.32 వేల కోట్ల మత్స్య సంపద మత్స్యకారులకు అందచేయడంలో కీలక భూమిక పోషించారని పేర్కొన్నారు. కావున వారి ప్రాధాన్యతను, కృషిని గుర్తించి వెంటనే క్రమబద్ధీకరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

వారం రోజుల్లో 'డబుల్'

లబ్దిదారుల ఎంపికలో రాజకీయ ప్రమేయం ఉండదు : మంత్రి కేటీఆర్

- ఇండ్ల నిర్మాణం, పంపిణీపై ఉన్నత స్థాయి సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

వచ్చే వారంలోనే తొలి దశ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ప్రమేయం ఉండదన్నారు. అధికార యంత్రాంగమే క్షేత్రస్థాయి పరిశీలన చేసి అర్హులను గుర్తిస్తుందని, ఇందులో ఆరోపణలకు తావులేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ ప్రక్రియపై బుధవారం ప్రగతిభవన్‌లో మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన ప్రకటన నేపథ్యంలో ఇండ్ల పంపిణీ ప్రక్రియను జీహెచ్ఎంసీ మరింత వేగవంతం చేసింది. ఇప్పటికే 70వేల ఇండ్లు నిర్మాణం పూర్తిచేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, అర్హులైన లబ్దిదారులకు అందించే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జీహెచ్ఎంసీ అధికారులు మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వెరిఫికేషన్ పక్రియ దాదాపు పూర్తి కావచ్చిందని వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష ఇండ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 75 వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఇందులో సుమారు 4500కు పైగా ఇండ్లను లబ్దిదారులకు అందించామన్నారు. నిర్మాణం పూర్తి చేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్న సుమారు 70 వేల ఇండ్లను 5 లేదా 6 దశల్లో అందిస్తామని తెలిపారు. వచ్చే వారంలోనే తొలి ఇండ్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రక్రియ పంపిణీపై మంత్రులు పలు సూచనలు చేశారు. కేటాయించనున్న ఇండ్ల వద్దనే లబ్దిదారులందరికీ అప్పజెప్పేలా పంపిణీ కార్యక్రమం ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించిన లబ్దిదారుల ఎంపిక, పథకాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లే విషయాన్ని కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముగిసిన టెట్ దరఖాస్తు గడువు

2.83 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తు గడువు బుధవారం అర్ధరాత్రి 12 గంటలతో ముగిసింది. రాత్రి తొమ్మిది గంటల వరకు టెట్‌కు 2,83,620 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు 2,90,941 మంది అభ్యర్థులు ఫీజు చెల్లించారని తెలిపారు. వారిలో పేపర్-1కు 80,990 మంది, పేపర్-2కు 20,370 మంది, రెండింటికీ కలిపి 1,82,260 మంది కలిపి 2,83,620 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. వచ్చేనెల 15న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 టెట్ రాతపరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తారు. ఇతర వివరాలకు https://tstet.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అయితే టెట్ దరఖాస్తు గడువు పొడిగించాలంటూ అభ్యర్థులు కోరినా విద్యాశాఖ అధికారులు పొడిగించకపోవడం గమనార్హం. దరఖాస్తు గడువు పొడిగిస్తే రాతపరీక్షల నిర్వహణపై ప్రభావం పడుతుందని చెప్తున్నారు.

రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్వేషాల బజారులో ప్రేమను పంచుదామంటున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి తన మాటలపై చిత్తశుద్ధి ఉంటే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి వస్తే పోలీసుల బట్టలిప్పి కొడతామన్న రేవంత్ వ్యాఖ్యలు అనాగరిక, అటవీక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కరడు గట్టిన నేరస్తునిలా ప్రవర్తిస్తున్న రేవంత్‌పై ఏఐసీసీ, రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని దాసోజు ప్రశ్నించారు. దేశమంతా ప్రేమను పంచుదామంటూ రాష్ట్రంలో విద్వేష రాజకీయాలు చేస్తున్న రేవంత్‌కు రాహుల్ గాంధీ, ఏఐసీసీ మద్ధతుగా నిలుస్తున్నాయని తెలిపారు.

పొంగులేటికి షాక్...?

- కారెక్కనున్న తెల్లం వెంకటరావు
- అదే దారిలో కోరం కనకయ్య?


ఫైల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ భారీ షాక్ ఇచ్చేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో 10కి 10 గెలుస్తామంటూ బీఆర్ఎస్‌కు సవాల్ విసిరిన పొంగులేటి ప్రదాన అనుచరుడు తెల్లం వెంకటరావు తిరిగి కారెక్కనున్నారు. భద్రాచలం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి వెంకట్రావు గురువారం ఉదయం గులాబీ కండువా కప్పుకోనున్నట్టు సమాచారం. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 మంది నేతలు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుల సమక్షంలో ఆయన సొంత గూటికి వస్తారని ప్రచారం జరుగుతున్నది. ఈ మేరకు బుధవారం సీఎం కేసీఆర్‌తో సమావేశమైన మంత్రి పువ్వాడ అజయ్ తదితరులు చేరికలపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యతోనూ బీఆర్ఎస్ నేతలు చర్చలు జరిపినట్లు సమాచారం. ఆయన కూడా త్వరలోనే కారెక్కనున్నట్లు ప్రచారం సాగుతోంది.

ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో స్వేరోస్ పదానికి చోటు

- డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హర్షం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో స్వేరోస్ పదానికి చోటు లభించడం పట్ల బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు, స్వేరోస్ నెట్‌వర్క్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది లక్షలాది మంది స్వేరోల విజయంగా అభివర్ణించారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం పునాదులుగా నూతన విప్లవం కోసం తెలుగు నేలపై 2012లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో పురుడుపోసుకున్న స్వేరోస్ పదం విశ్వవ్యాప్తమైందని తెలిపారు. మరో వారం రోజుల్లో విడుదలయ్యే ఆక్స్‌ఫర్ డిక్షనరీ లేటెస్ట్ వర్షన్‌లో స్వేరోస్ పదాన్ని చూడవచ్చు. ఈ సందర్భంగా పద సృష్టికర్త డాక్టర్.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ, స్వేరోస్ అర్థం సోషల్ వెల్ఫేర్ ఏరోస్ (స్కై ఇస్ ద లిమిట్) అని తెలిపారు.

అంబేద్కర్ వర్సిటీలో ప్రవేశాల గడువు 5 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏఓయూ) డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాల గడువును అధికారులు పొడిగించారు. రిజిస్ట్రేషన్, ట్యూషన్ ఫీజు చెల్లింపునకు చివరి తేదీ వచ్చేనెల ఐదో తేదీ వరకు ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు విద్యార్థి సేవల విభాగ డైరెక్టర్ ఎల్వీకే రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు వంటి వివరాలను సమీపంలోని అధ్యయన కేంద్రాలను సందర్శించాలని సూచించారు. ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ పోర్టల్ www.braouonline.in ను సంప్రదించాలని కోరారు.

బాలికను చిత్ర హింసలకు గురి చేసిన దుండగులను శిక్షించాలి : కేవీపీఎస్ డిమాండ్


నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మైనర్ బాలికపై దొంగతనం నెపం మోపి చిత్ర హింసలకు గురి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు జాన్‌వెస్లీ, టి. స్కైలాబ్‌బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. జనగాం జిల్లా పాలకుర్తి మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన 12 ఏండ్ల పద్మశాలి బాలిక తమ ఇంట్లో దొంగతనం చేసిందనే నెపంతో పెత్తందార్లు బాలిక కంట్లో కారం కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్టుకు కట్టేసి చిత్రహింసలకు గురి చేసిన అగ్రకుల పెత్తందార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ ఘటన ఇరవై రోజుల క్రితం జరిగినప్పటికీ బాధితులు భయం గుప్పిట్లో విషయాన్ని బయటకు చెప్పలేక పోయారని తెలిపారు. అర్ధరాత్రి అరెస్టు చేయకూడదనే కనీస అవగాహన లేకుండా పోలీసులు వ్యవహరించారని విమర్శించారు. ఈ విషయంలో సీఐ, ఎస్సైలు పెత్తందార్ల కొమ్ముకాస్తున్నారని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు బాధిత కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. దోషులకు శిక్షపడేలా మంత్రి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. .

సమగ్ర శిక్ష ఉద్యోగుల డీఎస్ఈ ముట్టడి

భారీగా తరలొచ్చిన ఉద్యోగులు

- కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి
- మినిమం టైంస్కేల్ అమలు చేయాలని డిమాండ్
- ఆర్ కృష్ణయ్య, స్వరూపరాణి, యాదగిరి, సురేందర్ సహా పలువురి అరెస్టు
- లక్డీకాపూల్ వద్ద కొద్దిసేపు ట్రాఫిక్ జాం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర శిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ సంచాలకుల (డీఎస్ఈ) కార్యాలయం ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. జిల్లాల నుంచి భారీగా ఉద్యోగులు తరలొచ్చారు. అయితే అప్పటికే విద్యాశాఖ కార్యాలయం వద్ద పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. ఉద్యోగులు ప్లకార్డులు ప్రదర్శించి న్యాయం చేయాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సమయంలో పోలీసులకు, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అయినా కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ఉద్యోగులు యత్నించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. లక్డీకాపూల్ వద్ద కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య టీపీసీసీ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు స్వరూపరాణి, కార్యదర్శి డి యాదగిరి, గౌరవాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, నాయకులు ఎం సురేందర్ సహా వందలాది మంది ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని గోషామహల్ స్టేడియానికి తరలించారు. ఈ సందర్భంగా స్వరూపరాణి, యాదగిరి మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, మినిమం టైం స్కేల్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టులో జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, మెస్సెంజర్లు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, కేజీబీవి, యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, సీఆర్టీలు, పీఈటీ, ఏఎన్ఎం, అకౌంటెంట్, కంప్యూటర్ టీచర్లు, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు, వంటమనుషులు, వాచ్‌మెన్లు, అటెండర్లు, డీపీఓ స్థాయిలో ఏపీఓ, సిస్టమ్ ఎనలిస్ట్, డీఎల్ఎమ్ఏ, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ పర్సన్, ఆఫీస్ సబార్డినేటర్లుగా వివిధ స్థాయిలో పనిచేస్తున్నారని వివరించారు. ఇతర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం(మినిమం టైమ్ స్కేల్) అమలుచేస్తున్నారని గుర్తు చేశారు. అదే విధానాన్ని తెలంగాణలోనూ వర్తింపచేయాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం, ఎస్ఎస్ఏ ఉద్యోగ సంఘం నేతలు మొగిలిచెర్ల శ్రీనివాస్, కుంచాల భాస్కర్, సయ్యద్, గురుస్వామి, ప్రవీణ్, దుర్గం శ్రీనివాస్, యాదగిరి, క్రిష్టారెడ్డి, సంతోష్, సరిత, స్వప్న, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.



టెక్ మహీంద్రా ఫౌండేషన్, స్మార్ట్‌టీ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు పలు విభాగాల్లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టెక్ మహీంద్రా ఫౌండేషన్, స్మార్ట్-టీ సెంటర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బర్కత్‌పురలో గల ఠాకూర్ నివాస్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ బేసిక్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ క్లాసులతో పాటు రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషిన్లు, ఆప్టికల్ ఫైబర్ రిపేరింగ్ తదితర కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు స్మార్ట్ సెంటర్ మేనేజర్ కిరణ్‌తేజ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగు నెలల పాటు ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఒక బ్యాచ్, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు మరో బ్యాచ్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కోర్సుల కోసం దరఖాస్తు చేసుకునే వారు కనీసం పదో తరగతి, ఆపై చదివి ఉండాలనీ, 18 ఏండ్ల నుంచి 30 ఏండ్ల లోపు వారు మాత్రమే అర్హులని తెలిపారు. కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన వారికి ఆయా సంస్థల్లో ప్లేస్‌మెంట్ కూడా ఇప్పిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 79899 95635, 77999 10158, 77999 10159, 77999 10160 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

మైనార్టీ కమిషన్ వైస్ చైర్మెన్‌గా శంకర్ లూక్ బాధ్యతల స్వీకరణ

- రాజీవ్ సాగర్ శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మెన్‌గా నియమితులైన క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందిన శంకర్ లూక్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని మైనార్టీ కమిషన్ కార్యాలయంలో ఈ బాధ్యతలను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ శుభాకాంక్షలు తెలిపారు. రాజీవ్ సాగర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో మైనార్టీలకు రాష్ట్ర సర్కార్ పెద్దపీట వేస్తున్నదని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలు అణచివేతకు గురయితే తెలంగాణలో మాత్రం హాయిగా జీవిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు స్టీఫెన్ సన్, ముఠా గోపాల్, మాణిక్ రావు, మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిఖ్ అన్సారీ, బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు పాల్గొన్నారు.

'సింగిరెడ్డి సేవలు చిరస్మరణీయం'



నవతెలంగాణ-సంతోషనగర్

సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సేవలు చిరస్మరణీయం అని సైదాబాద్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి అన్నారు. సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 6 వర్ధంతి సందర్భంగా సైదాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండేవారని..తెలంగాణ ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప నేత అని కొనియాడారు. ఈ వర్ధంతిలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని శివ సాయి నగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ పనులను కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ బుధవారం కాలనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని అన్నారు. ఈ పరిశీలనలో కాలనీవాసులు మాధవ రెడ్డి, గంగాధర్, శివ రెడ్డి, రమేష్ గుప్తా అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెంచాలి

- సమర్థవంతమైన పోలీసింగ్‌కు దిశా నిర్దేశం అవసరం





నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీస్‌శాఖ ప్రతిష్ట మరింత పెంచాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీస్ సంస్కృతి, మెట్రో పాలిటన్ పోలీసింగ్‌లో సవాళ్లలను ఎదుర్కొవడంలో నూతనంగా నియమించబడ్డ అధికారులు తీసుకోవాల్సిన వత్తిపరమైన జాగ్రత్తలతో ప్రజలకు అందించాల్సిన సేవలపై సీపీ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని, పోలీస్ శాఖకు చెడ్డపేరు తెచ్చే విధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పునర్ వ్యవస్థీకరణ అనంతరం అధికారుల ర్యాంకులు, కొత్త జోన్లు, డివిజన్లు, ఠాణాలు ఏర్పడ్డ విషయం తెలిసిందే. అందుకు తగ్గట్టు సిబ్బంది బదిలీలు, కొత్త నియామకాలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం వెయ్యి మంది సబ్ ఇన్స్‌స్పెక్టర్ల స్థాయి అధికారులతో పాటు ఆపై అధికారులందరితో సీవీ ఆనంద్ వీడియో కన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్య కూడా అదేవిధంగా పెరగడంతో మెగా పోలీసింగ్ ప్రణాళిక, ఆవశ్యకతల గూర్చి వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నగరంలో పునర్‌వ్యవస్థీకరణ తరువాత ఆయా ప్రాంతాలకు సిబ్బంది ఐటీ అప్లికేషన్లు, సరిహద్దుల మ్యాపింగ్‌లు పూర్తి చేయాలని ఐటీ విభాగానికి సీపీ ఆదేశించారు. శాఖ పరంగా అంతర్గతంగా బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రతి ఒక్కరు నైతిక ప్రమాణాలకు అత్యంత కట్టుబడి ఉండాలని, అందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ప్రతి జోన్, డివిజన్, పోలీస్‌స్టేషన్ల వారిగా సమగ్ర వివరాలతో వీడియో కన్ఫరెన్స్‌లో సీపీ చర్చించారు, సిబ్బంది కేటాయింపులపై సమీక్షించి, కొత్త అధికారులతో మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, సంబంధిత అప్లికేషనున్లపై ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాలన్నారు. పోలీసింగ్ ప్రయత్నలను మరింత బలోపేతం చేయడానికి వినూత్న వ్యూహాలతో ముందుకు వెళ్లాలని డీసీపీలకు సూచించారు. ఫిట్‌కాప్ ప్రోగ్రామ్, క్రమశిక్షణ, స్టాండర్డ్ అపరేటింగ్ ప్రొసిజర్స్(ఎస్‌ఓపీలు), కీ ఫర్‌మెన్స్ ఇండికేటర్స్(కేపీఐ)ల గూర్చి చర్చించారు. ప్రధానంగా సైబర్ సెక్యూరిటీ, సైబర్ నేరాలు పరిష్కరించడంలో అధునాతన పరిశోధనాత్మక నైపుణ్యాలపై చర్చించి, రోజు రోజుకు వస్తున్న సవాళ్లను ఎదుర్కొనే విధంగా ప్రతి ఒక్కరు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. సీసీటీవీల ఏర్పాటు, పోలీసు బలగాలకు సబంధించిన సంక్షేమ సమస్యలపై చర్చలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, వ్యవస్థీకత నేరాల నియంత్రణ, పోలీసు సేవలు ఆన్‌లైన్‌లో అందించడం, నేరస్తుల అరెస్టులు, కేసుల దర్యాప్తులు, ఎఫ్ఎస్ఎల్ నివేదికలు, ఛార్జీషీట్లు తదితర అంశాలపై సీపీ సమీక్ష నిర్వహించారు.

'నేడు అభివృద్ధి పనుల ప్రారంభానికి హాజరవుతున్న మంత్రి'



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

మండలంలో నేడు చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరవుతున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మండలంలోని లష్కర్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలో రూ.5 కోట్లా 65 లక్షల నిధులతో చేపట్టనున్న వంతెన నిర్మాణ పనులకు, అలాగే రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలంలో సుమరుగా రూ.68 కోట్లా 21 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు లెక్కల విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పూజారి చక్రవర్తి, సర్పంచ్ కిరణ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ తొర్పునూరి దనంజయ్ గౌడ్, బీఆర్ ఎస్ మండల కోట వెంకట్ రెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు మొగుళ్ల జీవన్ కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రవీందర్ గౌడ్, నాయకులు దానేష్, వేణు, శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ - నాగోల్

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతపూర్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అమావాస్య సందర్భంగా జరిగిన (అమావాస్య-భోజనాలు)అన్న ప్రసాద కార్యక్రమంలో ప్రతి నెల దాదాపు 500 మందికి భోజనాలు పెట్టడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. అమావాస్య రోజు ఆకలితో ఉన్నవారికి, నిరుపేదలకు అన్నదానం చేయడం, నిత్యావసర వస్తువులను దానం చేయడం వలన ఎంతో పుణ్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు పాండయ్య గుప్త, జనరల్ సెక్రటరీ కొత్తపల్లి రమేష్ గుప్త, ఐవీఎఫ్ స్టేట్ ఆధ్యాత్మిక చైర్మన్ జోనగిరి శ్రీనివాసులు గుప్త, ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-బడంగ్ పేట్

బడంగ్‌పేట కార్పొరేషన్ నాదర్‌గుల్ సాయిరాం నగర్ కాలనీలో అనాథలైన చిన్నారులకు బీజేపీ నాయకులు అండగా నిలిచారు. ఈ మేరకు బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు మాట్లాడుతూ బడంగ్‌పేట కార్పొరేషన్ నాదర్‌గుల్ సాయిరాం నగర్ కాలనీకి చెందిన చిన్నారుల తల్లి ఆరేండ్ల కిందట, 10రోజుల క్రితం నాన్న మృతి చెందినట్లు తెలిపారు. దీంతో ఆ ముగ్గురు పిల్లలు దిక్కు మొక్కు లేక వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆ పిల్లలకు రూ.31వేలు ఆర్థిక సాయం అందజేసి, భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, గుడెపు ఇంద్రసేన, తోట శ్రీధర్ రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగె శంకర్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బీజేపీ నాయకులు మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, అమరేందర్ రెడ్డి, ఐలయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'అర్హులకు దళిత బంధు ఇవ్వాలి'



నవతెలంగాణ - మీర్ పేట్

అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ అంబేద్కర్ నగర్ లో 'ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం'లో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులను మభ్యపెట్టేందుకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టి..నియోజకవర్గ పరిధిలో కేవలం కొంత మందికి మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కందాలబాబు, కార్పొరేటర్ చల్లాబాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జర్నల్ సెక్రటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కిసర యాదిరెడ్డి, అంబేద్కర్ నగర్ కాలనీవాసులు శ్రీను, ఐతరాజ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డార్క్ ఫాంటసీకి బ్రాండ్ అంబాసిడర్‌గా షారూఖ్ ఖాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

డార్క్ ఫాంటసీకి నూతన బ్రాండ్ అంబాసిడర్‌గా 'ది కింగ్ ఆఫ్ ఫాంటసీ' షా రూఖ్ ఖాన్ ను ఎంచుకున్నారు. ఐటిసికి చెందిన సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తమ బ్రాండ్‌కు నూతన ప్రచార కర్తగా 'కింగ్ ఆఫ్ ఫాంటసీ' షా రుఖ్ ఖాన్ ను ఎంపిక చేసినట్టు వెల్లడించింది. ఈ సందర్భంగా ఐటిసి ఫుడ్స్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ తమ వినియోగదారులతో మంచి అనుబంధాన్ని ఏర్పరచుకునే లక్ష్యంతో 'సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ - హర్ దిల్‌కి ఫాంటసీ' అనే తమ పునరుద్ధరించిన బ్రాండ్ ప్రతిపాదనను పరిచయం చేసిందన్నారు. లక్షలాది మంది అభిమానులచే ప్రేమించ బడిన షా రుఖ్ ఖాన్ 'కింగ్ ఆఫ్ బాలీవుడ్', 'కింగ్ ఆఫ్ బిస్కెట్స్'తో చేతులు కలిపినందున ఈ భాగస్వామ్యం, బ్రాండ్‌కు నూతన ప్రమాణాలను నిర్దేశించనుందన్నారు. 'హర్దిల్కి ఫాంటసీ' ప్రయాణాన్ని సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ప్రారంభించినప్పుడు, షా రుఖ్ ఖాన్ ఆకర్షణ తమ బిస్కెట్‌ల కు మరింత మేలు చేస్తుంది అని అభిప్రాయపడ్డారు.

హామీలు నెరవేర్చేందుకే అధికార పార్టీలో చేరాను

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - నాగోల్

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే అధికార పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించిన నేపథ్యంలో నాగోల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాగోల్ లోని కోపరేటివ్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించి..జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీర్ఘకాలిక రిజిస్ట్రేషన్ల సమస్యపై కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి ఎన్నో ఆరోపణలు, విమర్శలు వచ్చినా వాటిని పట్టించుకోకుండా.. మూడు ఏండ్లు కష్ట పడినా ప్రయత్నం కొలిక్కి రాకపోవడంతో రాజీనామాకు కూడా సిద్ధపడినట్లు తెలిపారు. ఆ సమయంలో బాధిత కాలనీల ప్రజలు వచ్చి.. నాకు అండగా నిలిచి, నా వెంటే ఉంటామని భరోసా ఇవ్వ డంతో వదిలిపెట్టకుండా కసరత్తు చేస్తూ వచ్చానని చివరకు విజయం సాధించానని చెప్పారు. దీంతో 38 కాలనీలకు సమస్య పరిష్కారం అయిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన పనులను కూడా దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా రిజిస్ట్రేషన్ సమస్యను ఎదుర్కొంటున్న మాకు 118 జీవో ద్వారా మా జీవితాల్లో వెలుగులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, నాగోల్ కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు శరత్ రెడ్డి, అంజిరెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనందించాలి



నవతెలంగాణ- వనస్థలిపురం

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడం ఉపాధ్యాయుల లక్ష్యంగా ముందుకు సాగాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని రేడియో కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తపస్వి స్కూల్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులతోపాటు విద్యాసంస్థల నిర్వాహకులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్వి స్కూల్ ఫౌండర్ ఇంచార్జి గోరిగే ప్రదీప్, మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, ఉద్యమకారులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, మాధవరం నర్సింగరావు, హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిన్న గొని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, పాండు గౌడ్, ఉదయ్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పార్కు, ఓపెన్ జిమ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కాలని నందు హెచ్.ఎం.డీ.ఏ.నిధులతో నిర్మించిన పార్కు, ఓపెన్ జిమ్‌లను బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులు మరి ఎక్కడా లేవని గుర్తుచేశారు. ఇంకా ఈ నియోజకవర్గ పరిధిలో రెండు స్విమ్మింగ్ ఫూల్స్ నిర్మించడం జరిగిందని, మరొకటి హస్తినపురం నందు త్వరలో మరో స్విమ్మింగ్ ఫూల్ నిర్మించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క డివిజన్ నందు స్విమ్మింగ్ ఫూల్ నిర్మించడం తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, కొత్తపేట మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, హెచ్ఎండీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మ, డీఈ జగన్మోహన్, ఏఈ జీవన్ రెడ్డి, హుడా సాయి నగర్ అధ్యక్షుడు అంజిరెడ్డి, కార్యదర్శి జలందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, యాదిరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా'



నవతెలంగాణ- బడంగ్ పేట్

శ్రీరాం కాలనీలో ప్రతి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ పల్లపు శంకర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీ 19వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కాలనీల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. ఆయన వెంట కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


చిగురింత నర్సింహా రెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నర్సింహా రెడ్డి విమర్శించారు. బుధవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో 12వ డివిజన్ రంగనాయకుల కాలనీలో స్థానికులతో కలిసి పర్యటిస్తూ.. కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, కృష్ణ, సైన్య, పోచయ్య, శ్రీనివాస్,సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుండాలి'



నవతెలంగాణ - మీర్‌పేట్

చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ విద్యార్థులు ముందుండాలని నారాయణ విద్యా సంస్థల జీఎం గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మీర్‌పేట్‌లోని నారాయణ స్కూల్లో నిర్వహించిన క్యాబినెట్ ఇన్వాలేషన్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటినుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ బ్యాడ్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రవీంద్ర బాబు, ప్రిన్సిపల్ బాబ్జి, వైస్ ప్రిన్సిపల్ ధరణి, ధనలక్ష్మి, ఏడీ రాజేందర్, ఏవో మాధవి విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


తాత్కాలికంగా సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్‌లోని శారదానగర్‌లో పొంగి పొర్లుతున్న డ్రైనేజీ సమస్యకు కార్పొరేటర్ నవ జీవన్ బుధవారం తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వలనే డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయని, దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజప్ప నగర్, భూలక్ష్మి నగర్, పై కాలనీల నుండి భారీగా డ్రైనేజీ మురుగు నీరు రావడం వలన శారదానగర్ ఫేస్ -3 రోడ్ నెంబర్ 10లో డ్రైనేజీ లు పొంగి పొర్లుతున్నాయన్నారు. ఈ విషయాన్ని చాలా సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి..సమస్యను పరిష్కరించాలని కోరారు.

సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్



నవతెలంగాణ- చైతన్యపురి

చైతన్యపురి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ రంగా నరసింహా గుప్తా అన్నారు. బుధవారం డివిజన్‌లోని న్యూదిల్సుఖ్ నగర్ కాలనీలో పాడైపోయిన వాటర్ లైన్‌ను కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం వాటర్ వర్క్స్ జీఎం బలరాంరాజుతో ఫోనులో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కార్పొరేటర్ వెంట బీజేపీ నాయకులు కృష్ణ ప్రకాష్ ,ఉదయ్ కుమార్, అర్జున్ సింగ్, వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ కుమార్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలుండాలి

- డీ.ఎన్ జోన్ సమన్వయకర్త గాయత్రీ





నవతెలంగాణ-సంతోష్ నగర్

నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుండే కలిగి ఉండాలని డీ.ఎస్ జోన్ సమన్వయకర్త గాయత్రీ అన్నారు. చంపాపేట్ డివిజన్ పరిధిలోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో బుధవారం నాయకత్వ ప్రమాణ మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీ.ఎన్ జోన్ సమన్వయకర్త గాయత్రీ.. సమాజంలో నాయకుల విశిష్టతను, విద్యార్థులలో నాయకత్వ లక్షణాల ప్రాధాన్యతను వివరించారు. తర్వాత కొత్తగా ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కెప్టెన్లకు బ్యాడ్జీలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుండే బాధ్యతాయుతంగా నిర్వహించడానికి సరైన వారిని ఎంపిక చేయడం ఈ కార్య క్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రోహిణి, అకాడమిక్ డీన్ మల్లేష్, వైస్ ప్రిన్సిపల్స్ భాగ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో 4257 దరఖాస్తులు



నవతెలంగాణ-నాగోల్

నూతన మద్యం పాలసీ ప్రక్రియలో భాగంగా మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో వైన్స్ దుకాణాలను దక్కించుకునేందుకు బుధవారం మధ్యాహ్నం మూడున్నర గంటల వరకు 4257 మంది దరఖాస్తులు అందజేసినట్లు మేడ్చల్, మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరిటెండెంట్లు కె.విజయభాస్కర్ గౌడ్, డి.అరుణ్ కుమార్ తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్, మల్కాజిగిరి రెండు ఎక్సైజ్ యూనిట్లుగా ఉన్నాయన్నారు. మల్కాజిగిరి యూనిట్లో 88 వైన్స్ దుకాణాలకు గాను 2083 దరఖాస్తులు వచ్చాయని ఈఎస్ అరుణ్ కుమార్ తెలిపారు.

మల్కాజిగిరి యూనిట్లో మూడు ఎక్సైజ్ సర్కిళ్ళల్లో ఘట్కేసర్ ఎక్సైజ్ సర్కిల్లో 41 దుకాణాలకు 1185 దరఖాస్తులు, ఉప్పల్ ఎక్సైజ్ సర్కిల్లో 28 దుకాణాలకు గాను 513 దరఖాస్తులు, మల్కాజిగిరి ఎక్సైజ్ సర్కిల్లో 19 దుకాణాలకు 385 దరఖాస్తులు వచ్చినట్లు ఈఎస్ వివరించారు. అదేవిధంగా మేడ్చల్ యూనిట్ లో 114 దుకాణాలకు గాను 2174 దరఖాస్తులు వచ్చాయని.. మేడ్చల్ యూనిట్లో బాలానగర్, మేడ్చల్, కుత్బుల్లాపూర్ మూడు ఎక్సైజ్ సర్కిల్ ఉన్నాయని మేడ్చల్ ఈఎస్ కె.విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. మేడ్చల్ సర్కిల్లో 30 దుకాణాలకు 293 దరఖాస్తులు, కుత్బుల్లాపూర్ సర్కిల్లో 44 దుకాణాలకు 1159 దరఖాస్తులు, బాలానగర్ సర్కిల్ 40 దుకాణాలకు గాను 720 దరఖాస్తులు వచ్చాయని, వీటితోపాటు మరో రెండు దరఖాస్తులు కమిషనర్ కార్యాలయంలో వచ్చినట్లు ఆయన తెలిపారు.

గతంలో దరఖాస్తుల స్వీకరణ 9 రోజులు మాత్రమే ఉండేదని..ఈ దఫా 12 రోజులకు పెంచారని చెప్పారు. కొంతమంది అధికమాసం, అమావాస్య అంటూ మంచి రోజుల కోసం వేచి చూస్తున్నారని దీంతో ఈ నెల 18వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉండడంతో చివరి రెండు రోజులలో దరఖాస్తులు పెరిగే అవకాశం ఉందని వారు అన్నారు. గతంలో మేడ్చల్ యూనిట్‌లో 114 షాపుల గాను 3604 దరఖాస్తులు రాగా మల్కాజిగిరి యూనిట్‌లో 88 షాపులకు 2450 దరఖాస్తులు వచ్చినట్టు ఈ ఎస్‌లు భాస్కర్ గౌడ్, అరుణ్ కుమారులు తెలిపారు.

మలక్ పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల



నవతెలంగాణ -సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. ముసరాంబాగ్ డివిజన్ పరిధిలోని గడ్డి అన్నారం దిలుసుఖ్‌నగర్ బస్ స్టాప్ బ్యాక్ సైడ్ గూడ్స్ స్మశాన వాటికలలో అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరీ సహకారంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.వాటిని పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, ఎంఐఎం ఆక్టివ్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్





నవతెలంగాణ - ధూల్ పేట్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక హక్కుల సాధనకు స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. ఈశ్వర్ రావులు పిలుపునిచ్చారు. ఐఎస్ సదన్, సంతోష్ నగర్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో క్రీడా కాంట్రాక్ట్ ఉద్యోగుల జిల్లా స్థాయి సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. భేటి పడావో, భేటి బచ్చావో, మేకిన్ ఇండియా వంటి ఆకర్షణీయమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం.. నిత్యం విదేశీ జపం చేస్తూ, కార్పొరేట్‌కు అనుకూలంగా నిర్ణయాలు తీడుకుంటూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మి వేస్తుందని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఒకే ఒక కలం పోటుతో రద్దు చేసి..నాలుగు లేబర్ కోడులను తెచ్చి.. కార్మిక హక్కులను కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల మధ్య కుల, మత చిచ్చు రేపుతూ.. నిత్యం ఘర్షణలను పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీకాంత్, అధ్యక్షుడు ఎం. శ్రవణ్ కుమార్, సీఐటీయూ అధ్యక్షుడు ఎం. మీనా, యూనియన్ గౌరవ అధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శి బాలరాజు, ఉపాధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.

బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ జమ్మిగడ్డలోని భరత్ నగర్‌కు చెందిన శ్రీపతి రమేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి వారికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో పేదలకు ట్రస్టు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణ, జనరల్ సెక్రెటరీ మల్లన్న, జానకీరా ములు, వెంకటేష్ నరసింహులు, రాజు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల కేటాయింపుల్లో 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



నవతెలంగాణ-కాప్రా

వికలాంగులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో 5శాతం రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో కాప్రా తహశీల్దార్‌ను వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ కోరారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మండలంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల సర్వే వేగవంతం చేయాలన్నారు. వికలాంగులకు గ్రౌండ్‌ఫ్లోర్ కేటాయించాలని విన్నవించారు. కొన్ని కాలనీల్లోనే సర్వే చేశారని, మిగతా కాలనీల్లో కూడా సర్వే చేయాలన్నారు. వారి వెంట షేన్ బేగం, మేఘమాల, అనిల్, భాను, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేతనాలు చెల్లింపు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జీడి.మంజుల (తెలుగు), కందుకూ రి సునీత (మాథ్స్)లకు బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జీతాలు అందజేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో టీచర్ల కొరత ఉండడంతో ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధ్యాయు లను నియమించి వారికి ఐదేండ్లుగా జీతాలను చెల్లిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డికి టీచర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, బొడిగ రాజు, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా, పాండు, సుభాష్, లోకనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు శోభ, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని సీతారామ కాలనీలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ బన్నాల గీత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలోని మహిళలతో కలిసి ఓపెన్ జిమ్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాలలో సుమారు రూ.50 నుంచి రూ.55 కోట్లతో చిల్కానగర్ డివిజన్‌ను అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, కాలనీ అధ్యక్షులు గూడూరు రమేష్‌గౌడ్, రామాంజనేయులు, బింగి శ్రీనివాస్, బాణాల నారాయణరెడ్డి, మహమూద్, శ్యామ్, బోరెంపేట్ రమేష్ శ్రీనివాస్‌రెడ్డి, శైలు, ప్రశాంత్, అంజిరెడ్డి, నర్సింగ్ రావు, నర్సిరెడ్డి, నిర్మల, విజయ, రుక్కమ్మ, రామ, పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి

- బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్‌ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలి అని బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ తిరుమల శివపురి కాలనీలో బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన వారందరికీ రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఓటు మనకు ఆయుధం అని తెలిపారు. యువత ఓటు హక్కు నమోదు చేసుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్, ఇంద్రయ్య, కాలనీ ప్రెసిడెంట్ సతీశ్, కిరణ్, అర్జున్, రజిత, రామరాజు, జగన్, కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నాయకుడు ఎండీ. అఫ్జల్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకు లు ఎండీ. అఫ్జల్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపు రాము, ఎం. సుందర్ కుమార్, బాలకృష్ణ మొగిలి, ఎం. శ్రీ కాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, ఎండీ, అన్వర్, హరిబాబు, సైదులు, అంజి పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి : మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లీ పావని జంగయ్య యాదవ్ అన్నారు. బుధవారం మున్సిపల్‌లోని ప్రైమరీ పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్‌లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..పేద విద్యార్థులకు బస్ పాస్‌లు అందజేశామని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు.. మన బడి కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాల్టీలోని అనేక ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు రాజబోయిన రామచందర్ యాదవ్ ఫయూం, పిట్ల విజయ్, సాయి కిరణ్, కడుపొల్లా సాయి కిరణ్, నిఖిల్, సందీప్ చారి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌ల పంపిణీ

- కాంగ్రెస్ నాయకుడు పంబల్ల రమేష్



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాల్టీ పరిధి రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని 500మంది విద్యార్థులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పంబల్ల రమేష్ ఉచితంగా బస్ పాస్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్టీసీ బస్సులల్లో రవాణా సౌకర్యం కల్పించేందుకు తన వంతు సహకారంగా బస్సు పాస్‌ల డబ్బు చెల్లించానని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ ఆనంద్ రావు, ఘట్కేసర్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్, బస్‌పాస్ ఇన్‌చార్జి లక్ష్మీ రామరాజు సమీ తదితరులు పాల్గొన్నారు.


పీర్జాదిగూడ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయి నగర్ ఈస్ట్ కాలనీలో రూ.8. లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల ను స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్, కమిషనర్ ఇస్లావత్ నమ్రతో కలిసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ..పీర్జాదిగూడ నగరం నేడు రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా నిలిచిందని పేర్కొన్నాడు. కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాస్, ఏఈ భిక్షపతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్, కాలనీ అధ్యక్షులు ఉపేందర్, కార్యదర్శి నవీన్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ బాలరాజు ఉన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయాలి



నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయాలని పర్వతాపూర్‌లోని ఆరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.మహేష్ బాబు అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల స్టూడెంట్ ఆక్టివిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనపరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎందరో ప్రాణత్యాగాలతో బ్రిటీషు వలస పాలన నుంచి విముక్తి పొందామని తెలిపారు. ఇటీవల జేఎన్టీయూ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీకాంత్ జట్ల, డాక్టర్ అజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రచారం

- మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ఓటు హక్కు ఉన్న అందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రచారం చేస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్ర స్థాయి అధికారులతో అసెంబ్లీకి ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, అసెంబ్లీ నియోజక వర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపునకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. కొత్త ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలన్నారు. జిల్లాలో నూతనంగా నమోదైన ఓటర్లు, ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ చేసిన కార్డులపై నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా జనా భా ఓటర్ల నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్లలో యువ ఓటర్ల నిష్పత్తిపై సమాచారం అందించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేర జనాభా, ఓటర్ నిష్పత్తి, లింగ నిష్పత్తి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెరిగే దిశగా అవగాహనా కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లోకి ఎన్నికల కమిషన్ సందేశం విస్తృతంగా వెళ్లే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలన్నారు. ఈ నెల 19వ తేదీన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం ఓటర్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదానికి ప్రచారం కల్పిస్తూ 5 కే రన్ నిర్వహిం చాలని, 5 కే రన్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, అందులో పాల్గొనేందుకు సమీప ప్రాంతాల నుంచి యువత వచ్చే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెంచేందుకు అనుసరించే వ్యూహం, చేపట్టే కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్ప త్తి తక్కువ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రెండో విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, రెండో ఓటరు సవరణ షెడ్యూల్‌పై సమాచారం ఈ నెల 21వ తేదీన విడుదల చేస్తామని, సెప్టెంబర్ 19 లోపు అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరిస్తా మని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు సహించబోం

- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను సహించబోమని, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ హెచ్చరించారు. బుధవారం కార్పొరేషన్‌లోని సర్వే నెం.370, 371, 380, 815లలో పోలీస్ స్టేషన్ ఎదురుగా, అక్రమ కట్టడాలను జేసీబీతో కూల్చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలకు ప్రభుత్వ భూములు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. జవహర్ నగర్ భూములపై ఉన్నతాధికారులు దృష్టి సారించారని పేర్కొన్నారు. ఏ స్థాయిలో ఉన్న వ్యక్తులైనా వదిలేదన్నారు.

ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సర్వే నంబర్ 537/పిలో చెరువు పరిధిలోని ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు తొలగించాలని, నిర్మాణం చేసిన వారికి గతంలో మేడ్చల్ మండల ఇరిగేషన్ శాఖ అధికారులు నోటీసులు అందజేశారు. నోటీసులు ఇచ్చి నెలలు గడుస్తున్నా సమాధాన ఇవ్వకపోవడంతో ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన అక్రమ కట్టడాలను బుధవారం ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. మేడ్చల్ మండల పరిధిలోని చెరువు భూముల లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ సురేష్, ఏఈ నికేష్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రకాంత్, ఇరిగేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ ఇర్షద్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డు అందజేత



నవతెలంగాణ-జవహర్‌నగర్

విధి నిర్వహణలో ఉత్తమ రైటర్‌గా ప్రతిభ కనబర్చినందుకు ప్రభుత్వం గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెూంగార్డ్ తిరుమల్ రావ్‌కు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ప్రశంసా పత్రం అందజేశారు.

ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ అరెస్టు



నవతెలంగాణ-బోడుప్పల్

ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్‌ను మేడిపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఘటకేసర్‌లోని శ్రీ నిధి కళాశాల లో విద్యార్థుల ఆందోళనకు మద్దతు ఇచ్చేందుకు వెళుండడంతో మేడిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పోలీసుల పహారాలో పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు కేసీఆర్ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అరెస్టు విషయం తెలుసుకున్న పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంగా రాజు తదితరులు పరామర్శించారు.

రేపు కలెక్టరేట్‌లో..
సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్‌లో రేపు ఉదయం 10:30 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.కేశురాం తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, గౌడ కుల సంఘాల నాయకులు, వివిధ కులాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సెంటిఫిక్ సీఈవో వెంకట్‌కు
ఎంటర్ ప్రెన్యూ రియల్ ఎక్సలెన్స్ అవార్డు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా నడుస్తున్న గ్లోబల్ డిజిటల్ సొల్యూషన్స్ ప్రొవైడర్ సెంటిఫిక్ కంపెనీ సీఈవో వెంకట్ రంగాపురం, శాస్త్ర డీమ్డ్ యూనివర్శిటీ నుంచి విశిష్టమైన "ఎంట్రప్రెన్యూరియల్ ఎక్సలెన్స్" అవార్డును అందుకున్నారు. చెన్నై క్యాంపస్‌లో జరిగిన శాస్త్ర విశిష్ట అవార్డుల కార్యక్రమంలో బుధవారం ఈ అవార్డును అందజేశారు. శాస్త్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వైద్య సుబ్రమణ్యం, ఇంటెలెక్ట్ డిజైన్ సీఈవో, శాస్త్ర అల్యూమినీ అసోసియేషన్ కార్యదర్శి రమణన్ ప్రతిష్టాత్మక అవార్డులను అర్హులైన గ్రహీతలకు అందజేశారు. వెంకట్ ఎంటర్‌ప్రెన్యూరియల్ ఎక్సలెన్స్ అవార్డును పొందడం, సెంటిఫిక్ సీఈవోగా అతను చేస్తున్న నాయకత్వాన్ని సూచిస్తుంది. వ్యూహాత్మక చతురత, డ్రైవింగ్ ఎక్సలెన్స్ పట్ల ఆయన అంకితభావం కంపెనీ విజయాలకు ప్రధాన కారణంగా నిలిచాయి. వెంకట్‌కు ఐటీ రంగంలో ఉన్న రెండు దశాబ్దాల అనుభవం వ్యాపారాన్ని విస్తరించడం, క్లయింట్‌లతో బలమైన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో తోడ్పడింది.

మణిపూర్‌లో మహిళలపై దాడులు అమానుషం


ఉప్పల్ డివిజన్ ఇన్‌చార్జి భీష్మాచారి


రామంతాపూర్ ఇన్‌చార్జి వై.వెంకటేశ్వర్లు


చిలకానగర్ ఇన్‌చార్జి సామల నాగరాజు


హబ్సిగూడ డివిజన్ ఇన్‌చార్జి ఎండీ. గౌస్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సత్యం

నవతెలంగాణ-ఉప్పల్

మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడులు అమానుషమని సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం అన్నారు బుధవారం రామంతపూర్‌లో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశానికి కార్యదర్శి సభ్యులు చంద్రశేఖర్, ఐద్వా జిల్లా కార్యదర్శి వినోదతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణిపూర్‌లో ఘటనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మౌనంగా ఉండడంతో మహిళలపై దాడులు జరుతున్నాయని వాపోయారు. జాతుల మధ్య వైరం తగ్గించి శాంతియుతంగా ఉండేలా చూడాలన్నారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ప్రజలు రోడ్లపైకి వచ్చి వీరంగం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మణిపూర్‌లో శాంతియుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశం అనంతరం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్‌లకు ఇన్‌చార్జిలను కమిటీ నియమించింది. చిలకానగర్ డివిజన్ ఇన్‌చార్జిగా సామల నాగరాజు, హబ్సిగూడ డివిజన్ ఇన్‌చార్జిగా ఎండీ. గౌస్, రామంతపూర్ డివిజన్ ఇన్‌చార్జిగా వై వెంకటేశ్వర్లు, ఉప్పల్ డివిజన్ ఇన్‌చార్జిగా భీష్మాచారిలను నియమించింది. పార్టీ అభివృద్ధి కి తోడ్పాటు నందించి పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. సమావేశంలో పార్టీ కార్యదర్శి ఎర్రం శ్రీనివాసులు, డీవైఎఫ్ఐ కిరణ్ కుమార్, మహిళా సంఘం కార్యదర్శి పల్లవి, పద్మ నాగ శేషు, సీఐటీయూ కార్యదర్శి వెంకన్న, పెద్ద స్వామి, పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళులు



నవతెలంగాణ-మేడ్చల్

భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బుధవారం మేడ్చల్ పట్టణంలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతా నికి కట్టుబడి పనిచేసిన నాయకుడని కొనియా డారు. కార్యక్రమంలో మున్సిపాల్టీ బీజేపీ ప్రధా న కార్యదర్శి ప్రేమ్‌దాస్, బీజేవైఎం అధ్యక్షుడు కానుకంటి వంశీ విజయ్,చేవుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, సర్వేశ్వర్ రెడ్డి, రతన్ రాథోడ్, బొజ్జ రాఘవ రెడ్డి, ధాత్రిక లక్ష్మణ్, అవినాష్ చారి, వంశీ రెడ్డి, పురోషత్తం, బాలు, విశ్వజీత్, మహేష్ గౌలికర్, వరుణ్ రెడ్డి, చేతన్ గుప్తా, పద్మాక్షి ఉన్నారు.

జన్యుపరమైన వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

జన్యుపరంగా వచ్చే వాధ్యులతో జాగ్రత్తగా ఉండాలని ఘట్కేసర్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవీ మైపాల్‌గౌడ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని అంకుషాపూర్ ప్రిన్సిటన్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు బుద్వేల్, ఇబ్రహీం పట్నం, మహేంద్రహిల్స్ అండ్ తార్నాకలోని సీసీఎంటీ, బీఐటీఎం, సంయుక్తంగా మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎగ్జిబిషన్‌లోని వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..జన్యు పరంగా వచ్చే వ్యాధులపై అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మేనరికపు వివాహాలు చేసుకోవదని తెలిపారు. మహిళలు ఎక్కువగా పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. జన్యుపరమైన సంబంధాలపై మొబైల్ బస్సులో కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో ఆడ, మగ భేదం లేదని, అందరు సమానమేనని తెలిపారు. విద్యార్థినులు జన్యుపరమైన విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ నాగకల్యాణి, ప్రిన్సిపాల్స్ వెంకటేశ్వర్లు, హేమమాలిని, విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, లక్ష్మి, కృష్ణప్రియా, అధ్యాపకులు వరలక్ష్మి, విద్యార్థినీలు ఉన్నారు.

అర్హులైన వారందరికీ 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి : సీపీఐ



నవతెలంగాణ-ఉప్పల్

అర్హులైన లబ్ధిదారులందరికీ రెండు పడకల ఇండ్లు, గృహలక్ష్మీ పథకం కింద నిధులను మంజూరు చేయాలని సీపీఐ ఉప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలన్నారు. ఉప్పల్ మండలంలో లబ్ధిదారులకు కేటాయించడం లేదని విమర్శించారు. లబ్ధిదారుల ఎంపికకు సర్వే చేయడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇండ్ల కేటాయింపులో అధికార పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. డబుల్ ఇండ్ల సర్వే పారదర్శకంగా ఉండాలని సూచించారు. సర్వే రిపోర్టును బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ ఓబీసీలకు రూ.3లక్షల ఇవ్వాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ మండల కార్యదర్శి పి. రామ్ నారాయణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ ఉప్పల్ మండల కార్యవర్గ సభ్యులు స్వామి దాస్, కృపాకర్, భిక్షపతి, నర్సింగరావు, కుమార్, గిరి బాబు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

- బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ రోడ్ నెం.14, సీ బ్లాక్ లోని గ్రీన్ బెల్ట్ ట్రాన్స్ఫార్మర్ నుంచి సరఫరా అవుతున్న విద్యుత్ ద్వారా స్థానికులకు ప్రతి రోజు సమస్యలు ఎదురవుతున్నాయని, స్థానిక కాలనీ వాసులు వెల్ఫేర్ అధ్య క్షుడు ఊట్ల చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వెంటనే స్పం దించిన చంద్రారెడ్డి ఆల్విన్ కాలని సబ్ స్టేషన్ విద్యుత్ ఏఈ.శరత్ బాబుకు సమస్యను తెలిపారు. అనంతరం ఏఈ.శరత్ బాబు, చంద్రారెడ్డిలు ట్రాన్స్ఫా ర్మర్‌ను పరిశీలించారు. తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్ అధికారి చంద్రారెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు సిబ్బంది, తడకల రాజిరెడ్డి, పి.ధర్మారావు, కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కృష్ణ , నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పర్యటించిన తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మూసాపేట్ డివిజన్ అవంతినగర్ తోట, స్నేహపురి కాలనీలో పలు సమస్యలపై మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ పర్యటించారు. అవంతినగర్ తోటలో డ్రయినేజీ సమస్య, స్నేహపురి కాలనీలో త్రాగు నీరు కలుషితం అవుతుందని స్థానికులు తెలుపగా, అధికారులను పిలిపించి సమస్య వివరించారు. సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో డివిజన్‌లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు దాదాపు పరిష్కరించామని, అక్కడక్కడా ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఎ.ఈ అనురాగ్, వాటర్ వర్క్స్ మేనేజర్ విలియం ప్రకాశ్, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర రావు, సత్యనారాయణ స్వామి, వినోద్ యాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

టెస్టులన్నీ ఒకేచోట

- ఉచిత పరీక్షలు.. 24 గంటల్లో ఫలితాలు..
- 'టీ డయాగ్నోస్టిక్స్'లో ఖరీదైన టెస్టులు ఉచితం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి రోజుల్లో వైద్యం చాలా ఖరీదైంది. ఏ చిన్న అనారోగ్య సమ స్య ఏర్పడినా.. వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇందులో అధిక శాతం పరీక్షలకే అవుతుంది. హెల్త్ డయాగ్నోస్టిక్స్ పేదలకు భార ంగా మారుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమ ంతో ముందుకొచ్చింది. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ పేరిట వైద్య పరీక్షల కేంద్రాలను స్థాపించింది. వీటి ద్వారా ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్నారు. మొదట ఆయా కేంద్రాల్లో 57 రకాల పరీక్షలు చేస్తుండగా.. కొద్ది రోజుల క్రితం పరీక్షల సంఖ్యను 134కు పెంచారు. అలాగే డయాగ్నోస్టిక్ కేంద్రాలను కూడా పెంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కేంద్రాల్లో శాంపుల్స్ సేకరించి నారాయ ణగూడలోని తెలంగాణ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కి పంపిస్తే 24 గంట ల్లో ఫలితాలు వస్తున్నాయి. మొదట కంప్లీట్ బ్లడ్ పిక్చర్, హెచ్బీ 1 ఏసీ, బ్లడ్ గ్రూప్, లిపిడ్ ప్రొఫైల్, డెంగీ, లివర్ ఫంక్షన్ తదితర ఖరీదైన టెస్టులను మాత్రమే చేశారు. కొద్ది రోజుల క్రితం టెస్టుల సంఖ్యను పెంచిన సర్కార్ ఇప్పుడు క్యాన్సర్, టీబీ, ఐజీఎం ఫర్ హైపటైటీస్ ఎ, ఐజీఎం ఫర్ హైపటైటీస్ ఈ, విటమిన్ బి 12, విటమిన్ డి, బోన్ మేరో ఎగ్జామినేషన్, ఫంగల్ కల్చర్, బ్లడ్ యూరిన్ కల్చర్, హిస్టోపెథాలజీ, హ్యూమన్ పాలిలోమ వైరస్ (హెచ్‌పీపీ). టెస్ట్ ఫర్ డ్రగ్ ఓవర్ డోస్, సీడీ 4 కౌంట్, పాప్ స్మియ ర్, చికెన్ గున్యా, డిఫ్తీరియా, రుమటాయిడ్, ఆర్థరైటిస్ తదితర కాస్ట్లీ వైద్య పరీక్షలను కూడా ఈ తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందిస్తున్నారు.

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో పట్ట ణ ఆరోగ్య కేంద్రాలు, శివార్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలు కలిసి మొత్తం 464 కేంద్రాల్లో ఈ తెలంగాణ డయాగ్నోస్టిక్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రయివేటు ల్యాబ్‌ల్లో రూ.వేలు ఖర్చు అయ్యే ఈ పరీక్షలను వైద్య, ఆరోగ్యశాఖ ఉచితంగానే అందిస్తుంది. ఈ తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ల నుంచి సేకరించిన నమూనాలను నారాయణగూడలోని ఐపీఎంను పంపిస్తారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ కేంద్రాలను ఇప్పటి వరకు హైదరా బాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచి ఎక్కువగా రోగులు విని యోగించుకుంటున్నారు. ఈ సెంటర్లలో రెండు రకాల వైద్య పరీ క్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. పాథలాజికల్ కింద రక్త, మూ త్ర పరీక్షలు, ఇమేజింగ్ సర్వీసుల కింద ఎక్స్ రే, యూఎస్‌జీ, ఈసీ జీ, 2డీ ఎకో, మామోగ్రామ్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇంటి పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానకు వెళ్లి న మూనాలు ఇస్తే సరిపోతుంది. పైసా ఖర్చు లేకుండా 24 గంటల్లో నే నివేదికలు అందిస్తారు. ఇటీవల అందుబాటులోకి వచ్చిన కొన్ని పరీక్షలకు ప్రయివేటులో రూ.500 నుంచి రూ.10వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ ల్యాబుల్లో మాత్రం పూర్తిగా ఉచితమే.

జాతీయ స్థాయిలో గుర్తింపు

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న డయాగ్నోస్టిక్ సేవలకు జాతీయ గుర్తింపు లభించింది. నాణ్యమైన వైద్యమే కాకుండా బాధితులు, రోగులకు రోగనిర్ధారణ పరీక్షలు సైతం ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సేవలను ప్రారంభించింది. పరీక్షల నిర్వాహణ, ఫలితాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నందున తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంట్రల్ ల్యాబుక్ మెడికల్ టెస్టింగ్ విభాగంలో నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ కాల్బ్రేషన్ లేబోరేటరీస్ సర్టిఫికెట్ లభించింది.

సేవలను సద్వినియోగించుకోవాలి



ప్రజలు తెలంగాణ డయాగ్నోస్టిక్ సేవలను సద్వినియోగించుకోవాలి. బయటి ల్యాబ్‌ల్లో ఈ పరీక్షలకు రూ.వేలు ఖర్చు అయితే.. ఇక్కడ మాత్రం పూర్తి ఉచితంగా అందుతున్నాయి. 134 రకాల పరీక్షలు చేస్తారు. మరుసటి రోజే ఫలితాలు కూడా వస్తాయి. దూర ప్రాంతాలకు కూడా వెళ్లాల్సిన పని లేదు. ఇంటి పక్కనే ఉన్న పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖా నల్లోనే పరీక్షలు చేస్తారు.

డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డీఎంఅండ్‌హెచ్‌ఓ, మేడ్చల్-మల్కాజిగిరి

2024లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ను అన్ని విధాలుగా మోసం చేస్తున్నారని సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని, 2024లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండే రాజు ఆధ్వర్యంలో పవన్, మల్లేష్, మలింగ, హనుమంతు, సుమారు వందమందికి పైగా కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారన్నారు. ఈ సందర్భ ంగా వారికి బుధవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రా హుల్ గాంధీ, టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి, ఆయా పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో ఎంతోమంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మొహమ్మద్, కాం గ్రెస్ నాయకులు మండవ శివకుమార్, యువ నాయకుడు రాజారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం

- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కరిస్తున్నానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానికులతో కలిసి పాదయాత్ర చేశారు. తమ కాలనీలో రోడ్లు, డ్రయినేజీ తదితర సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వెంటనే అట్టి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బస్తీలో కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే రాజకీయాలకతీతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం



- కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-మల్కాజిగిరి

అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను కార్పొరేటర్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ రమేష్, బిల్ కలెక్టర్ విజయ నిర్మలతో కలిసి వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, సంపత్ రావు, కిషోర్, వాజిత్, నరీఫ్ యూనిస బేగం ఉస్సేన్ పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ గుట్ట పైన మంజీరా వాటర్ ప్రెజర్ రావడం లేదని బోర్ వాటర్ రోడ్డు సమస్య పరిష్కరించాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కార్పొరేటర్ స్పందించి, వెంటనే జలమండలి మేనేజర్ వేణుగోపాల్ నాయుడు, వాటర్ జంక్షన్ భూస్టర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, సంపత్ రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భండారి లేఔట్‌లో రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ 27వ డివిజన్ భండారి లేఔట్ కాలనీలో రోడ్ నెంబర్ 10సి యోగితఎంక్లేవ్ దినేష్ ఆర్కేడ్ దగ్గర మెయిన్ రోడ్డు క్రికెట్ గ్రౌండ్ పక్కన రెడ్డి అవెన్యూ గేట్ దగ్గర ఎస్ఎన్ డీపీ పనుల సమయంలో డ్రైన్ లైన్ మార్చిన ప్యాచ్ వర్క్ చాలా ఇబ్బందిగా ఉందని వర్షాకాలం బస్సులు ప్రజల కార్లు దిగబడుతున్నాయని మేయర్‌కి కమిషనర్‌కి కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, కాలనీ అధ్యక్షులు నర్సింహారెడ్డి తెలియజేశారు. బుధవారం ప్యాచ్ వర్క్ పని యుద్ధప్రాతిపదికిన మొదలు పెట్టారు. ప్యాచ్ వర్క్ పనులు చేపట్టడంతో ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాతినేని లక్ష్మి కాంతారావు, మల్లు వెంకట నర్సింహారెడ్డిగారు, 27వ వార్డ్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, కాలనీ సెక్రటరీ పువ్వాడ విజయ రవీంద్ర బాబు, కాంట్రాక్టర్ కొండమనాయుడు ,మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం మేరకు అభివృద్ధి సంక్షేమం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కేసీఆర్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌లో డబుల్ బెడ్ రూమ్‌ల దరఖాస్తు చేసుకున్న వారికి తనిఖీ కార్యక్రమం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ది పొందేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మాయమాటలు చెప్పే బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏమిచేసిందో బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి చెప్పాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధ్వర్యంలో 13వ రోజు ఎమ్మెల్యే పాదయాత్ర చేపట్టారు. డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అధికారులతో కలిసి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తూ ఎమ్మెల్యే పాదయాత్ర సాగించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫతేనగర్ డివిజన్‌లో 90 శాతం పనులను పూర్తి చేశామని, డివిజన్‌లో నాలా సమస్య ఉందని, దానికోసం మంత్రి కేటీఆర్‌తో చర్చించి ఫతేనగర్ నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు జీరో అకౌంట్లో ప్రతి ఒక్కరికి రూ.15 లక్షల రూపాయలు వేశారా...? తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడూ రూమ్‌ల నిర్మాణంలో మీ వాట ఎంత...? రాష్ట్రంలో భారీ వర్షాలతో అల్ల కల్లోలం అయితే కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందో సమాధానం చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెదద ఎత్తున పాల్గొన్నారు.

ఉద్యోగుల వేతనంపై కౌన్సిల్‌లో పొందుపరచాలని మేయర్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ వేతనాల విషయంపై రాబోయే కౌన్సిల్లో పొందుపరిచి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఉద్యోగులందరూ బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్,సభ్యులు ప్రసాద్,మేకల రమేష్, సంపత్, బాలాచారి, కళావతి, అనసూయ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నేడు కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నేడు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 10.00 గం.లకు సూరారం మెయిన్ రోడ్, బహదూర్ పల్లిలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద తండ్రి కీ.శే. కె.యం. పాండు జయంతి సందర్భంగా కె.యం.పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నూతన భవనం ప్రారంభోత్సవం నిర్వహించబడునని మేయర్ తెలిపారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలు చేపట్టాలి



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీసీ రోడ్డు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందరద్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. డివిజన్ ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు అందే నర్సింహ, రామ కోటేశ్వర్ రావు, మదన్ మోహన్, సత్యనారాయణ, హనుమంత్ రాజు, రామ చంద్ర రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య కోసం 'ఆరోగ్య మహిళా క్లినిక్స్'

- బస్తీ దవాఖానలను దేశానికే రోల్ మాడల్‌గా మార్చాలి
- నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళల సమగ్ర, ఆరోగ్య సంరక్షణ కోసం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఆలోచన మేరకు జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య మహిళా క్లినిక్స్‌ను ప్రారంభించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. కీసర, మల్కాజిగిరి డివిజన్ల జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు, ప్రైమరీ అండ్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ-పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్స్ కోసం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని అంశాలపై కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడు తూ 'ఆరోగ్య మహిళా'తో ప్రాథమిక దశలోనే లక్షణాల ఆధా రంగా వ్యాధులను గుర్తించి, అవసరమైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నదన్నారు. మహిళలు స్క్రీనింగ్ పూర్తి చేసుకుని సమగ్ర ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేయడానికి తోడ్పడు తుందని తెలిపారు. వారానికి సగటు ఓపీ 80-100 నమో దు కావాలని, క్లినిక్స్‌కు వచ్చిన 25 శాతం మంది మహిళ లకు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశి ంచారు. క్షేత్రస్థాయిలో బస్తీ దవాఖానలు ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్యం, ఉచిత పరీక్షలు చేయడమే బస్తీ దవా ఖాన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఇవి బస్తీల సుస్తీ పోగొ ట్టి దోస్తీ దవాఖానలుగా దేశానికే రోల్ మాడల్‌గా మార్చాలని పేర్కొన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం, టీ-డయాగ్నోస్టిక్ కేంద్రాల ద్వారా ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలకి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్స్‌కి ఆదేశాలిచ్చారు. నాన్-కమ్యూనికేబుల్ వ్యా ధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్డియో వాస్కులర్ వ్యాధులు, క్యాన్సర్ శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం జీవనశైలి, జన్యుపరమైన కారణాల వల్ల ఎన్‌సీడీలు సంభవించవచ్చు అనే ప్రధాన విషయాలను ప్రజలకి తెలుపుతూ, వాటిలో కొన్నింటిని జీవనశైలి మార్పుల వల్ల మార్చుకోవచ్చు అని తెలిపారు. మిగతతా వారికి క్రమం తప్పకుండా మందులు సరఫరా చేయాలని తెలిపారు. ఎన్‌సీడీల నిఘా, నివారణ, నియంత్రణపై చర్యకు ఎన్‌సీడీల భారాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వాక్సిన్, మందులు, ఫ్లూయిడ్స్, యాంటీ స్నేక్, యాంటీ రాబీస్ ఇంజెక్షన్ తగు మోతాదులో అందుబాటులో ఉండాలని తెలిపారు.

బూత్ లెవెల్ అధికారులకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-దుండిగల్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం దుండిగల్ మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు బూత్ లెవెల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫారం-6, ఫారం-6ఏ ఫారం-6బి ఫారం-7, ఫారం-8, లపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ రావు, కొంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, మున్సిపల్ మేనేజర్‌లు టి. నరసింహులు, శ్రీనివాస్, బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

డా.సత్యం శ్రీరంగం వివాహ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బాలానగర్/కేపీహెచ్‌బీ



కూకట్‌పల్లి ఎస్ కెఎన్ఆర్ గార్డెన్స్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ఇందుమతి 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ, హాజరై గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, పీసీసీ సభ్యులు కోలన్ హన్మంత్ రెడ్డి, పీసీసీ సభ్యులు హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, పీసీసీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళ్ రావు, ఫిషర్ మెన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, టీపీసీసీ సెక్రటరీ బండారి నవీన్ గౌడ్, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

యుజీడీ లైన్‌ను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాలనీలో జన నివాసాలు పెరిగి డ్రయినేజీ వ్యవస్థ సరిపోకపోవడంతో, నూతన డ్రయినేజీ లైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలో పదహారు లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోతున్న భూగర్భ డ్రయినేజీ లైన్‌ను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగ ఆయన మట్లాడుతు త్వరలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీతో ప్రారంభం చేయించి నిర్మాణ పనులు మొదలు పెడతామని అన్నారు. డ్రయినేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యకమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, రాజిరెడ్డి, వాసుదేవరావు పాల్గొన్నారు.

పన్నుకు ముందు 54శాతం పెరిగిన గార్వేర్ టెక్నికల్ ఫైబర్స్ నికర లాభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతీయ గ్లోబల్ మార్కెట్ కోసం సాంకేతిక వస్త్రాల తయారీలో అగ్రగామిగా ఉన్న గార్వేర్ టెక్నికల్ ఫైబర్స్ లిమిటెడ్, ఈ ఏడాది జూన్ 30వ తేదీతో ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. క్యూ1 ఎఫ్‌వై 23లో రూ.304.5 కోట్లతో పోలిస్తే క్యూ1 ఎఫ్‌వై 24లో నికర అమ్మకాలు 7శాతం పెరిగి రూ.325.7 కోట్లకు పెరిగాయి. క్యూ1 ఎఫ్‌వై 24లో పన్నుకు ముందు లాభం 54శాతం పెరిగి 57.1 కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే కాలంలో రూ.37.1 కోట్లతో పోలిస్తే పన్ను తర్వాత నికర లాభం 52శాతం పెరిగి, ఎఫ్23 సంబంధిత కాలంలో రూ.28.2 కోట్ల నుంచి క్యూ1 ఎఫ్‌వై 24లో రూ.43.కోట్లు ఉంది.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో పనిచేయుచున్న సిబ్బందికి వేతనాలు పెంచుతూ, రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించగలరని కొంపల్లి పురపాలక సంఘ సిబ్బంది చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్, కమిషనర్ కె.శ్రీహరికి వినతి పత్రము అందజేశారు. నవతెలంగాణ-దుండిగల్

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి రిమాండ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో వ్యక్తిని బుధవారం జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. సీఐ.క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి పట్టణ ప్రాంతానికి చెందిన దంగేటి సంజీవ్ కుమార్ గత మూడు నెలల క్రితం కూకట్‌పల్లి ఎల్లమ్మ బండ ప్రాంతంలో ఇంటిని అద్దెకి తీసుకొని నివసిస్తున్నాడు. వృత్తిరీత్యా కారు డ్రైవర్, ఆయన నివసించే ఇంటి కింద మొదటి ఫ్లోర్‌లో నివసించే 13 ఏండ్ల బాలికపై కన్నేసి గత రెండు నెలల క్రితం ఎవరు లేని సమయంలో లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పై పోలీసులు సమగ్ర విచారణ జరిపి ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించి బుధవారం రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అమావాస్య అన్నదానం..

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



అమావాస్య రోజు అన్నదానం చేస్తే పితృదేవతలు సంతోషిస్తారని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ అన్నారు. బుధవారం అల్వాల్ పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అల్వాల్ మండల ఫౌండర్ జనరల్ సెక్రెటరీ పాలకుర్తి నరేష్ కుమార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21వ అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ హజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆర్యవైశ్యులు ఏకతాటిగా ఉండి తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రవీందర్ గుప్త, వెంకటేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

మౌలాలిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరణ

- బీఆర్ఎస్ నాయకులు, స్థానికుల హర్షం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మౌలాలి కమాన్ మార్గంలో ఆర్టీసీ బస్ సర్వీసులు బుధవారం ప్రారంభం కావడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మౌలాలి కమాన్ చౌరస్తా నుంచి గత 10 సంవత్సరాలుగా బస్ సౌకర్యం, సదుపాయం నిలిచిపోయింది. ఇటీవల కమాన్ రోడ్డు విస్తరణ పూర్తి కావడంతో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సూచనతో బుధవారం ఆర్టీసీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో బస్ రాకపోకలు ప్రారంభమైనాయి. ఆర్టీసీ బస్ రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి బస్ డ్రైవర్, కండక్టర్‌లను పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమీనుద్దీన్, సత్తయ్య, భాగ్యనంద్ రావు, ఇబ్రహీం, సాదిక్, నర్సింగ్ రావు, జోగు శ్రీనివాస్, గౌలికర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ మాజీ అధ్యక్షుడు శ్యామ్ గుప్తా



నవతెలంగాణ-చైతన్యపురి

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యాం గుప్తా అన్నారు. బుధవారం ఎన్టీఆర్ నగర్‌లోని దర్గా వద్ద శ్యామ్ గుప్తా ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పేరును ఓటర్ లిస్ట్‌లో ఉందో లేదో సరి చూసుకోవాలి అన్నారు. 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటు నమోదుకు అర్హులని తెలిపారు. అడ్రస్, చిరునామా , పేరులో తప్పు ఒపులను సరిచేసుకునేందుకు అవకాశం లభించింది అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రఫీక్ బాబా, శంకర్ మహరాజ్, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు, ట్రోఫీలు అందజేత



నవతెలంగాణ-బంజారాహిల్స్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎర్ర మంజిల్ గ్రౌండ్ రామకృష్ణ నగర్ యువకులు సతీష్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్లో 10 టీంలు పాల్గొనగా విజేతలైన డీవీకే(దేవరకొండ బస్తి)విన్నర్ టీం కు 5 వేల రూపాయల నగదు అలాగే రన్నర్ అప్ టీం కు 2 వేల రూపాయల నగదు తో పాటు పీ.జేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రోఫీలనూ (ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్) పి.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

పోలీస్ అకాడమీలో నాలా రీమోడలింగ్ పనులను చేపట్టాలి



కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో నాలా రీమోడలింగ్ పనులను చేపట్టాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ జియా ఉద్దీన్, ఎస్.ఆర్.డీ.పీ.సీ ఈ దేవానంద్, అకాడమీ అడిషనల్ డీసీపీ అమిత్‌గార్గ్‌తో కలిసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పనులను పరిశీలించారు. ఉర్సు చెరువు నుండి శివరాం పల్లి మీదుగా మీరాలం చెరువు వరకు గల నాలా పోలీస్ అకాడమీ ఆవరణలో నుండి వెళుతున్న నేపథ్యంలో నాలా రీమోడలింగ్ పనులు చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాలా పోలీస్ అకాడమీ నుండి వెళుతున్నందున అకాడమీ అధికారుల సూచన మేరకు నాలాను రీమోడలింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో నాలా అభివద్ధి కోసం ఎస్.ఎన్.డీ.పీ ద్వారా 35 పనులు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లీకా సర్జికల్ మైక్రోస్కోప్ పరికరంతో అత్యాధునిక కంటి చికిత్సలు



లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఎం.జగన్నాథ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో సమస్యలను పరిష్కారించుకొవచ్చని లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఎం.జగన్నాథ్ అన్నారు. కంటి సమస్యల గుర్తింపు, శస్త్ర చికిత్సల్లో దాదాపు రూ.45 లక్షల విలువ చేసే ఆత్యాధునిక లీకా సర్జికల్ మైక్రోస్కోపు పరికరాన్ని గగన్ మహల్ ప్రాంతంలోని సాధూరాం కంటి ఆస్పత్రి వారికి లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా వారిచే బహుకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జగన్నాథ్ లీకా సర్జికల్ మైక్రోస్కోప్ పరికరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఎల్ఐసీ నిర్వహిస్తున్న సేవా కార్యకమాలను, సాధించిన ప్రగతి, ఎల్ఐసీ వారి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ద్వారా చేపట్టి దిగ్విజయంగా ముందుకు సాగుతున్న పలు రకాల సేవా కార్యక్రమాలను వివరంగా తెలిపారు. ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్.కే.శ్యాం సుందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన చాప కింద నీరులా విస్తరిస్తున్న ఎల్ఐసీ నేడు తిరుగు లేని శక్తిగా అవతరించి తన ఉనికిని నిలుపుకుందన్నారు. సాధూరాం కంటి ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ వెంకటాచలం మాట్లాడుతూ నేడు అభివద్ధి చెందుతున్న టెక్నాలజీని ఉపయోగించడంలో చాల మంది కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపోతూ కంటి సమస్యలను కొనితెచ్చుకుంటున్నారని తెలిపారు. "సర్వేంద్రియానం నయనం ప్రధానం" అనే నానుడిలో మన శరీరంలోని ఇంద్రియాలన్నింటి లోకెల్లా కండ్లు చాలా ప్రధానమైనవని తెలిపారు. కంటి చూపు మెరుగ్గా ఉన్నప్పుడే మనం ఈ ప్రపంచాన్ని చూడగలుగుతామని తెలిపారు. ఈ రోజుల్లో చాలా మందికి కంప్యూటర్ స్క్రీన్‌లు చూడటమే ప్రపంచం అయిపోయిందని, పెరిగిన 'స్క్రీన్ టీమ్' కంటి ఆరోగ్యాన్ని చాలా ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేస్తుందని హెచ్చరించారు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, సెల్ ఫోన్‌లను విపరీతంగా ఉపయోగించడం వల్ల కంటి చూపు సమస్యలు వస్తాయని, ఈ అలవాటు కండ్లపై భారాన్ని కలిగించి అస్పష్టమైన దష్టికి దారి తీస్తుందని, ఫలితంగా కంటి సమస్యలు వచ్చినపుడు ఏకాగ్రత లోపించడం వల్ల ఏ పనిపై దష్టి కేంద్రీకరించలేరని తెలిపారు. ఇక కంటి సమస్యలు శరీరంలో ఇతర అవయవాలపై ఒత్తిడి పెంచుతుందని, దీంతో తీవ్రమైన తలనొప్పి, మెడ, వీపు అలాగే భుజాల నొప్పిని కూడా కలిగిస్తుందని, దీంతో మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి గురవుతారని తెలిపారు. కండ్లను కాపాడుకోవడం ఎంతో ప్రధానమని తెలిపారు. ఇక ఎల్ఐసీ వారి నుంచి బహుకరింపబడిన లీకా సర్జికల్ మైక్రోస్కోపు పరికరం పనితీరును క్లుప్తంగా వివరించారు. ఈ పరికరం ద్వారా అత్యంత సున్నితమైన శస్త్ర చికిత్సలను సునాయసంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఈ పరికరం పని తీరును పవర్ ప్రజేంటేషన్ ద్వారా వివరింగా తెలియ చెప్పారు. ఇక లీకా సర్జికల్ మైక్రోస్కోప్ పరికరం ఏర్పాటుతో ప్రజలకు మరింత నాణ్యత, సౌకర్యవంతమైన, కంటి చికిత్సలను చేసే అవకాశం సాధూరాం ఆస్పత్రికి రావడం ఎంతో సంతోష కరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ హైదరాబాద్ డివిజినల్ మేనేజర్ రజత్ బిస్వాస్, లైన్స్ క్లబ్ సౌత్ సెంట్రల్ జోన్ కార్పొరేట్ కమ్యూనికేషన్ రీజనల్ మేనేజర్ జి.మధుసూధన్, సాధూరాం ఆస్పత్రి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల నూతన భవనం ప్రారంభం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ కే.యం.పాండు జయంతి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని సూరారం మెయిన్ రోడ్డు, బహదూర్ పల్లిలో కే.యం.పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయాన్ని గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కే.యం. పాండు తనయు డు, కేపీ వివేకానంద్ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



అణగారిన వర్గాలు, వెనుకబడిన వర్గాలు ఏకమైతే రాజ్యాధికారం తప్పకుండ వస్తుందని తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుడా.పుంజ్యాల వినయ్ కుమార్ అన్నారు. తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కొత్త పేట బీజేఆర్ భవన్ లో నిర్వహించిన దళిత సంఘీభావ సభ కు వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గంపెడు మంది ఉన్న వెనకబడిన వర్గాలను,అణగారిన వర్గాలను రాజ్యంకు దూరం చేసి గుప్పెడు ఉన్న కులాలు పాలకులుగా ఆధిపత్యం చెలాయిస్తున్నారని తెలిపారు. నవతెలంగాణ-చైతన్యపురి

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.NO. 3 OF 2019

Between:-
Nellutla Chandramouli ...Plaintiff
AND
Samuel Niranjan Kumar & Others ...Defendants

To,
D1) Samuel Niranjan Kumar S/o Ilaiah, Aged: 58 years, Occu: Business,
D2) G. Joseph S/o Samuel Niranjan Kumar, Aged: 27 years, Occu: Fashion Designer Trainee,
D3) G. David S/o Samuel Niranjan Kumar, Aged: 26 years, Occu: B.Sc Nursing Student, Nilofer Children's Hospital, All are presently residing at H.No. 10-1-690/1, Ashiwini Colony, Beside: Kasturi Bai Gandhi College, West Maredpally, Secunderabad, Hyderabad. ...Defendants No.1 to 3

NOTICE

Take Notice that the above matter in Original Suit is stands posted on Dated: 29-08-2023 for your Appearance before the said court, you are hereby directed to appear personally or through an Advocate before the Hon'Ble Court on Dated: 29-08-2023 at 10.30 AM to Reply the Same, Otherwise the Matter will be decided in your Absence.

(By order of the Hon'Ble Court)
MANGINAPALLY SADASIVUDU
B.Sc., LL.M.,(Comml.Laws),P.G.D.P.M. & I.R.,
ADIKE VIJAY KUMAR
M.A., LL.M., P.G.D.P.M. & I.R.,
MANGINAPALLY SIVAABHISHEK
MOHAMMED AFZAL
ADVOCATES
Sivaa's Law Chambers
H.No.1-7-1413,Near Ekashila park, Eialasamudram, Hanamkonda, Warangal Cell: 9848207338.

PUBLIC NOTICE

This is to inform the general public that **Bank of Baroda Gachibowli branch** intends to accept the undermentioned property standing in the name of **M/s DSR-SR PRIME SPACES LLP, Flat No. 1901, 18th floor, Block C, in the Project "THE WORLD AT JUBILEE HILLS", Jubillee Hills, Shaikpet Village, Hyderabad, Telangana - 500032** as a security for a loan/credit facility requested by one of its customers.

In case anyone has got any right/title/interest/ claims over the undermentioned property, they are advised to approach the bank within 7 days along with necessary proof to substantiate their claim.

If no response is received within 7 days, it is presumed that the property is free of any charge/claim/encumbrance and bank shall proceed with the mortgage.

DETAILS OF PROPERTY: (Along with Survey No./extent/boundary)

Residential Flat bearing Flat No 1901, 18th Floor, Block C, admeasuring super built up area of 12440 Sq. ft in the Project "The World At Jubilee Hills", Jubilee Hills, Shaikpet Village, Hyderabad, Telangane-500081.

Branch Details/Contact No: Bank of Baroda, Gachibowli Branch, No. 60/A & 61/A, Housing Board Colony, KSR Complex, Near DLF Road, Ground Floor, Hyderabad - 500032. Phone: 040-29554357, 8367788536. E-mail: vjgach@bankofbaroda.com / Web: www.bankofbaroda.com

C. Rama Kumari, Advocate
H.No. 1-4-879/72, Flat No. 202, in Second Floor (Middle) in "UDAYA ISLAND B-BLOCK, SBI Officers Colony, Bakaram, Hyderabad - 80, **Ph.No.: 040-35579108, Cell: 9948337388.**

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT : HAYATHNAGAR
O.S.NO.600 OF 2023

Between:
1. Kotha Anuradha W/o.late Kotha Krishna Aged about 38 years Occ: House wife
2. Kotha Aishwarya D/o.late Kotha Krishna Aged about 18 years, Occ: Student
3. Kotha Rohith Goud S/o.late Kotha Krishna Aged about 14 years, Occ: Student being minor Rep. by his mother and natural guardian Kotha Anuradha i.e., the plaintiff No.1, All are R/o.H.No.2-74, Bandaraviryala Village Previously Hayathnagar, Presently Abdullapurmet(M) R.R.District. ....Plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet, Ranga Reddy Distirict & others .....Defendants

To, All Concerned

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Kotha Krishna S/o.Kotha Bala Mahesh @ Bala Mallesh who died on 09-02-2023. The above suit is posted on **21-08-2023**. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10:30 A.M. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

M/s.G.SHANKARAIAH
B.RAGHAVENDER
S.VIVEKVARDHAN
SIRESHA
ADVOCATES
Flat No.209, Larven Complex, Chaitanyapuri, Dilsukhnagar,Hyd
Councel of Plaintiffs

PUBLIC NOTICE

It is hereby informed to General Public that we **Mr. EARLA SRINIVAS & Smt.E.S. MANJULA,** Reptd. by their AGPA Holder **Sri K. KOMRAIAH,** S/o. Mr. K. Narsaiah, are selling Demolished **Residential House No.45-280/1A (PTI No.1171006651)** (Old H.No. 45-281/105 & 45-216/105/B) on Plot No. 105/B (Part), in Survey No.529/3, admeasuring 144.00 Sq. Yds. or 120.38 Sq.mtrs., situated at UPPERGUDA, Under GHMC, Malkajgiri Circle, Medchal-Malkajgiri District, to **M/s.J.K. ASSOCIATES (PAN No. AAPFJ6617F)**, for a valid sale consideration and we are the absolute owners and peaceful possessors in respect of above said property.

If anybody having any objections in respect of above sale transaction they can approach us within 7 (SEVEN) days from the date of this publication along with all original documents, failing which the sale transaction will be completed. No claim will be entertained.

Sri EARLA SRINIVAS
Smt. E.S. MANJULA Reptd. by AGPA Holder Sri K. KOMRAIAH
R/o.H.No.17-815, Indira Nehru Nagar, Malkajgiri, Hyderabad-500047, Ph.No.97007 60120 Telangana.

THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE, AT :: HAYATNAGAR
O.S. No. 364 OF 2019

Between:
Sri. P. Gangadhar Goud ... Plaintiff
AND
Sri. V. Subba Reddy and another .. Defendants

To
1. Sri. V. Subba Reddy, S/o. V. Ramana Reddy, R/o. H. No. 4-130, Durga Nagar, Dilsukhnagar, Hyderabad (Defendant No. 1). 2. Sri. K. Prabhakar Reddy, S/o. K. Narsimha Reddy, R/o. H. No. 3-4-612/1, Narayanaguda, Hyderabad (Defendant No. 2).

NOTICE

Take notice that the Plaintiff herein filed the above suit i.e., O.S. No. 364/2019 against you praying the Hon'ble Court for Declaration of Title, Cancellation of Agreement of Sale cum G.P.A. dated 18.05.2007 bearing document no. 4957/2007 and Perpetual Injunction. The case is posted to 04.09.2023 for your appearance. You are required to attend the Hon'ble Court on the said date at 10.30 a.m., failing-which, the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
A. SANJAY
ADVOCATES
"SIRI HARSHITH CASTLE, Plot No. 324, Road No. 1, Aditya Nagar Colony, Gurramguda, Hyderabad, Cell No. 99660 88568

NOTICE

IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-I ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
M V O P NO: 143 of 2023

Between:
Mast .Mohammed Nadeem and Others ....Petitioner
AND
Shameem Sultana ....Respondents

To,
1.Shameem Sultana S/o Mohd Giasuddin, Age: Major Occupation: Business, R/o : 41-124/2, Chandabagh mmoulali, Medchel-Malkajgiri Dt. TS-500040
3.Boddupally Ramulu S/o B mallaiah, Aged: 39 years, Occ: Driver of the crime vehicle, R/o. Kalvapally, Gurrampode, Gurrampode, Nalgonda dt., Telangana State.508256

Please take notice that the above named Petitioner filed a MV OP for Compensation against you and the said case stands posted to 5-10-2023 for your appearance.

Therefore you are hereby directed to appear before The HON'BLE I ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, SECUNDERABAD on dated: **5-10-2023 at 10.30 AM** either in person or through an Advocate failing which the matter will be decided Exparty .

(By the Order of the Court)
M/S. CH T V L NARASIMHA REDDY
SATHISH KUMAR
Advocates
32-77/16, S R Nagar, S R -353, Malkajgiri, Secunderabad -5000 56
COUNSEL FOR THE PETITIONER

IN THE COURT OF THE HON-BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD.
I.A.NO. 1658 OF 2022 IN O.S.NO. 4999 of 2022

BETWEEN:
Smt. Sultana Begum, W/o Md. Iqbal, D/o Late Shaik Mahaboob, All, Age: 48 Years, Occ; House Hold, R/o H. No. 16-151/1, Rodamestei Nagar, Gajularamaram Road, Quthbullapur, Medchal- Malkajgiri District .....PETITIONER/PLAINTIFF
AND
Shaik Sadiq Ali AND OTHERS ...RESPONDENTS/DEFENDANTS

TO
2. Shaik, Chand Pasha, S/0 Late Shaik Mahaboob Ali, Age:59 years, Occ; Business, Cell No. 9866909042.
4. Shaik Saleem Pasha, S/o Late Shaik Mahaboob Ali, Age: 54 years, Occ; Business, Cell No. 9346316260, All are R/o SRT 619, MCH No. 7-2-874, Sanath Nagar, Hyd-18.

Please take notice that the above I.A. is filed in the above suit against you and the same is posted on **18-08-2023** for your appearance. You are therefore directed to appear before this Hon'ble court on the above said date at 10-30 A.M. either in person or through an Advocate, failing which the matter will be heard and decided ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/S. S. KAMALAKAR & CO
S. KAMALAKAR
B. SHEKAR
SYED WAHEED ALI
P.DAYAKAR
ADVOCATES
Plot No. 37, Beside HDFC Bank, Green Park Suchitra, Suchitra, Hyd-67. Cell No: 9948664234

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE CUM II ADDL. METROPOLITAN MAGISTRATE : RANGA REDDY DISTRICT COURTS:: AT LB NAGAR
OS NO. 1047/2022

Between:
State Bank of India SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager .... Plaintiff
And
M/s Thyagaraju Enterprises and another ...... Defendants

To
1. M/s Thyagaraju Enterprises, Rep. By its Prop.A Thyagaraju 8-12-97/V2, Hanuma nagar,Road no.5, Meerpet,Saroornagar-500097
2. Mr A Thyagaraju S/o Mr.A. Narsimha 8-12-97/V2, Hanumanagar,Road no.5 Meerpet,Saroornagr-500097

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 5,92,793-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 18-09-2023at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
D.K. LAKSHMI KUMARI,
Advocate
Flat no.304, Manikanta Paradise Apart. Dwarakanagar, Phase-II Uppal, Hyderabad, Pin Code- 500 039 Cell No. 99488 68080 Counsel for the Plaintiff

---

NOTICE

IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-I ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
M V O P NO: 143 of 2023

Between:
Mast .Mohammed Nadeem and Others ....Petitioner
AND
Shameem Sultana ....Respondents

To,
1.Shameem Sultana S/o Mohd Giasuddin, Age: Major Occupation: Business, R/o : 41-124/2, Chandabagh mmoulali, Medchel-Malkajgiri Dt. TS-500040
3.Boddupally Ramulu S/o B mallaiah, Aged: 39 years, Occ: Driver of the crime vehicle, R/o. Kalvapally, Gurrampode, Gurrampode, Nalgonda dt., Telangana State.508256

Please take notice that the above named Petitioner filed a MV OP for Compensation against you and the said case stands posted to 5-10-2023 for your appearance.

Therefore you are hereby directed to appear before The HON'BLE I ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, SECUNDERABAD on dated: **5-10-2023 at 10.30 AM** either in person or through an Advocate failing which the matter will be decided Exparty .

(By the Order of the Court)
M/S. CH T V L NARASIMHA REDDY
SATHISH KUMAR
Advocates
32-77/16, S R Nagar, S R -353, Malkajgiri, Secunderabad -5000 56
COUNSEL FOR THE PETITIONER

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- III ADDL. METROPOLITIAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT:MALKAJGIRI.
O.S. No. 519 of 2023

Between:
1. Jakkula Sunitha, W/o. Late. Mark, Aged about 45 years, Occupation: Housewife,
2. Jakkula Amrutha, D/o. Late. Mark, Aged about 13 years, Occupation: Minor, Rep. by her natural mother Smt. Jakkula Sunitha,
3. Jakkula Abhilash, S/o. Late. Mark, Aged about 12 years, Occupation: Minor, Rep. by her natural mother Smt. Jakkula Sunitha,
4. Jakkula Abhinav, S/o. Late. Mark, Aged about 11 years, Occupation: Minor, Rep. by her natural mother Smt. Jakkula Sunitha,
All are R/o.H.No.10-292, Chandrapuri Colony, Balaji Nagar, Jawaharnagar, Kapra Mandal, Medchal-Malkajgiri District. ....Plaintiffs
AND
1. The Tahsildar, Kapra Revenue Mandal, Medchal-Malkajgiri District
2. All Concerned .....Defendants

To.
All CONCERNED (D2)

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs No.1 to 4 as the legal heirs of the Late. Jakkula Mark who died on 04.03.2022. The matter is posted to 22.08.2023 for appearance. If any persons having any sort of right, objection or claim may appear before the Hon'ble court on **22.08.2023 at 10.30 am.** Failing which the matter will heard and decided on merits on your absence.

//BY ORDER OF THE COURT//
B.POOJITHA
Advocate
H.No.2-2-1109/BK/MIG-109, Nandanavanam Colony, Bathukamma Kunta, Bagh Amberpet, Amberpet, Hyderabad-13. Cell: 9392760074.

PUBLIC NOTICE

The General public is hereby informed that our client M/s.Shriram Finance Limited, Chikkadpally Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Sri Perakam Shreedhar, S/o. Krishna Murthy, Aged about 59 years, Occupstion: Business, R/o.Flat No.302, Neha Apartment, Plot No.13 and 14, Padmaja Avenue, old Bownapally, Secunderabad,** has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDULE OF PROPERTY

All that Flat No.104 bearing Door No.06-105/1/83 & 84/104, in First Floor in the building named as "OM SAI KUTEER", having a plinth area of 1150.0 square feet, including commom areas and car parking, together with undivided share of land 40.0 square yards (out of total admesuring 844 square yards or 705.58 square meters), on property bearing Plot No.83 (area 400 square yards) and Plot No.84 (area 444 square yards), in Survey No.147,covered under Block No.6,Situated at Gayatri Nagar, Near Godhavari Homes, Jeddimetla Villege,Quthbullapur Mandal & GHMC Circle, Ranga Reddy District and bounded by: **Nort** : Open to Sky, **South**: open Duct, **East** : Corridor, **West** : Open to Sky, as security for the loan availed by him. If anyperson or persons having any claim or intrrest in the above property may approch the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transacation.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile:No.9963874156

IN THE COURT OF THE HON BLE IInd ADDL DISTRICT JUDGE AT: SANGAREDDY
I.A. No. OF 2023 IN MV OP No 100 OF 2018

BETWEEN:
Gali Manemma ....Petitioner/Claimant
AND
MD.Hussain Ali and others ....Respondents/Respondents

To
Sanajay singh Rathode S/o Hanuman Singh Rathode, Age: Major, Occ: Owner of Container Lorry Bearing No.HR-38-M-9152, R/o Plot No.13, Sri Sai Enclave, Old Bownipally Secunderabad.

Take notice that the above named Claimant filed the claim petition U/S 166 of M.V.Act against you in O.P.No 100/2018 on the file of the HON'BLE II nd ADDLE DIST JUDGE AT SANGAREDDY for granting compensation, the said case is posted to 21-08-2023 at 10-30 a.m for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
J. SRIKANTH
Advocate,
Vignan Colony, Road Sangareddy Chourasta, Cell: 9989432171.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE MAHESHWARAM AT RANGA REDDY DISTRICT
O.S. NO. 174 OF 2022

Between :-
Smt Thalluri Venkata Ramakrishna Kumari ..PLAINTIFF
AND
Veerannagari Prasanna and others ...DEFENDANTS

To,
1. Madhusudhan Reddy S/ o. Late P.Ranga Reddy aged: 64 years, Occupation: Business, R/o. H.No. 15-105, Road No.5, Kamalanagar Colony, Dilsukhnagar, Hyderabad.
2. M/s. Dhatri Constructions Pvt. Ltd Represented by its Managing Director, Sri M Manjunatha Reddy S/o. M Hanumantha Reddy aged: 55 years, Occupation: Business, having its Registered Office at #76, Gaffar Khan Colony, Road No.10, Banjara Hills, Hyderabad-500034.

PUBLIC NOTICE

Please take notice that the above captioned suit is filed seeking a relief of Declaration to declare the Sale Deed dated 02.07.2016 bearing document 3847 of 2016 as null and void and consequential relief of Perpetual Injunction and the said O.S. stands posted to **24.08.2023** for your appearance before the Hon'ble Junior Civil Judge, Maheshwaram at Ranga Reddy District. Kindly note that in the event of your non-appearance on the said next date of hearing, the matter will be proceeded with ex-parte.

(By order of the Hon'ble junior Civil Judge)
MURTHY MAAN
Advocate
3-6-369/A/18, SVSKL Mansion, Himayath Nagar, Street No. 1 Hyderabad-29

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. No. 4312 of 2021

BETWEEN:
Syed Sirajuddin Ahmed S/o. Dr. Syed Ali Zaheer & others ......PLAINTIFFS
AND
D. Umameshwara Rao S/o.Late D. Subbarayudu & others ......DEFENDANTS

To
Dr. V. Vijaya Lakshmi
W/o. Dr. D. Vijay Kumar, R/o. H.No.2-1-332/B, O.U. Road, Nallakunta, Hyderabad-44. (Defendant No.5)

Take notice that the plaintiffs herein filed the above suit against the defendants herein, in which you are the defendant No.5. Several times summons were send to you through court, but you are avoiding to receive the same.

That the above suit is posted on 29-08-2023 for your appearance. Hence appear before the Hon'ble Court on **29-08-2023 at 10.30 am.** sharp personally or through counsel, failing which matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
VIKHAR AHMED,
Advocate
16-2-138/2/A/1, Afreen Residency, Akbar Bagh, Malakpet, Hyderabad-36, T.S. Cell: 98496 925071

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT HYDERABAD:
OS NO.3136/2020

Between:
State Bank of India Retail Assets Central Processing Centre-I,SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager .....Plaintiff
And
Mr. Gonuguntla Sri Krishna ....Defendant

To
Mr. Gonuguntla Sri Krishna S/o Sri G.Venkateswarlu R/o H.No.2-22-158/3, Sundaram Residency, Jayanagar, KPHB, Hyderabad-72.

Please take notice that the above named plaintiff instituted the above suit against you for recovery of Rs 3,47,989-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 15-09-2023at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304, Manikanta Paradise Apart. Dwarakanagar, Phase-II Uppal, Hyderabad, Pin Code- 500 039 Cell No. 99488 68080 Counsel for the Plaintiff

---

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. NO. 3796 OF 2023

BETWEEN:-
1) N. Hemalatha, W/o. Late N. Mohan Rao, Aged about 76 Years, R/o. 1-9-328, 3F3 Sai Poorna Residency, Vidyanagar, Hyderabad-500044.
2) K. Udaya Sri, W/o. Madan Mohan, D/o. Late N. Mohan Rao, Aged about 61 Years, Occ: Advocate, R/o. 1-9-328, 3F2 Sai Poorna Residency, Vidyanagar, Hyderabad-500044.
3) Ramaprabha, W/o. N. Rama Mohan, D/o. Late N. Mohan Rao, Aged about 54 Years, R/o. 171 La Questa Drive, Danville, CA-USA-94526.
4) K. Sreedhar, S/o. Late N. Mohan Rao, Aged about 54 Years, R/o. 1-9-328, 3F3 Sai Poorna Residency, Vidyanagar, Hyderabad-500044.
5) K. Usha Sri, W/o. S. Griridhar Murthy, D/o. Late N. Mohan Rao, Aged about 54 Years, R/o. Bernard Street, Apartment 1, Denton-IX-76201. ...Plaintiff Nos. 1 to 5
AND
1) The Tahsildar Officer, Musheerabad
2) All Concerned ...Defendant Nos. 1 & 2

Whereas the Plaintiffs above named field the case against the Defendants herein under to declare the Plaintiffs as the Legal Heir of the Late N. MOHAN RAO, S/o. Late N. RAMANAIAH, who died intestate on 14/12/2008 at H. No. 1-9-328, 3F3, Sai Poorna Residency, Vidya Nagar, Hyderabad., and the same was posted to 06/09/2023. The "ALL CONCERN" are therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s. N. PRABHAT,
Advocates & Associates,
O/o. Flat No. 203, 2nd Floor, D. No 1-424 to 426, Sai Plaza, Union Bank of India Building, Mettuguda, Secunderabad – 500017. Cell No. 9885041402. Counsel for the PLAINTIFFS

IN THE COURT OF HON'BLE IInd, ADDL, SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST AT : MALKAJGIRI
O.S.NO.2074/2022

Between:
Yempati Shiva Kumar ....Plaintiff
AND
V.Sudarshan Reddy and Another ....Defendants

To.
Panchineelam Trivikrama Rao, S/o P. Shanmukha Rao, Aged 69 years, Occ: Retd. Govt. Servant, R/o H:No.1-7-510/2/1/B, Hari Nagar, Hyderabad - 500048.

Take notice that the Plaintiff filed the above suit for suit filed for declaration to declare that the Regd. Sale deed as null and viod and not binding on the Plaintiff and for perpectul injunction aginst the Defendants and you are hereby called upon to appear before the above court on **31.08.2023 at 10:30 A.M.** either in person or through an authorized Advocate and answer the claim of the petitioner,failling which the matter will be decided as per material availble on record

//BY ORDER //
B.THIRMAL REDDY
A.THEJA
ADVOCATES
16-2-741/C/8/1/F, 2nd Floor maroju Chambers, Malakpet, Hyd-36, A.P. Mobile:9246529363

PUBLIC NOTICE

The General Public are here by informed that, my client, **Sri. Marri Narasimha Reddy S/o. Mallareddy, R/o Batuvari Bavi Village, Puttapaka post, Narayanapuram Mandal, Nalgonda District.**, that on 28.07.2023 My client Lost his original Registered documents vide Doc. No.6675 of 2000, dt: 26.08.2000 while he went out for Xerox copies pertaining to open Plot No.25, admeasuring 120 Sq.yards, or 100.Sq.Mtrs in New Sy.No.58/1/K (Sy.No.58 part Old) in ward No.8, Block No.7, situated at Anupama Nagar, Karmanghat Village, Saroornagar Mandal, Ranag Reddy District, having purchased the same from Smt. E. Kavitha W/o. E.Venkatesham, He put all possible efforts and to trace out the above said missing document, but all his efforts went in vain.

It is hereby requested if any person found the above said Document may please handed over if at L.B.Nagar police station or my client or to the undersigned

B. HARISUGHANDH REDDY
ADVOCATE
Plot No.66/2, Shiva Ganga Colony, L.B.Nagar, Hyderabad-500074 Cell No.9704547777

FORM No.2 SUMMONS FOR SETTLEMENTS OF ISSUES (Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
O.S. No. 511 OF 2023

Between :
1. Perla Srinivas, S/o. Late Sri Perla Pandari, aged about 61 years, Occ: Business, R/o. H.No.1-5-395, Bakaram, Musheerabad,Hyderabad-500 020,
2. Smt. Waddepalli Indrani, D/o. Late Sri Perla Pandari, W/o. Sri Waddepalli Premdas, aged about 57 years, Occ: Housewife, R/o. H.No.4-53/14/2, Road No.6, Near Water Tank, East Gandhi Nagar, Nagaram, Medchal Malkajgiri District – 500 083.
3. Smt. Perla Rama Sudha, W/o. Late Sri Thirumala Rao, aged about 50 years, Occ: Housewife, R/o. H.No.1-5-395/5/A, Bakaram, Musheerabad,Hyderabad-500 020,
4. Perla Venkata Ravi Teja, S/o. Late Sri Thirumala Rao, aged about 30 years, Occ: Private Service, R/o. H.No.2-20-30/A, New Ram Nagar, Chilkanagar, Uppal, Medchal Malkajgiri District-500 039.
5. Ms. Perla Sree Lekha, D/o. Late Sri Thirumala Rao, aged about 28 years, Occ: Private Service, R/o. H.No.1-5-395/5/A, Bakaram, Musheerabad, Hyderabad-500020. ... Plaintiffs
AND
The Tahsildar, Keesara Mandal, Medchal Malkajgiri District and all concerned. ... Defendants

To
All Concerned

Whereas the Plaintiffs above named have instituted a suit for Declaration to declare them as LRs of deceased Smt. Perla Laxmi Bai and to succeed her estate, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the **31th day of August, 2023, at 10-30 a.m**. to answer the claim.

Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence on merits.

//BY ORDER OF THE COURT//
V. SRIHARI, M.Com., LL.B.,
A. SUDHAKAR, B.Sc. LL.B.,
ADVOCATES,
No.12-13-829/4, St. No.1, Lane 2, Kimtee Colony, Tarnaka, Secunderabad-17. Ph: 99480 98635
ADVOCATE FOR PLAINTIFFS

ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు



నవతెలంగాణ-మెహిదీపట్నం

ఖైరతాబాద్ జోన్ పరిధిలోని సర్కిల్ 13లో ఫుట్ పాత్ ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. టోలిచౌకి చౌరస్తా నుంచి ఓవైసీ కమ్యూనిటీ హాల్ వరకు ఫుట్ పాత్ పై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసు బందోబస్తు మధ్యన కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ విజయశ్రీ, సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్, వార్డు టౌన్ ప్లానింగ్ అధికారి భరత్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

'సర్వాయి పాపన్న స్ఫూర్తితో కుల అహంకారులను ఎదుర్కోవాలి'



నవతెలంగాణ-ముషీరాబాద్

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వంటి కుల అహంకారంతో మిర్రవీగుతున్న దుర్మార్గులను సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో ఎదుర్కోవాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దళిత బహుజ నులను కులాల పేరుతో అవమానిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ముఠ గోపాల్, బీసీ కమిషన్ సభ్యులు కిషోర్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, కన్వీనర్ ఐలీ వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, ఎం వి రమణ, పాల్గొన్నారు.

మనబస్తీ-మనబడిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలోనే మనబస్తీ-మనబడి కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం కేశవ్ మెమోరియల్ ఉన్నత పాఠశాల మీటింగ్ హాల్‌లో మనబస్తీ-మనబడిలో భాగంగా జరుగుతున్న పనుల పురోగతిపై ఆయన సమీక్షా నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా కలెక్టర్ ఇంజనీరింగ్ సిబ్బంది, ఈఈలు, డిప్యూటీ ఈఈలు, సహాయ ఇంజినీర్లు ప్రతి ఒక్కరితో మాట్లాడి ప్రస్తుత పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలను సందర్శించినప్పుడు కొన్ని పాఠశాలలో పనులు పూర్తి కాలేదని, మరికొన్నింటిలో పూర్తి చేసి ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన మనబస్తీ-మనబడికి సంబంధించి జరుగుతున్న పనులను సత్వరమే పూర్తి చేయాలనీ, ఇందుకు కావాల్సిన నిధులకు ఎలాంటి కొరత లేదన్నారు. పనులు జరిగిన వెంటనే చెల్లింపులు జరుగుతున్నాయని, ఇప్పటికే 80శాతం చెల్లింపులు చేశామన్నారు. చాలా పాఠశాలలలో సివిల్ పనులు పూర్తయి రంగులు వేయటానికి సిద్ధంగా ఉన్నాయని, వాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలన్నారు. మొక్కలను దారికిరువైపులా పెంచాలని, అలా చేస్తే పాఠశాలలన్నీ మోడల్ పాఠశాలలుగా తయారవుతాయన్నారు. డీఈవో రోహిణి, సెక్టోరియల్ ఆఫీసర్ రజిత, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ అధికారి షఫీ, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది, ఈఈలు, డిప్యూటీ ఈఈలు, సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.



ఆస్పత్రికి వచ్చే రోగులను శ్రద్ధగా పరీక్షించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను శ్రద్ధగా పరీక్షించడంతో పాటు వారికి కావాల్సిన మందులను ఇవ్వాలని



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం బాగ్ లింగంపల్లిలోని తిలక్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలు మెడికల్ ఆఫీసర్‌ని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్స్, పేషెంట్స్ చార్ట్‌ను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను తిరిగి పరిశీలించారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు అందిస్తున్న సేవలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు మరింత బాగా సేవ చేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రాన్ని విస్తరించడానికి గల అవకాశాలను పరిశీలించాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శ్రీకళ, మెడికల్ ఆఫీసర్ దీప్తి పటేల్ పాల్గొన్నారు.

తరగతి గదులను ప్రారంభించిన వాసవి గ్రూప్ సీఎండీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వాసవి ఫౌండేషన్ మచ్చ బొల్లారం జిల్లా పరిషత్ స్కూల్లో నూతనంగా నిర్మించిన తరగతి గదులను వాసవి గ్రూప్ సీఎండీ ఎర్రం విజయ్ కుమార్ ప్రారంభించారు. వాసవి ఫౌండేషన్ దూరదృష్టి ప్రయత్నం మన దేశంలోని యువ మనస్సులను శక్తివంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన చెప్పారు విద్యార్థులకు అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని అందించడం. ఈ అత్యాధునిక తరగతి గదులు వాసవి ఫౌండేషన్ అధినేత



ఎర్రం విజయ్ కుమార్ పేర్కొన్నారు గ్రూప్ ఫౌండేష ఫౌండేషన్ సిఎండి ఛైర్‌పర్సన్ యర్రం విజయ్ కుమార్ ఆహుతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మహత్తర ఉదాత్తమైన ప్రయత్నానికి సహకరించిన మద్దతుదారులందరికీ భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజీవ్ కుమార్ అగర్వాల్, చందా శ్రీనివాస్, శ్రీమతి చందా ఇందిర, చందా అభిషేక్, శ్రీమతి చందా సౌమ్య, స్థానిక విద్యా రంగానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు కార్యక్రమానికి ముందు. యర్రం విజయ్ కుమార జెండాను ఆవిష్కరించి వేడుక ప్రారంభించారు

ప్రభుత్వం అన్ని సాంప్రదాయాలను గౌరవిస్తుంది

- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వం అన్ని సాంప్రదాయాలను గౌరవిస్తుందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. ఈ నెల 21న వీరభద్రీయ (వీరముష్టి) సంఘ స్వర్ణోత్సవాలనూ పురస్కరించుకొని బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వక్కుల మరణం కృష్ణమోహన్ వీరభద్రయ్య సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కటపల్లి పోచయ్యతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని బీసీ, ఎంబీసీ, ఓబీసీ కులాలకు వారి సాంప్రదాయాలకు సమాన ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.సంస్కృత ఆధ్యాత్మిక జీవన విధానంతో పాటు వనమూలికలు అమ్ముకుంటూ వైశ్యులకు ఉపకులంగా బతుకుతున్నరన్నారు. రాష్ట్రం లో ఉన్న 130 కులాల వారు చరిత్రను, సాంస్కృతి సాంప్రదాయాలను రికార్డు చేసి ఇస్తే ప్రజలకు చేరవేయడానికి ప్రభుత్వం నుంచి అలాగే బీసీ కమిషన్ నుండి సహకారాన్ని ఇస్తామని వాగ్దానం చేశారు. రవీంద్ర భారతిలో ఈనెల 21న జరిగే సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల వీరభద్రియ (వీరముష్టి) కులస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి వారి ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరచాలనీ సూచించారు. అధ్యక్షులు పోచయ్య మాట్లాడుతూ.. స్వర్ణోత్సవానికి మంత్రులు,ఎమ్మెల్యేలు, విద్యావంతులు ఉన్నత ఉద్యోగులతో పాటు సామాజిక వేత్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. చివరిగా మా కులవత్తి ఆచరించి పోయింది కావున జీవన జీవన ఉపాధి కొరకు తమకు ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి రాబోయే ఎన్నికల్లో తమ కులానికి ప్రాధాన్యతను అందించి రాజకీయ విద్య ఉపాధి అవకాశాల కొరకు ప్రతి జిల్లాలో గురుకుల భవనాలు నిర్మించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కట్లపల్లి రాజేశ్వరరావు, కార్యదర్శి పొన్నాల శివరాజ్, కోశాధకారి గండి స్వామి, కమిటీ చైర్మన్ కాట్లపల్లి విట్టల్, రాష్ట్ర అధ్యక్షులు కాటేపల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి చెవ్వ కొండయ్య, కార్యదర్శి కడెం జంగయ్య, కోశాధికారి కాటేపల్లి రవికుమార్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి పెద్ద వీరస్వామి,తుల్లా యాదయ్య,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్య ఏదైనా పరిష్కరించే బాధ్యత నాది



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ

నవతెలంగాణ-బేగంపేట్

సమస్య ఏదైనా పరిష్కరించే బాధ్యత తనదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. బుధవారం రాంగోపాల్ పేట డివిజన్ మేకలబండ ప్రాంతంలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మంత్రికి స్థానిక మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ నీటి సరఫరా సమయం పెంచాలని, ప్రెజర్‌ను కూడా పెంచాలని కోరగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం ప్రతీ ఇంటికి 20 వేల లీటర్ల వరకు నీటిని ఉచితంగా సరఫరా చేస్తుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా స్థానిక కమ్యునిటీ హాల్‌లో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కమ్యునిటీ హాల్ పై మరో అంతస్తు నిర్మాణానికి ప్రతిపాదనలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. కమ్యునిటీ హాల్ వెనుక వీధిలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు మంత్రికి విన్నవించగా, ఆ ప్రాంతానికి వెళ్ళి పరిశీలించిన మంత్రి అక్కడ ఒక స్థంభం ఏర్పాటు చేసి కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించాలని ఆదేశించారు. బస్తీలోని అన్ని ప్రాంతాలలో స్ట్రీట్ లైట్ లు వెలుగు తున్నాయా? లేదా? పరిశీలించి అవసరమైన చోట్ల లైట్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో సీవరేజ్ సమస్య గురించి మంత్రికి విన్నవించగా, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బస్తీలో పారిశుధ్య నిర్వహణ, ఫాగింగ్ సక్రమంగా జరిగే విధంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. బస్తీలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి వివరించారు. సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, ఎలెక్ట్రికల్ డీఈ శ్రీధర్, స్ట్రీట్ లైట్ అధికారి భరత్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిష్టోఫర్, బస్తీవాసులు జగన్, అభిషేక్, సూరి, చిట్టిబాబు, వినయ్, వరమ్మ, కౌసల్య, శ్రీదేవి తదితరులు ఉన్నారు.



బోర్డు తిప్పేసిన సీటీఎస్ ట్రావెల్ ఏజెన్సీ..!

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

అబిడ్స్ లోని లతీఫ్ ఖాన్ బిల్డింగ్‌లో సీటీఎస్ కార్పోరేట్ ట్రావెల్స్ సొల్యూషన్ పేరుతో గత కొంతకాలంగా నడుస్తున్న ట్రావెల్ ఏజెన్సీ అకస్మాత్తుగా బోర్డు తిప్పేసింది. దీంతో అమెరికా, కెనెడా, యూకే దేశాలకు వెళ్లే విద్యార్థులు సంస్థ చేసిన మోసంతో ఆఫీస్ ముందు బుధవారం ఆందోళన చేశారు. దాదాపు 30 మంది బాధితులు అబిడ్స్ పోలీస్‌స్టేషన్ లో ట్రావెల్ ఏజెన్సీ ఎజెంట్ కుతుబుద్దీన్ పై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామి ఇచ్చారని తెలిపారు

కండ్ల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్

కండ్ల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్ యాదవ్ సూచించారు. బుధవారం బోలక్‌పూర్ డివిజన్ లోని అంజుమన్ ఫంక్షన్ హాలులో శంకర నేత్రాలయం బల్కంపేట్, హైదరాబాద్ షెపర్డ్ లయన్ల క్లబ్, కోటి క్లబ్ల సంయుక్తా



ధ్వర్యంలో, మాజీ ఎంపీ అంజన కుమార్ యాదవ్ సహకారంతో ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో పేదల సౌకర్యార్థం అన్ని డివిజన్లలో వైద్యశిబిరాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. అవసరమైన వారికి కండ్ల అద్దాలను ఉచితంగా అందించారు. శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో ఇప్ప టికే ఉచితంగా కంటి శస్త్రచికిత్సలను నిర్వహించామని, సామాజిక సేవే లక్ష్యంగా ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామని ప్రముఖ కంటి వైద్యనిపుణుడు రవీందర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రమాదేవి, మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, అంజుమన్ సొసైటీ అధ్యక్షుడు అక్తర్‌అలీ, మర్కజి పంచకమిటి అధ్యక్షుడు మహ్మద్ అలీ సోఫిసమద్, నేతలు జహీరుద్దీన్, సంగపాక వెంకట్, మేడి సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓడిపోతే ఆ పార్టీలో రేవంత్ రెడ్డి ఉంటాడా..?



- రేవంత్ రెడ్డివి పిట్టలదొర మాటలు
- మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ-ఓయూ

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ఆ పార్టీలో రేవంత్ రెడ్డి ఉంటాడా అనిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డివి పిట్టలదొర మాటలని, అవసరం కోసం పార్టీలు మార్చే అవకాశవాది అని అన్నారు. టీపీసీఈస చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవల మంద కష్ణ మాదిగ పైన చేసిన ఘాటు విమర్శలపై బుధవారం పార్సిగుట్టలో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఎదుగుదలకు మాదిగలు అందించిన సహకారం ఎక్కువ శాతం అన్నారు. అందు వల్లే జెడ్.పి.టి.సి నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పి.సి.సి స్థాయికి ఎదిగారన్నారు. అయితే ఇప్పుడు మాదిగలను అవమానించే పద్ధతిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు నివేదిక ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ వద్దకి వెళ్తే తమకు భాధ్యత లేదు అన్నట్టు రేవంత్ రెడ్డి తప్పించుకోవడం సరికాదన్నారు. కిషన్ రెడ్డికి ఎం.ఆర్. పి.ఎస్ కి మధ్య సంబంధం ఏండ్ల నాటిదని ప్రజలకు ఉపయోగపడే ఎన్నో విషయాల్లో కిషన్ రెడ్డి భాగస్వా మ్యులయ్యారని, తమ లక్ష్య సాధనకు ఎవరు సహాయం చేస్తే వారికి మద్దతిస్తామని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయం పైన నివేదిక ఇస్తే రేవంత్ తమకు ఎలాంటి హామీ ఇవ్వలేదని, పార్లమెంట్‌లో జరగాల్సిన ఎస్సీ వర్గీకరణపైన ఎప్పుడూ రేవంత్ రెడ్డి మాట్లాడలేదని చెప్పారు. కాంగ్రెస్ ఓడిపోతే రేవంత్ బీజేపీ లేదా బీఆర్ఎస్‌లోకి వెళ్తాడని తెలిపారు.

ఆయన తన ఎదుగుదల కోసం ఎప్పుడు ఏ పార్టీ లో ఉంటాడో తెలియదని చెప్పారు. మాదిగలు పెట్టే మీటింగ్, సమావేశంలో ఎస్సీ వర్గీకరణ కోసం మాట్లాడతారు కానీ పార్లమెంట్ లో ఎందుకు మాట్లాడారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే 2004, 2014లో అధికారంలో ఉన్నపుడు ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు, ప్రతిపక్షంలో ఉన్నపుడు తమ మద్దతు తీసుకున్న వాళ్ళు ఇప్పుడు ఎందుకు చిత్తశుద్ధితో లేరు అని ప్రశ్నించారు. ఎంతో మంది రెడ్డిలను చూసామని.. రెడ్డి కులతత్వవాది రేవంత్ రెడ్డి అని అన్నారు. బీసీ సోదరుడు బండి సంజయ్ పోతే ఇంకో బీసీ సోదరుడిని పెడతారు అనుకున్నామని.. కానీ మళ్ళీ కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడాన్ని వ్యతిరేకించానన్నారు. బీజేపి నాయకులకు రేవంత్ రెడ్డి రెడ్డిని పెట్టమనిసలహా ఇచ్చుండొచ్చని.. కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయితే రేవంత్ రెడ్డి సంతోషంగా ఉన్నట్టున్నారన్నారు. తాము ఎప్పుడు తమ కండువానే కప్పుకుంటం కానీ మీరు ఎప్పుడు ఒకే కండువా మీద ఉంటారా అని ఓపెన్ ఛాలెంజ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బీజేపీ చేస్తే బీజేపీకి మద్దతు లేదంటే బీజేపికి వ్యతిరేకం అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు మాదిగల మనోభావాలు దెబ్బ తీసేలా ఉన్నాయని రేవంత్ రెడ్డి నిక్కర్ వేసుకోక ముందే ఎం.ఆర్.పి.ఎస్ ఉద్యమం దేశాన్ని ప్రభావితం చేసింద న్నారు. కాంగ్రెస్ లో మాదిగలకు సరైన ప్రాతినిధ్యం ఉందా.. అని ప్రశ్నించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో 85శాతం మాదిగలు ఉంటే మల్లు రవి మాలకు పెత్తనం ఇస్తున్నారని.. అచ్చంపేటలో ఎక్కువగా మాదిగలు ఉంటే మాలలకు ఇస్తున్నారన్నారు. తుంగతుర్తిలో బయట నుంచి మాలను తీసుకెళ్లి పెడుతున్నారని తెలిపారు. ఎం.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్, మంద కుమార్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ, రామారపు శ్రీనివాస్ మాదిగ, భూషిపాక గణేష్ మాదిగ పాల్గొన్నారు.

17వ రోజు ఆయుర్వేద వైద్య విద్యార్థుల నిరసన



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఎర్రగడ్డలోని డాక్టర్ బి.ఆర్.కె.ఆర్ ఆయుర్వేద వైద్య విద్యార్థులు గత 17 రోజులుగా స్టైఫండ్ పెంచాలని, హాస్పటల్ ప్రధాన ద్వారం వద్ద విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా స్టైఫండ్ పెంచలేదని అనేక పర్యాయాలు పై అధికారులకు మొర పెట్టుకున్నా ఫలితం దక్కలేదని, ఎంతో మనోవేదనతో చివరకు ఈ విధంగా నిరసనలు తెలుపుతున్నామని తెలిపారు. అయినా ఎవరూ పట్టించుకొనుటలేదని, రాజకీయ నాయకులు వచ్చి వెళ్తున్నారని, మంత్రి హరీశ్‌రావుకు పోస్ట్ కార్డుల ద్వారా విన్నవించుకున్నామని, అయినా ఫలితం దక్కలేదన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అసోసియేషన్ వారు పదవరోజు వచ్చి తమకు మద్దతు తెలిపి తమతో పాటు నిరసనలో కూర్చున్నారని అయినా ఫలితం దక్కలేదన్నారు. ఆయుర్వేద వైద్యంపై ప్రజలలో అవగాహన, నమ్మకం పెరిగిందని, ప్రతీరోజు కొన్ని వందల మంది ఇక్కడ వైద్యం చేయించుకొనుటకు వస్తున్నారని ,మేము నిరసనలో కూర్చున్నందున రోగులు ఇబ్బంది పడుతున్నారని, తమ న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిశీలించి స్టైఫండ్ పెంచి న్యాయం చేయాలని కోరారు. స్టైఫండ్ పెంపు కోసం ఎన్ని రోజులైనా నిరసన తెలుపుతామని వైద్య విద్యార్థులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

టీఎన్జీవో అధ్యక్షుడు ముజీబ్‌కి 'భారత్ కే అన్మోల్' బిరుదు ప్రదానం

సీఎం ప్రత్యేక సలహాదారులు ఏకే ఖాన్ చేతుల మీదుగా అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్)ని ది న్యూస్ యు లైక్ ఆంగ్ల మ్యాగజిన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన 'భారత్ కే అన్మోల్' బిరుదుతో సన్మానించారు. జులై 31న న్యూఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన సన్మానం కార్యక్రమానికి వివిధ కారణాలతో ఆయన వెళ్లలేకపోయారు. ఈ క్రమంలో స్వాతంత్ర్య దిన్సోతవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులు ఏ.కె.ఖాన్ చేతుల మీదుగా 'భారత్ కే అన్మోల్' బిరుదును ముజీబ్ అందుకున్నారు. డాక్టర్ మహమ్మద్ నిజాముద్దీన్, పీస్ అంబాసిడర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, ఉద్యోగుల సహాయ సహకారాలతో సమాజంలో ఇన్ని సేవలు చేస్తున్నానని, ఆ ప్రతిఫలంగా ఇంతటి ప్రతిష్టాత్మకమైన బిరుదు అందుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

'పరిపాలన లోపాలను మనిషి భౌతిక లోపలతో పోల్చడమేంటి..'



నవతెలంగాణ - బంజారాహిల్స్

ప్రస్తుతం దేశవ్యాప్తంగా మణిపూర్ సంఘటన తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజాన్ చౌదరి మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న పాలనను ధతరాష్ట్రుడి పాలనలో ద్రౌపదిని అవమానిం చినట్టుగానే ఉన్నదని వ్యాఖ్యానించడం అంధులను, వికలాంగులకు జరిగిన అవమానంలాగే తాము భావిస్తున్నామని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ద డిసబిల్డ్ ఫెడరేషన్ సంస్థ చైర్మెన్ మద్దెల గంగారం తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక బాధ్యతగల పదవిలో ఉన్న ప్రజా ప్రతినిధి ఈ విధంగా వైకల్య లోపం గల వారిని, దేశంలో జరిగిన అత్యంత అందరినీ కలిచి వేసే సంఘటనతో, అక్కడ జరుగుతున్న పాలనతో పోల్చడం అసలు క్షమించరాని విషయంగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అందరూ 2016లో వచ్చిన ఆర్పిడి ఆక్ట్ ను చదివి చట్టసభలలో ఎలా మాట్లాడాలి ఎలా ప్రవర్తించాలనే విధానాన్ని తెలుసుకొని వారి వ్యవహార శైలిని చక్కదిద్దుకోవాల్సిందిగా హెచ్చరించారు. ఇకమీదట ఏ నాయకుడైనా వికలాంగుల పట్ల తప్పుగా వ్యాఖ్యానిస్తే వారి పట్ల తమ వైఖరి విపరీతంగా ఉండబోతుందని, ఉవ్వెత్తున ఉద్యమం చేసి వారి వైఖరిని ఎండ గట్టి తీరుతామని హెచ్చరించారు. జాతీయ రేడియో ఉడాన్ డైరెక్టర్ మీనాల్ సంఘ్వి, ప్రధాన కార్యదర్శి చెరుకు నాగభూషణం, ఐ హెచ్ ఆర్ నాయకురాలు ఉషారాణి, అంజయ్య,జీవన్,గోవింద్ రెడ్డి,బాలరాజ్,ఇండియన్ ప్రజా కాంగ్రెస్ ఉదయలక్ష్మి,తెలంగాణ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కోఠిలో చైన్ స్నాచింగ్.. నిందితులు అరెస్టు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఓ మహిళా మెడలో నుంచి వెనుకవైపు నుంచి ఓ గుర్తు తెలియని మహిళ 2 తులాల లాకెట్ ను లాక్కెళ్లిన సంఘటన సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సుల్తాన్ బజార్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె ముత్తు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి నాగమ్మ తన కూతురితో కలిసి టూ వీలర్ యాక్టివాపై షాపింగ్ కోసం కోఠికి వచ్చారు. కోఠి జైన్ మందిర్ లేన్ వద్దకు వచ్చి బైక్ స్లో చేసి జైన మందిరానికి చేరుకోగానే వెనుకవైపు నుంచి ఓ గుర్తు తెలియని మహిళ వచ్చి 2 తులాలు లాకెట్ బంగారు గొలుసు లాక్కెళ్లింది. పోలీసులకు పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సుల్తాన్ బజార్ ఏసీపీ బాల గంగిరెడ్డి పర్యవేక్షణలో సుల్తాన్ బజార్ క్రైమ్ టీమ్ వెంటనే రంగంలోకి దిగారు. సీసీ పుటేజిలతో ప్రధాన నిందితులు పూజా అతుల్ పాండే, సయార్ ఖాన్, జబ్బర్ ఖాన్, పఠాన్‌లను పట్టుకున్నారు. లాకెట్‌తో దొంగిలించిన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఒక బుర్ఖా, 100 గ్రాములు రెడ్ చిల్లీ పౌడర్, ఒక వాహనం బజాజ్ డిస్కవరి స్వాధీనం చేసుకుని, నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

డబుల్ ఇండ్లు మంజూరయ్యే దిశగా కృషి చేస్తాం

గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-అడిక్‌మెట్

దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యేలా కషి చేస్తామని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. బుధవారం బస్తీబాట కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ ఉల్లిగడ్డ బస్తిలో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.డబుల్ బెడ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా మంజూరు కానీ వారి పట్ల ప్రత్యేక దష్టి వహించి, మంజూరు అయ్యే దిశగా తాము కషి చేస్తున్నామని తెలిపారు. బీ.సి బంధు, దళిత బంధు పథకాలు అర్హులందరికీ అందేలా,కొత్త రేషన్ కార్డులు వెంటనే పేదలకు పంపిణీ చేసేందుకు ఈ నెల 18న బిజెపి పార్టీ చేపట్టనున్న మండల కార్యాలయాల వద్ద ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు కాక మోసపోయిన ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు వినయ్ కుమార్, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, రవీందర్ గౌడ్, రవి మాన్యు, దోనేటీ సత్యం, శివ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

మహంకాళి ఆలయ కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని మహంకాళి ఆలయ టెంపుల్ కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆర్య వైశ్య సంఘం ప్రేమ్ నగర్ అంబర్ పేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబర్ పేట ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, అంబర్‌పేట్ మహంకాళి టెంపుల్ వైస్ చైర్మెన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్, బాగ్ అంబర్ పేట కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు., సంఘం అధ్యక్షులు జిల్లా రవీందర్, ప్రధాన కార్యదర్శి కూన అంజయ్య, కోశాధికారి ఆకుల రమేష్, అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యక్షులు తిరుపతి గుప్తా, జిల్లా హరిబాబు, వెంకటేష్ గుప్తా, నీతి శ్రీనివాస్, శరణ్య, వెంకటేష్, రమేష్, సంతోష్, వై సందీప్ గౌడ్ , బొజరాజు పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులు తాళలేక నవ వధువు ఆత్మహత్య



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అత్తింటి వేధింపులు తాళలేక నవ వధువు ఆత్మహత్య చేసుకున్న ఘటన హైదరాబాద్ బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆశయనగర్‌లో నివాసం ఉండే రాజేందర్‌కు చింతల్‌కు చెందిన లావణ్య (25)తో 5 నెలల క్రితం వివాహం జరిగింది. భర్త రాజేందర్ జీహెచ్ఎంసీ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. లావణ్యకు కొంచెం వినికిడి లోపం ఉన్నది. ఎవరైనా చిన్నగా మాట్లాడితే వినిపించదు. ఈ లోపం వల్ల లావణ్య చుట్టు పక్కన ఉన్న వాళ్లతో అవమానాలు భరించేది. అలాగే అత్తింటి వాళ్లు అదనపు కట్నం తేవాలని వేధించినట్టు తెలిసింది. దాంతో మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో లావణ్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న ఆమె తండ్రి లక్ష్మయ్య.. అత్తింటి వేధింపుల వల్లే తన కూతురు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గాంధీ ఆస్పత్రిలో పోస్టు మార్టం నిర్వహించి లావణ్య మృతదేహాన్ని వారి తల్లిదం డ్రులకు అప్పగించారు. లావణ్య వివాహము జరిగి ఏడు సంవత్సరాల లోపు మరణించింది కాబట్టి, ఆమె శ వ పంచనామా ను ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌తో రికార్డు చేయించారు. లావణ్య భర్త రాజేందర్ పైన, అత్త నరసవ్వ పైన ప్రధానంగా వరకట్నం, హత్య కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కామల్ల రవికుమార్ తెలిపారు.

నోరూరించే పచ్చళ్లు!

భోజనంలో పప్పు, కూర, చారు, పెరుగు ఎన్ని ఉన్నా పచ్చళ్ల ప్రాధాన్యం మాత్రం తగ్గదు. అంచుకు పచ్చడి లేకపోతే ఏదో వెలితిగా ఉందని అంటుంటారు కొందరు. అయితే ఎప్పుడు చేసుకునేలా టమాటో, పచ్చిమిర్చి, గోంగూర, పుదీనా, కొత్తి మీర పచ్చళ్లే కాకుండా కొత్త రుచుల్ని కూడా ఆస్వాదించాలి కదా. అలాంటి వెరైటీ పచ్చళ్లే ఈ వారం మానవిలో...

క్యాబేజీ, చింతకాయతో...

కావాల్సిన పదార్థాలు : సన్నగా తరి గిన క్యాబేజీ – రెండు కప్పులు, లేత చింతకాయలు – పన్నెండు, ఎండుమిర్చి – పన్నెండు, కొత్తిమీర – కట్ట, ఆవాలు – చెంచా మెంతులు – అర చెంచా, ఇంగువ – కొద్దిగా, శెనగపప్పు – రెండు చెంచాలు, పసుపు – పావు చెంచా, నూనె – పావుకప్పు, కరివేపాకు – ఒక రెబ్బ, పచ్చిమిర్చి – ఐదు

తయారు చేసే విధానం : చింతకాయల్ని మిక్సీలో మెత్తగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కొద్దిగా నూనెలో వేసి మగ్గనిచ్చి దింపేయాలి.



అదే బాణలిలో మరో చెంచా నూనె వేడిచేసి ఇంగువా, క్యాబేజీ, పసుపూ, సరిపడా ఉప్పు వేసి మూత పెట్టే యాలి. కొంచెం సేపటికి క్యాబేజీ మగ్గుతుంది. దానిని పక్కకు పెట్టు కోవాలి. మరో కడాయిలో తాలింపు కోసం మిగిలిన నూనె వేడిచేసి ఎండుమిర్చి, ఆవాలు, మెంతులు, కరివేపాకు, శెనగపప్పు వేయించు కుని తీసుకోవాలి. ఇందులోని ఆవాలూ, సెనగపప్పూ, కరివేపాకు, ఎండుమిర్చి కొంచెం విడిగా తీసుకుని మిగిలిన దాంతో పాటూ చింతకాయ గుజ్జూ, పచ్చిమిర్చి మిక్సీలో తీసుకుని మెత్తగా చేసుకోవాలి. తర్వాత దీన్ని మగ్గించిన క్యాబేజీలో కలపాలి. విడిగా తీసుకున్న తాలింపును దీనిపై వేసి మరోసారి కలపాలి.

కంద, నువ్వులతో...

కావాల్సిన పదార్థాలు : కంద ముక్కలు – రెండు కప్పులు, పచ్చిమిర్చి – ఆరు, ఎండుమిర్చి – పన్నెండు, కరివేపాకు – రెండు రెబ్బలు, ఉప్పు – తగినంత, పసుపు – పావు చెంచా, ఆవాలు, జీలకర్ర – చెంచా చొప్పున, నూనె – ఆరు చెంచాలు, నువ్వులు – ఆరు చెంచాలు, చింతపండు గుజ్జు – రెండు చెంచాలు, మినప్పప్పు, శెనగపప్పు – నాలుగు చెంచాల చొప్పున, బెల్లం తరుగు – నాలుగు చెంచాలు

తయారు చేసే విధానం : కందముక్కలపై సరిపడా ఉప్పు, పసుపు వేసి అవి మునిగేదాకా నీటిని పోసి పొయ్యిమీద పెట్టాలి. కందముక్కలు ఉడికి, నీరు కూడా ఆవిరైపోయాక దింపేయాలి. కడాయిలో నూనె వేడి చేసి



ఎండుమిర్చి, కరివేపాకు రెబ్బలు, ఆవాలు, జీలకర్ర, నువ్వులు, మినప్పప్పు, సెనగపప్పు వేయాలి. అవి కొద్దిగా వేగాయను కున్నాక పచ్చిమిర్చి కూడా వేసి రెండు నిమిషాల తరవాత దింపేయాలి. ఈ తాలింపు నుంచి కొద్దిగా విడిగా తీసి, మిగిలింది మిక్సీలో వేసుకుని మరీ మెత్తగా కాకుండా మిక్సీ పట్టాలి. ఇందులో చింతపండు, బెల్లం వేసి మళ్లీ మిక్సీ పట్టాలి. చివరగా ఉడికించిన కందముక్కల్ని కారంలో వేసి బాగా కలిపి, మిగిలిన తాలింపును పైన వేస్తే సరి.

దబ్బకాయతో...

కావాల్సిన పదార్థాలు : దబ్బకాయ – ఒకటి పెద్దది, వేయించిన గసగసాల పొడి – అరకప్పు, ఎండు మిర్చి –



ఇరవై ఐదు, ఆవాలు, జీలకర్ర – మూడు చెంచాల చొప్పున, మినప్పప్పు, శెనగపప్పు – రెండూ చెంచాల చొప్పున, నూనె – పావు కప్పు, కొత్తమీర – కట్ట, ఇంగువ – పావు చెంచా, మెంతులు – చెంచా, పసుపు – అర చెంచా, ఉప్పు – తగినంత, బెల్లం తరుగు – మూడు చెంచాలు.

తయారు చేసే విధానం : దబ్బకాయను కడిగి, తుడిచి ముక్కలు కట్ చేసి పెట్టుకోవాలి. కడాయిలో రెండు చెంచాల నూనె వేసి వేడయ్యాక ఎండు మిర్చి, ఇంగువా, ఆవాలూ, జీలకర్రా, మినప్పప్పు, సెనగపప్పు, మెంతులూ వేసుకోవాలి. అవి వేగాక విడిగా తీసి పెట్టుకోవాలి. అదే కడాయిలో మిగి లిన నూనె వేసి వేడయ్యాక దబ్బ కాయ ముక్కలూ, తగినంత ఉప్పు, పసుపు, కొత్తిమీర తరుగు వేసి సన్న మంట మీద ముక్కలు మగ్గబెట్టాలి. ముందుగా వేయించుకున్న ఎండుమిర్చి తాలింపును మెత్తని పొడిలా చేసుకోవాలి. దబ్బకాయ ముక్కలు ఉడికి, దగ్గరకు అయ్యాక ఎండు మిర్చి కారాన్ని, గసగసాల పొడినీ, బెల్లం తరుగును వేసి బాగా కలిపి రెండు నిమిషాల తర్వాత దింపేయాలి.



దోసకాయ, వంకాయతో..

కావాల్సిన పదార్థాలు : దోసకాయ – ఒకటి, వంకాయ – ఒకటి పెద్దది, చింతపండు గుజ్జు – నాలుగు చెంచాలు, కొత్తిమీర – కట్ట, ఉప్పు, పసుపు – అరచెంచా, మిరియాలు – చెంచా, మినప్పప్పు – రెండు చెంచాలు, శెనగపప్పు – రెండు చెంచాలు, నూనె – పావు కప్పు, ఎండుమిర్చి – పన్నెండు, పచ్చిమిర్చి – ఏడు, ఆవాలు – అరచెంచా, కరివేపాకు – ఒక రెబ్బ.

తయారు చేసే విధానం : దోసకాయ, వంకాయకు కొద్దికొద్దిగా నూనె రాసి గ్యాస్ పొయ్యి మీద పెట్టి కాల్చుకోవాలి. తర్వాత వాటి చెక్కు తీసేసి గుజ్జులా చేసుకుని పెట్టుకోవాలి. కడాయిలో చెంచా నూనె వేడి చేసి మినప్పప్పు, సెనగపప్పు, పదకొండు ఎండు మిర్చి, మిరియాలు వేసి వేయించుకుని తీసుకోవాలి. అదే బాణలిలో మరో చెంచా నూనె వేడిచేసి పచ్చిమిర్చి, కొత్తిమీరా వేయించుకుని దింపేయాలి. ముందుగా చేసిన ఎండుమిర్చి తాలింపును మిక్సీలోకి తీసుకుని సరిపడా ఉప్పు, పసుపు వేసి మరీ మెత్తగా కాకుండా పొడిచేసుకోవాలి. తర్వాత అందులో పచ్చిమిర్చి, కొత్తిమీరా, చింతపండు గుజ్జు వేసి మరీ మెత్తగా కాకుండా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని వంకాయ, దోసకాయ గుజ్జులో వేసి కలపాలి. చివరగా మిగిలిన నూనె వేడిచేసి ఆవాలూ, మిగిలిన ఎండుమిర్చి, కరివేపాకు వేయించి పచ్చడిపై వేయాలి.

క్యారెట్, వాముతో..

కావాల్సిన పదార్థాలు : క్యారెట్ తురుము – రెండు కప్పులు, వాము ఆకు – కప్పు, చింతపండు రసం – పావుకప్పు, మినప్పప్పు – రెండు చెంచాలు, శెనగపప్పు – రెండు చెంచాలు, జీలకర్ర – చెంచా, ఎండుమిర్చి – పది, నూనె – పావుకప్పు, ఉప్పు – తగినంత, పసుపు – పావు చెంచా, పచ్చిమిర్చి – ఐదారు, కరివేపాకు – రెండు రెబ్బలు

తయారు చేసే విధానం : ముందుగా వామాకును కడిగి తరిగి తడి ఆరనివ్వాలి. చింతపండు రసంలో పసుపు, సరిపడా ఉప్పు వేసి కలిపి పెట్టుకోవాలి. కడాయిలో కొద్దిగా నూనె వేడిచేసి మినప్పప్పు, శెనగపప్పు, ఆవాలూ, జీలకర్రా, ఎండుమిర్చి వేసి వేయించుకుని తీసిపెట్టుకోవాలి. అదే కడాయిలో మిగిలిన నూనె వేడిచేసి పచ్చిమిర్చి ముక్కలు వేయించి, తర్వాత కరివేపాకు, వామాకు తరుగు కూడా వేయాలి. ఐదు నిమిషాల తర్వాత క్యారెట్ తురుము వేయాలి. ఆ కోరు కొద్దిగా వేగాక చింతపండు రసం వేసి మూత పెట్టేసి, మంట తగ్గించేయాలి. నీరు పూర్తిగా ఇంకిపోయాక దింపేయాలి. తర్వాత మిక్సీలో ఎండుమిర్చి తాలింపు వేసి మెత్తగా చేసుకోవాలి. దీన్ని క్యారెట్ మిశ్రమంలో వేసి కలిపితే సరిపోతుంది.



కొత్తగా ఉద్యోగంలో చేరిన కొందరు యువతీ యువకులు ఆర్థిక స్వాతంత్రం వచ్చినందుకు ఎంతో సంబరపడి పోతుంటారు. అప్పటివరకు ప్రతి చిన్న ఖర్చుకు తల్లిదండ్రులపై ఆధారపడిన వారికి సంపాదన చేతికందగానే చెప్పలేని సంతోషం. సంపాదించడం మొదలుపెట్టగానే పొదుపు చేయండని, అది అవసరమని పెద్దలు చెబితే చెవికి ఎక్కించుకోరు. కొంత కాలం ఎంజాయ్ చేయనీయండని అంటుంటారు. విలాసాల మోజులో పడి వచ్చే ఆదాయాని కన్నా ఖర్చులు ఎక్కువగా పెడుతుంటారు. ఆశకు హద్దులుండవు కదా.. జీతం తక్కువగా ఉందని, తల్లిదండ్రులు ఖర్చులకు డబ్బులు ఇవ్వడం లేదని నిందిస్తుంటారే తప్ప తమ అలవాట్లు ఎలా ఉన్నాయో మాత్రం గమనించరు. ఇలాంటి వారికి ఆదా చేయడం అంటే కాని పని. అసలు ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే... రోజువారీ జీవితంలో చిన్న పాటి నిర్లక్ష్యాలతో ఏర్పడే ఖర్చులే పెద్దగా భారం పడతాయని తెలుసుకోవడం. అవేంటో తెలుసుకుని వాటిని అధిగమిస్తే ఆదా చేయడం చాలా సులువవుతుంది. మరి ఈ అలవాట్లు మీక్కూడా ఉన్నాయేమో ఓసారి పరిశీలించుకోండి.

ఈ అలవాట్లు మానుకుంటేనే ఆదా...



బయటి భోజనం...

సాధారణంగా శని ఆదివారాలు వచ్చాయంటే స్నేహితులతో కలిసి పార్టీలకు వెళ్ళాలని లేదా బయటకు వెళ్లి ఎంజాయ్ చేయాలని చాలామంది అనుకుంటారు. ఇలా ప్రతీసారి పార్టీలకు వెళ్లడం, రెస్టారెంట్‌లో భోజనం చేయడం చాలా ఆనందంగా అనిపిస్తుంది. కానీ ఈ అలవాటు ఖర్చులు పెంచేస్తుంది. అలా కాకుండా ఇంట్లోనే చిన్నపాటి పార్టీ ఏర్పాటు చేసుకోవడమో లేదా కలిసి తినడమో చేయవచ్చు. దీని వల్ల ఖర్చు తగ్గడంతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఎక్కువశాతం ఇంటి భోజనానికే ప్రాధా న్యమిస్తే అటు ఆరోగ్యం, ఇటు ఆదా రెండూ ఉంటాయి.

ఖరీదైనవి కొనాలనుకున్నప్పుడు...

చర్మ సంరక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. అయితే వాటికోసం వివిధ రకాల ఉత్ప త్తులు వాడుతుంటారు. వాటి కోసం ఎక్కువ ధర ఉన్న బ్రాండ్ లనే కొనేందుకు మొగ్గు చూపుతారు. అలా కాకుండా తక్కువ ధరకు లభ్యమయ్యే బ్రాండ్‌లలో కూడా బాగా పనిచేసేవి ఉంటాయి. వాటి మీద దృష్టి పెట్టడం మంచిది. లేదంటే ఇంట్లోనే సహజమైన వస్తువులతో చర్మాన్ని కాపాడుకునే చిట్కాలు ఎన్నో ఉన్నాయి. వాటిని ఉపయోగిస్తే ఇంకా ఆదా చేసుకోవచ్చు.

షాపింగ్‌కి...



ఈ రోజుల్లో సరుకుల కోసం ఎక్కువ శాతం సూపర్ మార్కెట్‌కి వెళ్ళడం అలవాటయిపోయింది. అందులోకి వెళ్లాక తక్కువ ధరకు వస్తున్నాయని అవసరం లేని వస్తువులెన్నింటినో కొనేస్తాం. అలా కాకుండా మనకు ఏమేం కావాలో లిస్టు రాసుకుని వెళ్ళి అంతవరకే తెచ్చుకుంటే అనవసర ఖర్చు పెట్టకుండా కట్టడి చేయగలుగుతాం.

అకౌంట్స్ షేరింగ్..

నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, హాట్ స్టార్.. ఇలా ప్రతి వాటికి మెంబర్‌షిప్ తీసుకుంటూ వెళ్తే బ్యాంక్ బ్యాలన్స్‌కి గండి పడ్డట్టే. అందువల్ల ఎక్కువ ఆసక్తి ఉన్న సైటుకి మాత్రమే చందాదారులు అవ్వండి. అవకాశం ఉంటే స్నేహితులతో కలిసి వేర్వేరు సబ్‌స్క్రిప్షన్స్‌ను తీసుకొని అకౌంట్స్ షేర్ చేసుకుంటే ఖర్చు తగ్గుతుంది.

కేఫ్‌కి వెళ్తారా...

కొంతమందికి రోజూ కాఫీ తాగే అలవాటు ఉంటుంది. వాకింగ్‌కు వెళ్ళినపుడు లేదా అలవాటుగానో స్నేహితులతో కలిసి ఏదైనా కేఫ్‌కి వెళ్ళడం చేస్తుంటారు. కొంతమందికి అలా వెళ్ళకపోతే ఆ రోజులో ఏదో చేయలేదనే ఫీల్ ఉంటుంది. రోజు వారీ చూస్తే తక్కువనే కనిపిస్తుంది. కానీ నెల మొత్తం లెక్క వేస్తేనే కేఫ్‌కి వెళ్ళి ఎంత వృథాగా ఖర్చు చేస్తున్నారో తెలుస్తుంది. అలా కాకుండా ఫ్రెండ్స్ అందరూ కలిసి ఉదయం సాయంత్రం వేళల్లో పిచ్చాపాటీ మాట్లాడుకునేపుడు రోజుకొకరు వెంట ఫ్లాస్క్ తీసుకెళ్ళండి.. లేదంటే కాఫీ, టీ తాగాలనిపిస్తే ఇంట్లోనే పెట్టించుకుని తాగండి.. దీని వల్ల చాలా ఆదా అవుతుంది.

విద్యుత్ వాడకంలో...

చాలా మంది లైట్లు, ఫ్యాన్‌లు, ఏసీలు ఆఫ్ చేయడం తరచూ మర్చిపోతుంటారు. అవసరం లేనపుడు ఆఫ్ చేయడం వల్ల పర్యావరణానికే కాదు, విద్యుత్ బిల్లు కూడా ఆదా చేసుకోవచ్చు. అందుకే విద్యుత్తును వీలున్నంతగా పొదుపు చేయడం మంచిది.

వ్యాయామాల కోసం...



బాడీ ఫిట్‌నెస్ జిమ్‌కు వెళ్తేనే వస్తుందని చాలా మంది అనుకుంటుంటారు. అందుకోసం ఖరీదైన జిమ్‌లో మెంబర్‌షిప్స్ తీసుకుంటుంటారు. పర్సనల్ ట్రైనింగ్, ఫిట్‌నెస్ క్లాసులు అంటూ చాలా డబ్బు ఖర్చు చేస్తారు. కానీ వాటికి వెళ్లేది మాత్రం చాలా తక్కువే. ఇలా చేయడం వల్ల కట్టిన డబ్బు వేస్ట్ అయిపోతుంది. ఫిట్‌నెస్‌ని లైఫ్‌స్టైల్‌గా మార్చుకోవాలని భావిస్తే ముందు పార్క్‌లో పరుగెత్తడం, సైకిల్ తొక్కడం వంటివి చేస్తుండాలి. రోజూ వ్యాయామం చేయడం అలవాటయ్యాక, జిమ్ మెంబర్‌షిప్ తీసుకోవడం మంచిది. అది కూడా కచ్చితంగా రోజూ వెళ్ళగలను అనుకుంటేనే తీసుకోవాలి.

గ్రీన్‌ఫీల్డ్‌పై జనాగ్రహం



(మొదటిపేజీ తరువాయి)

సర్వే వారిని నిర్బంధించి చేయడాన్ని ఆక్షేపించారు. ప్రజాభిప్రాయ సేకరణలో 90% అంగీకరిస్తేనే సర్వే చేయాల్సి ఉండగా.. ముక్తకంఠంతో వ్యతిరేకించినా సర్వే చేయడమేంటని ప్రశ్నించారు. అలైన్‌మెంట్ మార్చాలి.. లేదంటే చట్ట ప్రకారం మార్కెట్ రేటుకు నాలుగు రెట్లు అదనంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదేండ్ల కిందట ఖమ్మం కలెక్టరేట్ కోసం ఇదే మండలంలో భూసేకరణ చేసినప్పుడు ఎకరానికి రూ.1.05 కోట్లు పరిహారం చెల్లించారని, ప్రస్తుతం ఇక్కడ మార్కెట్ రేటు ఎకరానికి రూ.2 కోట్ల వరకు ఉన్న నేపథ్యంలో చట్ట ప్రకారం నాలుగు రెట్లు అదనంగా అంటే.. రూ.8 కోట్లు ఇవ్వాలని కోరారు. ఓ ప్రాజెక్టు ద్వారా ఇటు నిర్వాసితులు.. అటు లబ్దిపొందేవారు.. ఇద్దరూ సంతోషపడేలా ఉండాలన్నారు.

ఐక్య పోరాటాలతో అడ్డుకుందాం..

కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

రాజకీయాలకు అతీతంగా ఐక్యపోరాటాలతో భూసేకరణ సర్వేను అడ్డుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సాక్షాత్తు కేసీఆర్ దిగొచ్చినా సరే మిమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అన్నారు. ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. కోరవి– కోదాడ రూపంలో ప్రత్యామ్నాయ మార్గం ఉన్నా రైతులను నష్టపెట్టడమంటే కార్పొరేట్లు, కాంట్రాక్టర్ల కోసమే అన్నారు. బలవంతంగా భూములు లాక్కోవాలని చూస్తే ఎవరు ఏమి చెప్పినా వినాల్సిన పనిలేదన్నారు. ఐక్య పోరాటాలతో ఎంతటివారైనా దిగిరాక తప్పదన్నారు.

అధికారంలోకి వస్తే 'గ్రీన్‌ఫీల్డ్' రద్దు

పువ్వాళ్ల దుర్గాప్రసాద్, డీసీసీ అధ్యక్షులు

అవసరం లేని గ్రీన్‌ఫీల్డ్ హైవేను తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోకాపేటలో భూముల వేలం పెడితే ఎకరం రూ.100 కోట్లు పలికిందని, ఈ హైవే విషయంలో మార్కెట్ రేటు ప్రకారం ఎందుకు పరిహారం ఇవ్వరని ప్రశ్నించారు. ఈ ఆందోళనకు రెండు రోజుల ముందు రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరై తమ పోరాటానికి మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఏమయ్యారని గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసిత జేఏసీ అధ్యక్షులు తక్కెళ్లపాటి భద్రయ్య ప్రశ్నించారు. రఘునాథపాలెం మండలం, కొదుమూరులో నిర్బంధ సర్వేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, సీపీఐ(ఎం), కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ, న్యూడెమోక్రసీ, టీడీపీ, బీఆర్ఎస్‌తో అఖిలపక్ష కమిటీ ఏర్పాటైంది. అయితే, ఈ ఆందోళనకు బీఆర్ఎస్ గైర్హాజరుపై నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, యర్రా శ్రీకాంత్, రైతుసంఘం నాయకులు బంతు రాంబాబు, మాదినేని రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్‌రెడ్డి, భూక్యా శ్రీను, తిరుపతిరావు, గోపాలరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నాయకులు కడపర్తి గోవిందరావు, జానీమియా, పోటు కళావతి, ప్రజాపంథ నుంచి గోకినపల్లి వెంకటేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, జి.రామయ్య, అశోక్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు జావీద్, నాయకులు మారం కరుణాకర్‌రెడ్డి, మిక్కిలినేని నరేంద్ర, సౌజన్య, ముక్కా శేఖర్‌గౌడ్, రామచంద్రనాయక్, టీడీపీ నాయకులు కొండబాల కరుణాకర్, చేతుల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ నుంచి ఈ ఆందోళనకు రామచందర్, రాజశేఖరరెడ్డి సంఘీభావం తెలిపారు.

కార్పొరేట్ దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

30 శాతాన్ని తమ కమిషన్‌గా మినహాయించుకుంటున్నాయి. ప్రోత్సాహకాల పేరుతో పనిగంటలు, రైడ్‌ల సంఖ్యను టార్గెట్‌గా పెడుతున్నాయి. కమిషన్‌గా మినహాయించుకున్న సొమ్ములోంచే రైడర్ల మధ్య పోటీ పెట్టి, స్వల్ప మొత్తాన్ని ప్రోత్సాహకాల పేరుతో తిరిగి వారికే ఇస్తున్నాయి. యాప్ ఆధారిత కార్పొరేట్ సంస్థలకు అనుసంధానమైన రైడర్లలో మెజారిటీ డ్రైవర్ కమ్ ఓనర్లు, క్యాబ్ యజమానులు ప్రయివేటు ఫైనాన్స్ లేదా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని వాహనాలు కొనుగోలు చేస్తున్నవారే. ప్రతినెలా ఈఎమ్ఐ కట్టక తప్పని పరిస్థితి. దానికోసమైనా ఈ సంస్థలకు అనుసంధానం కాకతప్పడం లేదని అనేకమంది రైడర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు యాప్ ఆధారిత సేవలు సులభంగా ఉండటంతో వారూ దాన్నే ఆశ్రయిస్తున్నారు. తనవి కాని వాహనాలను తనవిగా చూపించి ప్రయాణీకులను, ప్రయాణీకుల డిమాండ్‌ను చూపించి రైడర్లను యాప్ ఆధారిత రవాణా సంస్థలు వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించుకుంటు న్నాయి. ఈఎమ్‌ఐలు, పెట్రోల్, డీజిల్ ఖర్చులు, భారీగా పెరిగిన ఇన్సూరెన్స్ చార్జీలు, పొల్యూషన్ సర్టిఫికెట్లు, ఏటా ఆర్టీఏ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, వాహన తరుగుదల, మరమ్మతులు, ఏడాదికోసారి యాప్ ఆధారిత సంస్థలకు చెల్లించాల్సిన వార్షిక రుసుములు ఇలా వారు సంపాదించిన సొమ్ములో 80 శాతం వాహన నిర్వహణకే ఖర్చు చేస్తున్నారు. మరోవైపు క్యాబ్‌లు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసే ప్రయాణీకులకు సంస్థలు అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. దీనితో యాప్ ఆధారిత సంస్థలకు వినియోగదారులు పెరుగుతుంటే, రైడర్లు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారు.

వన్‌సైడ్ వెర్షన్...

యాప్ బేస్డ్ కార్పొరేట్ సంస్థలు పూర్తిగా తమ వినియోగదారులను సంతృప్తి పరిచేందుకే పనిచేస్తున్నాయనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. ఈ సంస్థల కార్యాలయాలు ఏవీ స్థానికంగా అందుబాటులో ఉండవు. కాల్ సెంటర్లే దిక్కు. తమ సమస్యల్ని ఏకరువు పెట్టుకొనేందుకు డ్రైవర్లు... 'ఊబర్' హైదరాబాద్ శాఖ



కార్యాలయంలో బౌన్సర్లను దాటుకొని వెళ్లడం అసాధ్యం. వెళ్లినా వారి నుంచి ఎలాంటి హామీ, ఆర్థిక చేయూత ఉండట్లేదని డ్రైవర్లు వాపోతున్నారు. ఇక 'ఓలా' సంస్థ ఆఫీసు బెంగలూరులో ఉంది. అక్కడకు వెళ్లి ఫిర్యాదు చేసేందుకు డ్రైవర్లు ఇష్టపడరు. కార్పొరేట్ మాయాజాలంలో భాగంగా కంపెనీలు తమ కార్యకలాపాలు సాగే రాష్ట్రాల్లో శాఖల్ని స్థాపించకుండా, ఇతర రాష్ట్రాల్లో ఏర్పాటు చేస్తాయి. ఫిర్యాదుల్ని ఫిల్టర్ చేయడమే దీని వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తుంది. వినియోగదారులు డ్రైవర్లపై ఉద్దేశ్యపూర్వకంగా ఏదైనా ఫిర్యాదు చేస్తే, తక్షణం స్పందించి, డ్రైవర్ ఐడీని బ్లాక్ చేస్తారు. అదే డ్రైవర్ ప్రయాణీకుల నుంచి సమస్యలు ఎదుర్కొంటే, వాటి పరిష్కారానికి ఎలాంటి చొరవ చూపే వ్యవస్థ అక్కడ లేదు.

పేరుకే 'గో హోం'...

యాప్ ఆధారిత కార్పొరేట్ సంస్థలు ఇచ్చిన రైడ్‌లు ముగిశాక, డ్రైవర్ ఇంటికి తిరిగివెళ్ళేందుకు 'గో హోం' ఆప్షన్ ఉంటుంది. డ్రైవర్లతో ఒప్పంద పత్రాలపై సంతకాలు తీసుకొనేముందు ఈ ఆప్షన్‌ను నోటి మాటగా చెప్తారు. యాప్‌లో కూడా ఉంటుంది. కానీ ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చాక, డ్రైవర్ తన ఇంటి నుంచి చాలా దూరంలో ఉంటాడు. అలాంటి సమయంలో 'గో హోం' ఆప్షన్ ఎంచుకుంటే డ్రైవర్ ఇంటికి వెళ్లే దారిలోనే రైడ్‌ను ఇవ్వాలి. ఆ రైడ్ కోసం గంటల తరబడి ఎదురు చూసినా రాదు. దీంతో తప్పనిసరై, అంతదూరం నుంచి పెట్రోల్, డీజిల్ ఖర్చు చేసుకొని ఖాళీగా ఇంటికి రావల్సి వస్తుంది.

పార్కింగ్ దోపిడీ...

గ్రేటర్ హైదరాబాద్ సహా యాప్ బేస్డ్ కార్పొరేట్ సంస్థల సేవలు అందుబాటులో ఉన్న పట్టణాల్లో క్యాబ్‌లు, టూ వీలర్లకు ఎక్కడా పార్కింగ్ సౌకర్యాలు లేవు. ఓ రైడ్ అయిపోయాక, మరో రైడ్ వచ్చేవరకు రోడ్డు పక్కనే కార్లు నిలుపుకొని వెయిట్ చేయాలి. ఆ సమయంలో ట్రాఫిక్ పోలీసులు నో పార్కింగ్ ఫోటోలు తీసి, జరిమానాలు విధిస్తున్నారు. అలాగే సిగ్నల్ల దగ్గర జీబ్రా లైన్లు దాటినా జరిమానాల పేరుతో డ్రైవర్లను దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి వాటికి ఊబర్, ఓలా వంటి సంస్థలు ఏమాత్రం బాధ్యత వహించే పరిస్థితులు లేవు. రోజంతా కష్టపడి సంపాదించిన సొమ్ము ఒక్క ట్రాఫిక్ జరిమానాతో కొట్టుకుపోతోందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తాగుబోతుల వీరంగం

కొందరు ప్రయాణీకులు తప్పతాగి అర్థరాత్రుళు క్యాబ్‌లు బుక్ చేస్తారు. ఆ రైడ్‌ను క్యాన్సిల్ చేస్తే, క్యాబ్ డ్రైవర్‌కు పెనాల్టీ విధిస్తారు. ప్రయాణీకుడు తాగి ఉన్నాడని కాల్‌సెంటర్‌కు చెప్పినా, అటునుంచి ఎలాంటి సమాధానం రాదని డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక సందర్భాల్లో తాగుబోతు ప్రయాణీకులు తమ కార్లలోనే వాంతులు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని వాపోతున్నారు. మరికొందరు డబ్బులు ఇవ్వకుండా ఘర్షణ పడతారనీ, అలాంటి సమయాల్లో తమకు కార్పొరేట్ సంస్థల నుంచి ఎలాంటి భరోసా, భద్రత లభించట్లేదని చెప్తున్నారు.

ప్రభుత్వమే యాప్ రూపొందించాలి



పీ శ్రీకాంత్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్)

రవాణారంగంలో కార్పొరేట్ దోపిడీని నివారించేందుకు ప్రభుత్వమే స్వయంగా ఓ యాప్‌ను రూపొందించాలి. మూడేండ్లుగా మేం ఈ డిమాండ్ వినిపిస్తున్నాం. మాకు ఈ యాప్ ఉచితంగా ఏమీ వద్దు. 7 నుంచి 8 శాతం కమిషన్ ప్రభుత్వం తీసుకొని నిర్వహణ చేయాలి. దీనివల్ల ప్రభుత్వానికీ ఆదాయం వస్తుంది. డ్రైవర్లకూ అధిక ఆదాయం, రక్షణ లభిస్తాయి.

భారాలు భరించలేకున్నాం



షేక్ సలాఉద్దీన్, వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్

యాప్ ఆధారిత కార్పొరేట్ సంస్థల దోపిడీని భరించలేకున్నాం. దానికి తోడు ప్రభుత్వం కూడా ఇదే తరహా దోపిడీని కొనసాగిస్తోంది. గ్రీన్ ట్యాక్స్ గతంలో రూ.1,100 ఉండేది. ఇప్పుడు క్యాబ్‌ల సామర్థ్యాన్ని బట్టి రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు పెంచారు. రోడ్ ట్యాక్స్‌నూ భారీగా పెంచారు. క్యాబ్ డ్రైవర్ల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రభుత్వం కచ్చితంగా వీటికి పరిష్కారాలు చూపాలి.

తప్పట్లేదు...



సంతోష్, క్యాబ్ డ్రైవర్, మల్కాజ్‌గిరి

అప్పుచేసి క్యాబ్ కొన్నా. నెలంతా కష్టపడినా, కుటుంబాన్ని పోషించుకొనే స్థాయిలో ఆదాయం లేదు. ఈఎమ్ఐ, ప్రభుత్వ టాక్స్‌లు కట్టడానికే సరిపోతుంది. అగ్రిమెంట్ సమయంలో లాభాలను భారీగా చూపించారు. ఆ తర్వాత బుకింగ్స్ ఇవ్వడం తగ్గించి, కంపెనీ కమిషన్ పెంచుకున్నారు. దీంతో శారీరక శ్రమ పెరిగింది.

సొంత గిరాకీలు రావట్లేదు



అబ్దుల్ నయీం, క్యాబ్ డ్రైవర్, చాంద్రాయణగుట్ట

యాప్ బేస్డ్ కంపెనీల్లో కమిషన్ పెరగడంతో లాభాలు తగ్గాయి. బుకింగ్స్ తగ్గాయి. దీంతో రెండు నెలలు ఆ కంపెనీలకు దూరంగా ఉన్నా. కానీ వ్యక్తిగతంగా వచ్చే గిరాకీలు పూర్తిగా తగ్గిపోయాయి. కారు ఈఎమ్ఐ కట్టేందుకూ అప్పులు చేయాల్సి వచ్చింది. తప్పనిసరై మళ్లీ యాప్‌కు కనెక్ట్ కావాల్సి వచ్చింది. కష్టానికి తగిన ప్రతిఫలం లేదు. కానీ పనిచేయక తప్పట్లేదు.

ఇవేమి రేటింగ్స్ సామీ...!?

(మొదటిపేజీ తరువాయి)

- **2022వ సంవత్సరపు అంతర్జాతీయ ప్రజాస్వామ్య సూచికలో మన దేశానిది 46వ స్థానం. 2014లో భారత్ స్థానం 27. అంటే ప్రజాస్వామ్యానికి సంబంధించి మనం 19 స్థానాలు దిగజారాము. ఎన్నికల ప్రక్రియలు, ప్రభుత్వ పనితీరు, రాజకీయ భాగస్వామ్యం, రాజకీయ సంస్కృతి, పౌర హక్కుల పరిస్థితుల ఆధారంగా ఈ సూచికను నిర్ణయిస్తారు.**
- **2022వ సంవత్సరపు ప్రపంచ ఆకలి సూచికలో భారత్ 107వ స్థానంలో ఉంది. 2014లో మన స్థానం 55.**
- **ఆనందానికి సంబంధించిన ప్రపంచ సూచికలో సైతం మనం బాగా వెనుకబడ్డాము. ఈ సూచికలో మొత్తం 137 దేశాలను పరిగణనలోకి తీసుకోగా మన స్థానం 126. 2015లో భారత్ స్థానం 117. అంటే గత ఎనిమిది సంవత్సరాలలో దేశం 20 స్థానాలు దిగజారింది.**
- **2023వ సంవత్సరపు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో మొత్తం 181 దేశాలలో భారత్ స్థానం 161. 2014లో భారత్ 140వ స్థానంలో ఉంది. అంటే మీడియా స్వేచ్ఛకు సంబంధించిన ప్రపంచ రేటింగ్స్‌లో మనం గత తొమ్మిది సంవత్సరాలలో 41 స్థానాలు కిందికి దిగాము.**

ఈ విషయాలను గమనిస్తే ప్రధాని మోడీ చెబుతున్నట్లు ప్రపంచంలోని ప్రతి రేటింగ్ మన దేశాన్ని పొగడడం లేదు. వాస్తవానికి చాలా సూచికలలో 2014తో పోలిస్తే... అంటే మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత్ దిగజారింది. అన్ని రేటింగ్ సంస్థలూ మన దేశాన్ని గొప్పగా చూపిస్తున్నాయంటున్న ప్రధాని వాదనలో ఏ మాత్రం వాస్తవం లేదని అర్థమవుతోంది కదా!

నెహ్రూ మెమోరియల్ పేరు మార్పు

- తొలి ప్రధాని పేరును తొలగించిన కేంద్రం

న్యూఢిల్లీ : ఢిల్లీలోని నెహ్రూ మెమోరియల్ పేరును ప్రధానమంత్రుల స్మారక చిహ్నంగా మోడీ ప్రభుత్వం మార్చి వేసింది. బుధవారం నుంచి కొత్త పేరు అమలులోకి వచ్చింది. నెహ్రూ మరణానం తరం అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆయన నివాసాన్ని స్మారకచిహ్నంగా మార్చింది. కానీ ఇప్పుడు ప్రధాన మంత్రుల సంగ్రహాలయంగా మోడీ ప్రభుత్వం మార్చిది.

చరిత్రను వక్రీకరించడమే : కాంగ్రెస్

నెహ్రూ మెమోరియల్ మ్యూజియం మరియు లైబ్రరీ (ఎన్ఎంఎంఎల్) పేరు మార్పుపై కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ చర్య చరిత్రను వక్రీకరించడమేనని తెలిపింది. ప్రధాని మోడీ దృష్టిలో పి అంటే ప్రాముఖ్యత లేనిది, అల్పమైనది అని అర్థమని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

నెహ్రూ వారసత్వాన్ని తిరస్కరించడం, వక్రీకరించడం, పరువుతీయడం, నాశనం చేయడం అనే అజెండాతో బీజేపీ




ఉందని విమర్శించారు. ప్రజాస్వామ్య, లౌకిక, శాస్త్రీయ పునాదులను నిర్మిచడంలో ఆయన సాధించిన అత్యున్నత విజయాలను ఎప్పటికీ ఎవరూ చెరిపివేయలేరని అన్నారు.

పొంచివున్న ప్రమాదం!

'పునర్విభజన'తో మైనారిటీల ప్రయోజనాలకు విఘాతం

● ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలుగా ముస్లిం ప్రాంతాలు ● అసోం వేదికగా తొలి అడుగు

అసోంలో నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఎన్నికల కమిషన్ విడుదల చేసిన తుది ఆదేశాలపై ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. మార్పులపై అధికార బీజేపీ సంతోషం వ్యక్తం చేస్తుంటే అనేక సంఘాలు, పార్టీలు మాత్రం నిరసన ధ్వనులు వినిపిస్తున్నాయి. పునర్విభజన ప్రక్రియ ముస్లింల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని పాత్రికేయులు, విద్యావేత్తలు, హక్కుల కార్యకర్తలు ముక్తకంఠంతో అభిప్రాయపడుతున్నారు. దేశంలోని ముస్లింలు ఓటు అనే ఆయుధం ద్వారా తమ ప్రతినిధిని ఎన్నుకోకుండా నిలువరించడమే పునర్విభజన కసరత్తు ప్రధాన ఉద్దేశమని సచార్ కమిటీ నివేదిక 2006లోనే వేలెత్తి చూపింది. ఇప్పుడు అసోంకు సంబంధించి ఇచ్చిన ఆదేశాలను గమనిస్తే ముస్లింల ప్రాబల్యం అధికంగా ఉన్న ప్రాంతాలను విడగొట్టి, వారి ఓటుకు విలువ లేకుండా చేయడానికి కుట్ర జరిగినట్లు అర్థమవుతోంది. మరికొన్ని ముస్లిం ప్రాంతాలను ఉద్దేశపూర్వకంగానే ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలుగా ప్రకటించారు.



న్యూఢిల్లీ : నియోజకవర్గాల పునర్విభజనచర్యతో మైనారిటీలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. తన 'దూరాలోచన'లో భాగంగా ముందుగా అసోంను ప్రయోగ వేదికగా మలచుకుంటున్న మోడీ ప్రభుత్వం, రాబోయే రోజులలో దేశవ్యాప్తంగా జరగబోయే పునర్విభజన కసరత్తులో ఇదే సూత్రాన్ని అమలు చేస్తే అప్పుడు మైనారిటీల పరిస్థితి ఏమవుతుంది?

సచార్ కమిటీ ఏం తేల్చింది?

ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో షెడ్యూల్డ్ కులాలకు రిజర్వ్ చేసిన స్థానాలకు సంబంధించిన సమాచారాన్ని సచార్ కమిటీ కూలంకషంగా విశ్లేషించింది. ఈ రాష్ట్రాలలో ముస్లిం జనాభా గణనీయంగా ఉంది. ఆయా రాష్ట్రాలలో పునర్విభజన కమిషన్ ఎస్సీలకు రిజర్వ్ చేసిన నియోజకవర్గాలలో ముస్లింలు గణనీయమైన సంఖ్యలో నివసిస్తున్నారని సచార్ కమిటీ తేల్చింది. కొన్ని నియోజకవర్గాలలో అయితే వీరి జనాభా 50% దాటింది కూడా. మరికొన్ని చోట్ల షెడ్యూల్డ్ కులాల జనాభా కంటే ఎక్కువగా ఉంది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న స్థానాలను రిజర్వ్‌డ్ కేటగిరీ నుండి తొలగించారు. దీనిని బట్టి అర్థమవుతోందేమంటే పునర్విభజన కమిషన్ ఉద్దేశపూర్వకంగానే ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలను రిజర్వ్‌డ్ స్థానాల జాబితాలో చేర్చింది. తద్వారా వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని, ప్రాభవాన్ని తగ్గించింది. ప్రజాస్వామిక సంస్థలలో ముస్లిం ప్రాతినిధ్యాన్ని నీరుకార్చింది.

కమిటీ సూచనలివే...

భవిష్యత్తులో జరిపే పునర్విభజన ప్రక్రియలలో ఇటువంటి లోపాలు జరగకుండా నివారించాలని సచార్ కమిటీ సూచించింది. వాస్తవానికి నియోజకవర్గాల పునర్విభజనను, ముస్లింల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే దాని ఉద్దేశాన్ని జస్టిస్ సచార్ స్వయంగా నివేదికలో ముందుమాటలోనే ప్రస్తావించారు. మైనారిటీ జనాభా అధికంగా నివసిస్తున్న ప్రాంతాలను ఎస్సీలకు రిజర్వ్ చేయవద్దని, పునర్విభజన ప్రక్రియను చట్టబద్ధంగా, న్యాయ సమ్మతంగా చేపట్టాలని కమిటీ కోరింది. ఈ సూచనను అమలు చేసి ఉంటే దేశంలో మైనారిటీల రాజకీయ ప్రాతినిధ్యం పెరిగి సముచితంగా ఉండేది. అయితే దురదృష్టవశాత్తూ అలా జరగలేదు. ప్రస్తుతం పార్లమెంటులోనూ, రాష్ట్రాల శాసనసభలలోనూ ముస్లిం ప్రతినిధులు కేవలం 4% మంది మాత్రమే. మైనారిటీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు మరిన్ని వ్యూహాలు రూపొందించాలని సచార్ కమిటీ అభిప్రాయపడింది.

ఏం చేశారు?

దేశంలోని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల సరిహద్దులు నిర్ణయించడం పునర్విభజన కమిషన్ విధి. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన తర్వాత చేపట్టే పునర్విభజన ప్రక్రియ అన్ని నియోజకవర్గాలలో జనసంఖ్య దాదాపు సమానంగా ఉండేలా చూస్తుంది. నియోజకవర్గాల సరిహద్దులను నిర్ణయించడానికి 1952, 1963, 1972 సంవత్సరాలలో కమిషన్లను ఏర్పాటు చేశారు. అయితే 1970వ దశకం నుండి 2001 వరకూ సరిహద్దుల నిర్ణయాన్ని నిలిపేశారు. దీంతో 1974 నుండి 2007 వరకూ ఎస్సీ స్థానాలు సహా అనేక నియోజకవర్గాలలో ఎటువంటి మార్పులు జరగలేదు. అసోంలో పునర్విభజనకు సంబంధించి జూన్‌లో ముసాయిదా ప్రతిపాదనను విడుదల చేశారు. ఆ తర్వాత ఇటీవలే దీనిపై తుది ఆదేశాలు జారీ అయ్యాయి. పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల సంఖ్యలో ఎలాంటి మార్పులు చేయకుండానే తాజాగా సరిహద్దులను నిర్ణయించాలని సిఫారసు చేశారు. ముసాయిదా ప్రకారం 30 నియోజకవర్గాల రూపురేఖలు మారుస్తారు. కొత్తగా 26 నియోజకవర్గాలు ఏర్పడతాయి. అయితే రాష్ట్రంలో ముస్లింలు అధికంగా నివసిస్తున్న నియోజకవర్గాల సంఖ్య 29 నుండి 22కు తగ్గిపోతుందని ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ముస్లిం జనాభా అధికంగా ఉన్న నియోజకవర్గాలను ఉద్దేశపూర్వకంగానే తొలగించడంపై రాష్ట్రంలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నియోజకవర్గాలకు ప్రస్తుతం బెంగాలీ మూలాలు ఉన్న ముస్లిం సమాజానికి చెందిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గాలను కొత్తగా ఏర్పాటు చేసే స్థానాలలో విలీనం చేయడమో లేదా వేరే స్థానాలలో కలపడమో చేస్తారు. వీటిలో హిందూ జనాభా గణనీయంగా ఉంది. 1971 ఎన్నికల సమయంలో బారక్ లోయలో 15 అసెంబ్లీ స్థానాలు ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్యను భౌగోళిక మార్పులను కారణంగా చూపుతూ 13కు తగ్గించారు. దీనికితోడు అనేక నియోజకవర్గాల పేర్లను మార్చారు. ముస్లిం జనాభా గణనీయంగా ఉన్న మూడు నియోజకవర్గాలను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించారు. ముస్లింలు, క్రైస్తవులు వంటి మైనారిటీలకు ఎస్సీ హోదా కల్పించకపోవడంతో వారు ఈ స్థానాలలో పోటీ చేసేఅవకాశం కోల్పోయారు. 2011 జనాభా లెక్కల ప్రకారం అసోం జనాభాలో ముస్లింలు 34%గా ఉన్నారు. వీరిలో నాలుగింట మూడో వంతు బెంగాలీ ముస్లింలే. వీరినే బంగ్లాదేశ్ నుండి వలస వచ్చిన వారంటూ ముద్ర వేసి అవమానిస్తున్నారు.

మైనారిటీలకు అన్యాయం



బీజేపీ పాలనలో అసోంలో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ముస్లింల హక్కులు, వారి రాజకీయ ప్రాతినిధ్యంపై ప్రతికూల ప్రభావం చూపింది. దేశంలో జనగణన జరిగిన తర్వాత ఎన్నికల కమిషన్ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపడుతుంది. ఇది దేశ రాజకీయ చిత్రాన్ని రూపొందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇక్కడే మైనారిటీలకు తీరని అన్యాయం జరుగుతోంది. దేశంలో...ముఖ్యంగా అసోంలో నివసిస్తున్న ముస్లిం సమాజం సామాజికంగా, సాంస్కృతికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. వారిలో అభద్రతాభావం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. మతోన్మాద శక్తులు విజృంభించి మైనారిటీలపై అకృత్యాలు, అఘాయిత్యాలకు పాల్పడుతున్నాయి. ముస్లిం మహిళల పరిస్థితి మరింత దుర్భరంగా ఉంటోంది. ఇక విద్య, ఆరోగ్యం వంటి కనీస సౌకర్యాలు ముస్లింలకు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. కేంద్రంలోనూ, వివిధ రాష్ట్రాలలోనూ బీజేపీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీలపై విద్వేష ప్రచారం తారాస్థాయికి చేరింది. ఇలాంటి పరిస్థితులలో అసోంలో పునర్విభజన ప్రక్రియ పారదర్శకంగా జరగకపోతే ముస్లింలు రాజకీయ ముఖచిత్రం నుండి అదృశ్యమయ్యే ప్రమాదం పొంచి ఉంది.

ఇంగ్లండ్ సంచలనం



● ఆసీస్‌ను ఓడించి తొలిసారి ఫైనల్‌కు
● ఫిఫా మహిళల ప్రపంచకప్



సిడ్నీ: ఫిఫా మహిళల ప్రపంచకప్‌లో మరో సంచలనం నమోదైంది. ఆతిథ్య ఆస్ట్రేలియాకు ఝలక్ ఇచ్చి ఇంగ్లండ్ మహిళల జట్టు తొలిసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన సెమీఫైనల్లో ఇంగ్లండ్ 3-1 గోల్స్ తేడాతో ఆసీస్‌పై విజయం సాధించింది. ఇంగ్లండ్ తరఫున లారెన్ హెంప్, ఎల్లా టూనె, అలీసియారుసో ఒక్కో గోల్ కొట్టారు. 'మేము ఫైనల్‌కు వెళ్లామంటే నమ్మశక్యం కావడం లేదు. టోర్నమెంట్ చాంపియన్‌గా నిలిచినంత సంతోషంగా ఉంది. ఈ స్టేడియం నిజంగా ఓ అద్భుతం. ఇది కష్టమైన మ్యాచ్. ఆటగాళ్లంతా గొప్పగా ఆడారు. దాంతో, మా గెలుపు సాధ్యమైంది' అని ఇంగ్లండ్ జట్టు మేనేజర్ సరీనా వీగ్మన్ వెల్లడించారు. ఆట ఆరంభమైన 35వ ని.లో టూనే గోల్ కొట్టింది. దాంతో ఇంగ్లండ్ 1-0తో ఆధిక్యంలోకి నిలిచింది. రెండో అర్ధభాగం 71వ నిమిషంలో ఆస్ట్రేలియా ప్లేయర్ సామ్ కెర్ గోల్ చేయడంతో స్కోర్ 1-1తో సమం అయింది. ఆ తర్వాత లారెన్, అలీసియా వరుస గోల్స్‌తో ఆసీస్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. చివర్లో ఆతిథ్య ఆసీస్ జట్టు ఎంత ప్రయత్నించినా గోల్ చేయలేకపోయింది. దాంతో, సొంత గడ్డపై ఫైనల్ చేరాలన్న ఆసీస్ కలలు అడియాశలయ్యాయి. ఇంగ్లండ్, స్పెయిన్ జట్లు ఆగస్టు ఆదివారం (20న) టైటిల్ పోరు జరగనుండగా.. 3వ స్థానం కోసం ఆస్ట్రేలియా-స్వీడన్ జట్ల మధ్య శనివారం పోటీ జరగనుంది.

పృథ్వీ షా ఔట్..

గాయంతో వన్డే కప్‌కు దూరం

నార్తంప్టన్ షైర్‌కు ఎదురుదెబ్బ

లండన్: వన్డే కప్‌లో బ్యాట్ ఝళిపిస్తున్న భారత స్టార్ క్రికెటర్ పృథ్వీ షా గాయ పడ్డాడు. మంగళవారం డుర్హం జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా షా మోకాలికి గాయం అయ్యింది. మొదట్లో చిన్న గాయమే అనుకున్నా.. స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉందని తేలింది. దాంతో, భారత క్రికెట్ బోర్డు వైద్య బృందానికి పృథ్వీ షా ఈ విషయం తెలియ చేశాడు. దీంతో నార్తంప్టన్‌షైర్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ఈ మేరకు ఆ ఫ్రాంచైజీ ఓ ప్రకటనలో.. 'ఇది మాకు నిజంగా పెద్ద షాక్. అద్భుత ఆటతో పృథ్వీ మా క్లబ్‌పై ప్రభావం చూపాడు. ఒకవేళ అతడు మిగతా మ్యాచ్‌లకు దూరమైతే అది మాకు పెద్ద ఎదురుదెబ్బ' అని నార్తంప్టన్‌షైర్ హెడ్‌కోచ్ జాన్ సాడ్లర్ తెలిపాడు. ఈ టోర్నమెంట్‌లో సోమర్‌సెట్‌పై డబుల్ సెంచరీ(244), డుర్హంజట్టుపై సెంచరీ(125 నాటౌట్)తో చెలరేగాడు.

అంతర్జాతీయ క్రికెట్‌కు వాహబ్ రియాజ్ గుడ్‌బై


కరాచీ: అంతర్జాతీయ క్రికెట్‌కు పాకిస్తాన్ ఎడమచేతివాటం పేసర్ వాహబ్ రియాజ్ వీడ్కోలు పలికాడు. ట్విటర్ వేదికగా వహాబ్ రియాజ్.. అద్భుతమైన ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నా. అంతర్జాతీయ క్రికెటర్‌గా నా ఎదుగుదలకు కృషి చేసిన పాకిస్తాన్ క్రికెట్‌బోర్డుకు, నా కుటుంబం, కోచ్‌లు, మెంటార్స్, సహచర ఆటగాళ్లు.. నాకు అండగా నిలిచిన అభిమానులు, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఫ్రాంచైజీ క్రికెట్‌లో కొనసాగాలని నిర్ణయించుకున్నా.. రెండేళ్లుగా రిటైర్మెంట్ గురించి ఆలోచిస్తున్నా. నా దేశం తరఫున శక్తివంచన లేకుండా ఆడా' అని పేర్కొన్నాడు. 2010 ఆగస్టులో ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన రియాజ్ 2020 డిసెంబర్‌లో న్యూజిలాండ్‌తో చివరి మ్యాచ్ ఆడాడు.

టాప్‌లోనే సూర్యకుమార్

ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల



దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ తన అగ్రస్థానాన్ని నిలుపుకున్నాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ (907 పాయింట్లు) టాప్‌లో నిలువగా.. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ఏకంగా 43 స్థానాలను మెరుగుపర్చుకుని 25వ ర్యాంక్‌కు ఎగబాకాడు. ఇక టాప్ -10లో సూర్యకుమార్ మినహా మరే భారత క్రికెటర్‌కు చోటు దక్కలేదు. రెండో ర్యాంక్‌లో ఉన్న మహమ్మద్ రిజ్వాన్ (811)కు సూర్యకుమార్ పాయింట్ల వ్యత్యాసం భారీగానే ఉంది. విండీస్ పర్యటనలో అంతర్జాతీయ కెరీర్‌లో అరంగేట్రం చేసిన తిలక్ వర్మ(509పాయింట్లు) 46వ స్థానం, యశస్వి జైస్వాల్(395పాయింట్లు) 88వ ర్యాంక్‌లో నిలిచారు. ఇక బౌలర్ల జాబితాలో టాప్-10లో ఏ బౌలర్ చోటు దక్కించుకోలేకపోయాడు. ఆల్‌రౌండర్ జాబితాలో హార్దిక్ పాండ్యా (250 పాయింట్లు) రెండో స్థానంలో నిలిచాడు.



నాగార్జున

ఈ నెల 29న అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున పుట్టినరోజు. తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అప్‌డేట్‌ల కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇదొక బిగ్ అకేషన్. ఆయన బర్త్‌డేకి అభిమానులతో పాటు సినీ ప్రియులకు కూడా సర్ప్రైజ్ ఇస్తున్నారు. నాగార్జున

నాగ్ బర్త్‌డే గిఫ్ట్‌గా మన్మథుడు రీ రిలీజ్

నటించిన ఎవర్‌గ్రీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన్మథుడు'. నాగర్జున బర్త్ డే సందర్భంగా ఈ చిత్రం ఈనెల 29న రీ-రిలీజ్ కానుంది. 'మన్మథుడు'లో నాగార్జున ఒక యాడ్ ఏజెన్సీ మేనేజర్ అభి పాత్రను పోషించారు. ఏవో కారణాల వలన అమ్మాయిలను ఇష్టపడని పాత్రలో అలరించారు. ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ కథ, మాటలు అందించగా, కె విజయ భాస్కర్ స్క్రీన్ ప్లే రాసి, దర్శకత్వం వహించారు ఆహ్లాదకరమైన వినోదం, అందమైన ప్రేమకథ, హృదయాన్ని హత్తుకునే కుటుంబ భావోద్వేగాలతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు చేసి, ఆల్ టైమ్ బ్లాక్‌బస్టర్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ సినిమా రీ-రిలీజ్‌లో కూడా భారీ వసూళ్లను రాబట్టడం ఖాయమనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు.

ఈ చిత్రంలో సోనాలి బింద్రే కథానాయికగా నటించగా, అన్షు మరో కథానాయికగా నటించారు. బ్రహ్మానందం, సునీల్, ధర్మవరపు సుబ్రహ్మణ్యం తదితర హాస్యనటులు అలరించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం కూడా సినిమా విజయంలో కీలకపాత్ర పోషించింది. నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మించింది.

అందరూ మంచి సినిమా అంటారు

సయ్యద్ సోహైల్ రియాన్, రూపా కొడవాయుర్ జంటగా మైక్ మూవీస్ బ్యానర్ పై అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి, రవీందర్ రెడ్డి సజ్జల నిర్మించిన సినిమా 'మిస్టర్ ప్రెగ్నెంట్'. శ్రీనివాస్ వింజనంపాటి దర్శకుడు. ఈ మూవీ ఈ నెల 18న విడుదలవుతోంది. నైజాం ఏరియాలో ఈ సినిమాను ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. సినిమా విడుదల సందర్భంగా దర్శకుడు శ్రీనివాస్ వింజనం పాటి మీడియాతో ముచ్చటించారు.



శ్రీనివాస్ వింజనంపాటి

● మాది ఒంగోలు. సాఫ్ట్ ఇంజనీర్‌గా పనిచేస్తుండేవాడిని. కెనడాలో ఉన్నప్పుడు ఒక షార్ట్ ఫిలిం చేశాను. దానికి అవార్డ్ వచ్చింది. నా ఫ్రెండ్, నిర్మాత రవీందర్ రెడ్డికి కథ చెప్పాను. ఆయన ద్వారా మరో నిర్మాత అప్పిరెడ్డికి స్టోరీ వినిపించాం. ఆయనతోపాటు వాళ్ల ఫ్యామిలీ, అలాగే ఫ్రెండ్స్ ఫ్యామిలీస్‌లోని కొంతమంది మహిళలకు కథ చెప్పించారు. వాళ్లందరూ ఈ కథ విని ఎమోషనల్ అయ్యారు. అంతేకాదు ఈ సినిమా చేయమని వారంతా సజెస్ట్ చేశారు. అలా ఈ ప్రాజెక్ట్ ఒకే అయ్యింది.

● సోహెల్ నాకు ఫ్రెండ్. ఈ కథ గురించి అతనికి తెలుసు. ప్రాజెక్ట్ సెట్ అయ్యేటప్పటికి తను బిగ్‌బాస్‌కు వెళ్లాడు. ఆ ప్రోగ్రామ్‌లో అతనికి మంచి పేరొచ్చి ఫేమస్ అయ్యాడు అతను చాలా బాగా నటించాడు. రూపా కొడవయూర్ తెలుగు అమ్మాయి కావడం వల్ల ఎమోషన్స్ చక్కగా పలికించింది. కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్స్ చూపించింది. ఆమె డాక్టర్ కావడం కూడా ఈ క్యారెక్టర్‌కు బాగా ఉపయోగపడింది.


● నా పర్సనల్ లైఫ్‌లోని ఈవెంట్స్ కొన్ని ఈ చిత్ర కథ రాసేందుకు స్ఫూర్తినిచ్చాయి. నా వైఫ్ ప్రీ మెచ్యూర్ బేబీకి జన్మనిచ్చింది. ఆ బేబీని బాగా చూసుకునేందుకు ఆమె ఎంత కష్టపడిందో ప్రత్యక్షంగా చూశాను. థామస్ అనే మేల్ ప్రెగ్నెంట్ యూఎస్‌లో ఉన్నాడని పేపర్‌లో చదివాను. అప్పటి నుంచి ఈ తరహా కథ రాశాను.

● ప్రెగ్నెన్సీ టైమ్‌లో మహిళ కష్టాన్ని చూపిస్తే ఆర్ట్ ఫిలిం అవుతుంది. అలా కాకుండా ఈ సినిమాను కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మంచి లవ్ స్టోరితో కలిపి చేశాం. అయితే మేల్ ప్రెగ్నెంట్ అనగానే అందరూ వింతగా రియాక్ట్ అవుతారు. ప్రేక్షకులు కూడా అలాగే మొదట సర్‌ప్రైజ్ అవుతారు కానీ ఇందులోని ఎమోషన్స్‌కు కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాం. 100 మంది ప్రెగ్నెంట్ వుమెన్‌కు స్పెషల్ షో వేస్తున్నాం.

● ఈ సినిమాకు శ్రావణ్ భరద్వాజ్ మ్యూజిక్ అస్సెట్ అవుతుంది. అలాగే నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ పూడి ఎడిటింగ్ మంచి టెక్నికల్ సపోర్ట్ ఇచ్చాయి. ట్రైలర్ అందరికీ నచ్చింది. సినిమా మీద కూడా నమ్మకంతో ఉన్నాం. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఒక మంచి సినిమా చేశామనే పేరొస్తుంది. ఇప్పుడే కాదు పదేళ్ల తర్వాత మా సినిమా చూసినా ఇష్టపడతారు. క్యారెక్టర్స్ ఇంట్రడక్షన్ తర్వాత హీరో, హీరోయిన్ల క్యారెక్టర్‌లతో ప్రేక్షకులంతా ట్రావెల్ అవుతారు. ఇంటర్వెల్ బ్యాంగ్ కు గూస్ బంప్స్ వస్తాయి. క్లైమాక్స్ 45 మినిట్స్ సీట్స్ నుంచి కదలకుండా చూస్తారు. అమ్మాయి కోసం అబ్బాయి, అబ్బాయి కోసం అమ్మాయి చూడాల్సిన సినిమా ఇది. యూఎస్‌లో 100 ప్లస్ థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది.

నవచిత్రం

ఎదకు ఒక గాయం..



విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ, సమంత హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ఖుషి'. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. మనసుకు హత్తుకునే ప్రేమకథతో లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు శివ నిర్వాణ ఈ చిత్రాన్ని రూపొందించారు. సెప్టెంబర్ 1న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ అయ్యేందుకు రెడీ అవుతోంది.

రిలీజ్ డేట్ దగ్గరకు వస్తుండటంతో సినిమా ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. రీసెంట్‌గా నిర్వహించిన మ్యూజిక్ కన్సర్ట్ సూపర్ రెస్పాన్స్ తెచ్చుకుంది.

ఈ కన్సర్ట్‌లో పాల్గొన్న ఆడియెన్స్ కోసం ఎక్స్‌క్లూజివ్‌గా 'ఖుషి' నాలుగో పాటను వినిపించారు. 'ఎదకు ఒక గాయం..' అంటూ సాగే ఈ లిరికల్ సాంగ్‌ను ఐదు భాషల్లో నేటి (గురువారం) సాయంత్రం 6.03 నిమిషాలకు రిలీజ్ చేయబోతున్నారు. సినిమాలో లవ్ పెయిన్ తెలిపే ఎమోషనల్ పాటగా దీన్ని చిత్రీకరించారు. భారీ అంచనాలతో వస్తున్న ఈ సినిమా తప్పకుండా ఆ అంచనాలను రీచ్ అయ్యేలా ఉంటుందనే దీమాతో దర్శక, నిర్మాతలు ఉన్నారు. జయరాం, సచిన్ ఖేడేకర్, మురళీ శర్మ, లక్ష్మీ అలీ, శరణ్య పొన్ వణ్నన్, రోహిణి, వెన్నెల కిషోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, శరణ్య ప్రదీప్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్ట్ : ఉత్తర కుమార్, చంద్రిక, ఫైట్స్ : పీటర్ హెయిన్, రచనా సహకారం : నరేష్ బాబు.పి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : దినేష్ నరసింహన్, ఎడిటర్ : ప్రవీణ్ పూడి, ప్రొడక్షన్ డిజైనర్ : జయశ్రీ లక్ష్మీనారాయణన్, మ్యూజిక్ డైరెక్టర్ : హిషామ్ అబ్దుల్ వాహబ్, సి.ఇ.ఓ : చెర్రీ, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : జి.మురళి, కొరియోగ్రఫీ : శివ నిర్వాణ, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం : శివ నిర్వాణ.

యాక్షన్ ఎంటర్‌టైనర్



రామ్, శ్రీలీల

రామ్ పోతినేని, బోయపాటి శ్రీను కాంబోలో రూపొందుతున్న పాన్ ఇండియా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద- ది ఎటాకర్'. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంది. దీంతో సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాల జోరుని మేకర్స్ పెంచారు. ఇందులో రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించగా, తమన్ స్కోర్ చేసిన ఫస్ట్ సింగిల్ మ్యూజిక్ చార్ట్‌లలో టాప్‌లో ఉంది. తాజాగా చిత్రంలోని సెకండ్ సింగిల్‌కి సంబంధించి మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. ఈనెల 18న 'గందారబాయ్..' అంటూ సాగే రెండో పాటని విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో రామ్, శ్రీలీల పార్టీ వేర్‌లో కలర్‌ఫుల్‌గా కనిపించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ డిటాకే కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎడిటింగ్ : తమ్మిరాజు

పాట క్లాస్ సినిమా మాస్..

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలు గోదావరి డెల్టా నేపథ్యంలో పీరియడ్-గ్యాంగ్‌స్టర్-డ్రామాగా రూపొందుతున్న చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. యువ కథానాయకుడు విశ్వక్ సేన్ మునుపెన్నడూ చూడని గ్రే పాత్రలో కనిపించనున్నారు. క్రూరమైన, నేరపూరితమైన చీకటి సామ్రాజ్యంలో సామాన్యుడి నుంచి సంపన్నుడిగా ఎదగాలని కోరుకునే వ్యక్తి కథగా ఈ సినిమా తెరకెక్కుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన 'డీజే టిల్లు' చిత్రంతో 'రాధిక'గా ఎంతో పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్నారు. నటి అంజలి కీలక పాత్ర పోషిస్తున్నారు.



నేహాశెట్టి, విశ్వక్‌సేన్

యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఆయన స్వర కల్పనలో హృదయాన్ని హత్తుకునే మొదటి గీతం 'సుట్టంలా సూసి' బుధవారం మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన వేడుకలో విడుదలైంది. సంగీత దర్శకులు యువన్ శంకర్ రాజా మాట్లాడుతూ, 'ఈ పాట మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. దర్శకులు కృష్ణచైతన్య స్వతహాగా గీత రచయిత అయినప్పటికీ మరొకరికి అవకాశం ఇవ్వడం గొప్ప విషయం. ఇంత మంచి సినిమాలో భాగంగా ఆనందంగా ఉంది' అని అన్నారు.

కథానాయిక నేహా శెట్టి మాట్లాడుతూ, "సితార బ్యానర్ నాకు 'డీజే టిల్లు' రూపంలో ఫస్ట్ బ్లాక్ బస్టర్ ఇచ్చారు. ఈ సినిమా ద్వారా మరో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు' అని తెలిపారు.

'యువన్‌కి నేను పెద్ద అభిమానిని. ఇది నాకు ఫ్యాన్ బాయ్ మూమెంట్. ఆయనతో కలిసి పనిచేసే అవకాశమిచ్చిన మా నిర్మాతలకు కృతజ్ఞతలు. యువన్ సంగీతం, అనురాగ్ కులకర్ణి గాత్రం, శ్రీ హర్ష సాహిత్యం తోడై ఈ పాట ఎంతో అందంగా వచ్చింది' అని దర్శకుడు కృష్ణ చైతన్య అన్నారు. శ్రీకరా స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ఉప్పులూరి, గోపీచంద్ ఇన్నమూరి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 8 న విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

నేను యువన్ సంగీతానికి పెద్ద అభిమానిని. ఆయన స్వరపరిచిన ఎన్నో పాటలు ఏళ్ల తరబడి వింటూనే ఉంటాం. నాగ వంశీ నిర్మాణంలో సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాం. ఈ పాట సాఫ్ట్‌గా ఉంటుంది. కానీ సినిమా మాత్రం మాస్‌గా ఉంటుంది. థియేటర్లలో ఒక్కొక్కరికి శివాలెత్తి పోతుంది.

- హీరో విశ్వక్ సేన్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బాలికలకు విద్యను నిరాకరిస్తున్న తాలిబన్ పాలకులను ఐసిసి విచారించాలి

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత గార్డన్ బ్రౌన్

ఐక్యరాజ్య సమితి : ఆఫ్ఘన్ బాలికలు, మహిళలకు విద్య, ఉపాధిని నిరాకరిస్తూ తాలిబన్ నేతలు పాల్పడిన నేరాలకు గానూ వారిని అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసిసి) ప్రాసిక్యూట్ చేయాలని అంతర్జాతీయ విద్యా విభాగానికి ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత గార్డన్ బ్రౌన్ పేర్కొన్నారు. తాలిబన్లు ఆఫ్ఘనిస్తాన్‌ను స్వాధీనం చేసుకుని 15వ తేదీతో రెండేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా ఆయన ఆన్‌లైన్ పత్రికా సమావేశంలో మాట్లాడారు.


ఈనాడు ప్రపంచంలో మహిళలు, బాలిక హక్కులు తీవ్రంగా ఉల్లంఘించబడుతున్నాయంటే అందుకు పాలకులే బాధ్యత వహించాలని అన్నారు. విద్య, ఉపాధిలను నిరాకరించడమంటే అది లింగ వివక్ష కిందకు వస్తుందని, దాన్ని మానవాళికి వ్యతిరేకంగా జరిగిన నేరంగా చూడాల్సి వుంటుందని అన్నారు. ఈ మేరకు ఐసిసి ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్‌కు లీగల్ ఒపీనియన్‌ను పంపినట్లు చెప్పారు. అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఈ అంశంపై దర్యాప్తు జరపాలని కోరారు. 1996 నుండి 2001 వరకు ఆఫ్ఘనిస్తాన్‌ను పాలించినపుడు కూడా తాలిబన్లు ఇలాగే ఇస్లామిక్ చటాద్దనికి కఠినమైన భాష్యం చెబుతూ మహిళలపై ఆంక్షలు విధించారు.

ఆరవ గ్రేడ్ తర్వాత ఆడపిల్లలు స్కూలుకు వెళ్లరాదని, ఉద్యోగాలు చేయకూడదని, బహిరంగ ప్రదేశాలకు, జిమ్‌లకు, బ్యూటీ సెలూన్లకు వారు వెళ్లరాదని నిషేధం విధించారు. కాందహార్‌లో తాలిబన్ సుప్రీం నేత హిబతుల్లా అఖుంద్జాను కలిసేందుకు ముస్లిం మత పెద్దల ప్రతినిధి బృందాన్ని పంపాల్సిందిగా బ్రౌన్ ముస్లిం దేశాలను కోరారు. మహిళలకు విద్య, ఉపాధులను నిషేధించాలని ఖురాన్‌లో ఎక్కడా పేర్కొనలేదని ఆయనకు వివరించాలని, వెంటనే ఆ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరాలని ఆయన సూచించారు. తాలిబన్ల ప్రభుత్వంలోనే ఈ అంశంపై చీలిక వున్నట్లు కనిపిస్తోందని అన్నారు. విద్యా శాఖలో, ప్రభుత్వంలో చాలా మంది బాలికల విద్యా హక్కులు పునరుద్ధరించాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇదిలావుండగా, బాలికల విద్యపై ప్రస్తుతమున్న నిషేధం కొనసాగుతుందని తాలిబన్ల ముఖ్య ప్రతినిధి స్పష్టం చేశారు.

కృష్ణ జన్మభూమి వద్ద నిర్మాణాల తొలగింపునకు బ్రేక్



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఉన్న శ్రీకృష్ణ జన్మభూమి సమీపంలో నాయి బస్తీలో రైల్వేశాఖ తొలగిస్తున్న అక్రమ నిర్మాణాల ప్రక్రియను నిలిపేయాలని సుప్రీంకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. పది రోజులపాటు కూల్చివేత ప్రక్రియను నిలుపుదల చేయాలని కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. 66 ఏళ్ల యాకుబ్ షా వేసిన పిటిషన్ ఆధారంగా కోర్టు ఈ తీర్పునిచ్చింది. నాయి బస్తీ ప్రాంతంలో తమ కుటుంబాలు 1,880 నుంచి నివసిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఆగస్టు 9 నుంచి రైల్వేశాఖ తొలగింపు ప్రక్రియ చేపట్టింది. ఈ కేసులో వచ్చే వారం మళ్లీ వాదనలు కొనసాగనున్నాయి. షా తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ చంద్ర సేన్ వాదిస్తున్నారు. కౌశిక్ చౌదరీ, రాధా తార్కర్, ఆరన్ షాలు న్యాయవాదులుగా ఉన్నారు.



వడివడిగా జాబిల్లి చెంతకు..!

బెంగళూరు : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చంద్రయాన్ 3 జాబిల్లికి మరింత చేరువైంది. బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండింగ్ నెట్‌వర్క్ (ఇస్ట్రాక్) చంద్రయాన్ 3 కక్ష్యను బుధవారం ఉదయం 8.30 గంటలకు కుదించి చివరిదైన 5వ కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని ఇస్రో తెలిపింది. 'జాబిల్లి దిశగా ఇక ఒక అడుగే దూరం..చంద్రుని చుట్టూ చక్కర్లు కొట్టేందుకు ఇదే చివరి కక్ష్య. 153 కిమీ క్ష్మీ 163 కిమీ కక్ష్యలోకి వ్యోమనౌక ప్రవేశించింది. దీంతో చంద్రుని చేరేందుకు అవసరమైన విన్యాసాలు పూర్తయ్యాయి. ఇక ల్యాండ్ అవ్వడమే మిగిలింది' అని ఇస్రో బుధవారం తెలిపింది. చంద్రయాన్ 3 వ్యోమనౌకలో ల్యాండర్ మాడ్యూల్ (ఎల్ఎం), ప్రొపల్షన్ మాడ్యూల్ (పిఎం), రోవర్ వున్నాయి. ఈ నెల 17న పిఎం నుంచి ఎల్ఎం విడిపడి ప్రయాణాన్ని సాగిస్తాయని ఇస్రో పేర్కొంది. అన్ని సజావుగా సాగితే చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో ఈ నెల 23న సాయంత్రం 5.47 గంటలకు చంద్రయాన్ మోసుకెళ్లిన రోవర్ పరుగులు తీయనుందని తెలిపింది. గత జులై నెల 14వ తేదీన శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రయాన్ 3ని నింగిలోకి పంపిన సంగతి తెలిసిందే.

బిల్లు ఆమోదంలో పార్లమెంట్ జాప్యానికి నిరసనగా

ఇండోనేషియాలో డొమెస్టిక్ వర్కర్ల నిరశనలు



జకార్తా : ఇండోనేషియాలో ఇంటిపనివారలు తమకు రక్షణ కల్పించాలని కోరుతూ నిరాహార దీక్షకు దిగారు. జకార్తాలో పార్లమెంట్‌కు ఎదురుగా వేసిన శిబిరాల్లో దాదాపు 40మంది డొమెస్టిక్ వర్కర్స్ అలయన్స్‌కి చెందిన కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఇంటిపనివారల రక్షణకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడంలో జాప్యాన్ని వారు నిరసించారు. రాజధాని జకార్తాతో పాటూ ఇతర ప్రధాన నగరాల్లో సోమవారం నిరశనలు జరిగాయి. బిల్లు ఆమోదం పొందేవరకు ప్రతి రోజూ ఇలా నిరశన చేపడతామని డొమెస్టిక్ వర్కర్ల నేషనల్ అడ్వకసీ నెట్‌వర్క్‌కి చెందిన లీటా అంగ్రాయిని చెప్పారు. ప్రభుత్వం నుండి వారికెలాంటి రక్షణ వుండడం లేదని ఆమె విమర్శించారు. పనిమనుష్యుల రక్షణ బిల్లును తక్షణమే ఆమోదించి చట్టంగా మార్చాలని ఆమె పార్లమెంట్ సభ్యులను కోరారు. బిల్లు అమోదంలో జాప్యం జరిగిన కొద్దీ మరింతమంది వర్కర్లు తీవ్రమైన హింస, వివక్షలకు గురవుతారని ఆమె హెచ్చరించారు. ఇండోనేషియాలో డొమెస్టిక్ వర్కర్లు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రతిబింబించేలా వారు గడియారాలు, నేప్‌కిన్స్, ఇతర పారిశుధ్య పరికరాలను ప్రదర్శించారు. హింస, అవమానాలు, వివక్ష, దూషణలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు 2014లో డొమెస్టిక్ వర్కర్స్ బిల్లును పార్లమెంట్ సభ్యులు ప్రతిపాదించారు. అప్పటి నుండి కనీసం మూడుసార్లు ఈ బిల్లును ప్రాధాన్యతా జాబితాలో నుండి తొలగిస్తూనే వస్తున్నారు.


'కోటా'లో మరో విద్యార్థి ఆత్మహత్య

- ఈ ఏడాదిలో 22వ ఘటన

జైపూర్ : ఉన్నత చదువు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్‌లోని కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీహార్‌లోని గయకు చెందిన 18 ఏళ్ల వాల్మీకి జాంగిడ్‌గా మృతుడ్ని గుర్తించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో ప్రవేశం కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) మెయిన్ పరీక్ష కోసం కోటాలోని కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో అతడు చదువుతున్నాడు. దీని కోసం గతేడాది నుంచి మహానగర్ ప్రాంతంలో ఉంటున్నాడు. అయితే ప్రిపరేషన్ ఒత్తిడి వల్ల మంగళవారం రాత్రి సూసైడ్ చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కోచింగ్ హబ్ అయిన రాజస్థాన్‌లోని కోటాలో ఒత్తిడి వల్ల విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడటం కలకలం రేపుతున్నది. ఈ నెలలో నలుగురు విద్యార్థులు సూసైడ్ చేసుకున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 22 సంఘటనలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. అలాగే విద్యార్థులకు సహాయం కోసం ఒక హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు చేసింది.

మా నాన్న బాంబులు వేసిన మాట వాస్తవమే..కానీ..

బిజెపికి గట్టి కౌంటర్ ఇచ్చిన సచిన్ పైలట్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకులు రాజేశ్ పైలట్‌పై బిజెపి ఐటీ సెల్ ఇన్‌ఛార్జ్ అమిత్ మాలవీయ చేసిన ఆరోపణలపై ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ స్పందించారు. తన తండ్రి బాంబులు వేసిన మాట వాస్తవమేనని, అయితే, మాలవీయ చెప్పిన సమాచారం తప్పని స్పష్టం చేశారు. '1966 మార్చి 5న మిజోరాం రాజధాని ఐజ్వాల్ పై అప్పటి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌రాజేశ్ పైలట్, సురేశ్ కల్మాడీలు బాంబుల వర్షం కురిపించారు. అనంతరం ఆ ఇద్దరినీ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను చేసి మంత్రి పదవులు కట్టబెట్టింది' అంటూ అమిత్ మాలవీయ ఇటీవలే ఓ ట్వీట్ చేశారు. దీనిపై స్పందించిన సచిన్ పైలట్.. మాలవీయ ఆరోపణలను ఖండించారు. తన తండ్రి బాంబులు వేసిన మాట వాస్తవమేనని, అయితే మాలవీయ చెప్పిన తేదీలు, వివరాలు తప్పని పేర్కొన్నారు. 'నిజమే మాలవీయ చెప్పినట్లు నా తండ్రి రాజేశ్ పైలట్ బాంబులు వేశారు. ఎయిర్ ఫోర్స్ పైలట్ గా 1971 ఇండో–పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. తూర్పు పాకిస్థాన్ భూభాగంపై ఆయన బాంబులు వేశారు. వాస్తవానికి మా నాన్న 1966 అక్టోబర్ 29న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో చేరారు. కావాలంటే సర్టిఫికెట్ చూసుకోండి' అని సచిన్ పైలట్ వివరించారు. ఈ మేరకు తన తండ్రి ఎయిర్‌ఫోర్స్‌లో జాయిన్ అయిన సర్టిఫికెట్ ను ట్వీట్‌కు జోడించారు.

ప్రజల మధ్య చిచ్చు పెడుతోన్న బిజెపి

ఎన్‌సిపి అధినేత శరద్ పవార్

ముంబయి : ప్రజల మధ్య బిజెపి చిచ్చుపెడుతోందని, మతం, వర్గాల ప్రాతిపదికన విభజిస్తోందని ఎన్‌సిపి అధినేత శరద్ పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల మధ్య ఆయన బుధవారం ఛత్రపతి శంభాజీనగర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

బిజెపిని ఎదుర్కొనేందుకు వ్యూహాన్ని రచించామన్నారు. విభజన దినోత్సవాన్ని జరుపుకోవాలనే నిర్ణయం సరికాదని పవార్ పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌తో పాటు మహారాష్ట్రలోని ప్రభుత్వాలను అస్థిరపరిచిందని విమ ర్శించారు. మణిపూర్ సున్నితమైన రాష్ట్రమని, మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. అక్కడ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు దారుణమని, మణిపూర్‌పై ప్రధాని ఎక్కువ మాట్లాడి ఉండాల్సిందని అన్నారు.



ఏపీలో కుదిరిన విద్యుత్ పిఆర్‌సి

అగ్రిమెంట్‌పై జెఎసి, యాజమాన్యం సంతకాలు

కాంట్రాక్టు ఉద్యోగులకు నిరాశ

అమరావతి : విద్యుత్ ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య వేతన సవరణ ఒప్పంద (పిఆర్‌సి) అగ్రిమెంట్ కుదిరింది. ప్రభుత్వం ప్రతిపాదించిన పేస్కేల్‌ను ఆమోదిస్తూ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సంతకాలు చేశారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు ఆధ్వర్యంలో విద్యుత్ సౌధలో బుధవారం రాత్రి వరకు చర్చలు జరిగాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన సింగిల్ మాస్టర్ పేస్కేల్‌కు ఆమోదం తెలుపుతూ జెఎసి నాయకులు సంతకాలు చేశారు. ఫిట్‌మెంట్ 8 శాతానికి ఒప్పుకున్నారు. పెన్షనర్లు, వారి కుటుంబాలకు కూడా ఫిట్‌మెంట్ వర్తిస్తుంది. పిఆర్‌సి బెనిఫిట్స్, సవరించిన వేతనం 2022 ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్నాయి. జెఎసి నాయకులు ప్రతిపాదించిన పాత ఇంక్రిమెంట్లకు ప్రభుత్వం ఒప్పుకుంది. పేస్కేల్‌లో అనామలీస్ ఉంటే సరిచేసేందుకు ట్రాన్స్‌కో జెఎమ్‌డి నేతృత్వంలోని మూడు డిస్కమ్‌ల సిఎమ్‌డిలతో హెచ్‌ఆర్ కమిటీ ఏర్పాటు చేస్తామని విజయానంద్ ప్రకటించారు. బుధవారం జరిగిన ఒప్పంద పత్రాలపై జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు, డైరెక్టర్ సయ్యద్ రఫీ, ట్రాన్స్‌కో జెఎమ్‌డి మల్లారెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ వీరభద్రారెడ్డి, సిపిడిసిఎల్ సిఎమ్‌డి పద్మ జనార్ధన్‌రెడ్డి, ఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్, ఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి సంతోష్‌రావు, ఉద్యోగ సంఘాల తరపున జెఎసి ఛైర్మన్ చంద్రశేఖర్, కన్వీనర్ సాయికృష్ణ, వైఎస్‌ఆర్‌టిఎఫ్ నుంచి మహేశ్వరరెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు కిరణ్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు 2018 పిఆర్‌సి

కొత్త పిఆర్‌సి ఒప్పందంలో కాంట్రాక్టు ఉద్యోగులకు నిరాశ మిగిలింది. విద్యుత్ సంస్థల్లో సుమారు 60వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో 30వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు. ఏదైనా పిఆర్‌సిని అమలు చేసే సమయంలో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు వీరికి కూడా కొంత పెంచి రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి అమలు చేస్తాయి. అయితే ఈసారి రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపు చేయలేదు. 2018 పిఆర్‌సి అంటే పాత వేతనంపై కేవలం 2 శాతం మాత్రమే పెంచింది. పెంచిన వేతనాన్ని కూడా పిఆర్‌సి అమలు తేదీ 2022 ఏప్రిల్ 1 నుంచి కాకుండా ఆగస్టు నుంచి పెంచుతామని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఉత్తర్వులు విడుదల చేశారు.

ఒప్పందానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ మధ్య జరిగిన పిఆర్‌సి ఒప్పందానికి వ్యతిరేకంగా ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ సంతకాల సేకరణ చేపట్టనుంది. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈ ఒప్పందం జరిగిందని, ఇది తప్పుడు వేతన ఒప్పందమని స్ట్రగుల్ కమిటీ భావిస్తోంది. దీనిని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగుల నుంచి సంతకాల సేకరణ చేపడుతుంది. అనంతరం ఈ సంతకాలను కార్మిక శాఖకు అందించనుంది. ప్రస్తుత పిఆర్‌సిపై అన్ని తరగతుల ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. కొత్త వేతనం అమలు చేస్తే వేతనాలు పెరగాలని, కానీ ప్రభుత్వం రివర్స్ పిఆర్‌సి ఇచ్చిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంతకాల సేకరణతో పాటు చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా స్ట్రగుల్ కమిటీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

హిందూ యువతితో బయటికి వెళ్లాడని...

ముస్లిం యువకుడిపై మతోన్మాదుల దాడి



ముంబయి : హిందూ యువతితో బయటికి వెళ్లడమే ఆ ముస్లిం యువకుడు చేసిన నేరం. అంతే...మతోన్మాదులు పెట్రేగిపోయారు. ముంబయి లోని బాంద్రా టెర్మినస్ రైల్వే స్టేషన్‌లో అతనిపై దాడి చేసి చితకబాదారు. ఆ సమయంలో జై శ్రీరాం, లవ్ జిహాదీని ఆపండి అంటూ నినాదాలు చేశారు. యువకుడిపై దాడి చేయవద్దని ఆ బాలిక వేడుకుంటున్నా వారు కనికరం చూపలేదు. ఈ సంఘటన గత నెలలోనే జరిగినప్పటికీ మంగళవారం దానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. దుండగులు ఆ యువకుడిపై దాడి చేసి కొట్టి ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు తీసికెళ్లారు.

ఈ ఘటన జూలై 21న జరిగిందని డీసీపీ దీక్షిత్ చెప్పారు. అయితే అది రైల్వే స్టేషన్‌లో జరిగినందున రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. రైల్వే పోలీసుల పరిధిలోని కేసు కావడంతో తాము కేసు నమోదు చేయలేదని వివరించారు. పోలీసుల కథనం ప్రకారం... యువతీ యువకులు తమ తమ ఇళ్లలో ఎవరికీ చెప్పకుండా బయటికి వచ్చారు. దీంతో యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

వారు రైలులో ముంబయి నుండి పరారయ్యేందుకు ప్రయత్నించగా ఈ విషయం యువతి బంధువులకు తెలిసింది. దీంతో వారు తమ బలగంతో రైల్వే స్టేషన్‌కు చేరుకొని యువకుడిపై దాడి చేశారు.

నిధుల కొరత రాకూడదు

- ఆర్థిక పరిస్థితిపై సమీక్షలో ఏపీ సీఎం ఆదేశం



అమరావతి : రాష్ట్ర ఖజానాకు నిధుల కొరత ఎటువంటి పరిస్థితుల్లోనూ రాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వివిధ ఆదాయ వనరుల శాఖల అధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిధుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వస్తున్న ఆదాయం, పలు కార్యక్రమాలకు చేస్తున్న వ్యయంపై అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వాణిజ్య పన్నుల శాఖ, మద్యం శాఖల ద్వారా వచ్చే ఆదాయంపై లోతుగా చర్చించినట్లు తెలిసింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు నిధుల కొరత రాకుండా చూడటానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సిఎం సూచించారు. ఇది ఎన్నికల ఏడాదన్న అంశాన్ని కూడా ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకోవాలని చెప్పినట్లు తెలిసింది. అనంతరం ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు పూర్తయిన సందర్భంగా ఆదాయ, వ్యయాలపై కూడా అధికారులు కూడా ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కేంద్రం ద్వారా వస్తున్న నిధులు, రిజర్వ్‌బ్యాంకు నుంచి ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా సేకరించిన రుణాలు కలిపి మొత్తం ఆదాయ పరిస్థితులను వివరించారు. అయితే ఆదాయం కన్నా వ్యయం ఎక్కువగా ఉన్నట్లు లెక్కలు తేలాయని సమాచారం. ఈ లోటును ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ ద్వారా భర్తీ చేస్తామని అధికారులు చెప్పినట్లు తెలిసింది. ఈ సందర్భంలో సైతం ఎన్నికల ఏడాది అంశాన్ని సిఎం ప్రస్తావించినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చాలని చెప్పారు. . ఇదే సమయంలో మద్యం అమ్మకాలు, తద్వారా సమకూరుతున్న ఆదాయంపైనా ఆ శాఖ అధికారులు వివరించారు. మద్యం అమ్మకాలు తగ్గినట్లు తేలినా, ఆదాయం మాత్రం పెరిగిందని అబ్కారీ అధికారులు వివరించారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై కూడా ముఖ్యమంత్రి వాకబు చేసినట్లు తెలిసింది. ఏయే పథకాలకు ఎంత రావాల్సి ఉంది, అందులో ఇప్పటివరకు వచ్చిన నిధులు ఎంత అన్నది ఆర్థిక శాఖ అధికారులు వివరించారు. ఇంకా రావాల్సిన నిధులపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ భేటీలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ విజన్ వినాశకరం

సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు



అమరావతి : తెలుగుదేశం పార్టీ విశాఖలో ప్రకటించిన విజన్ 2047 వినాశకరమైందని, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేది కాదని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం విజయవాడలో ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహాన్ని ఎండగట్టారు. విజన్ 2020 తర్వాత వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం పెరిగాయని అయినా పాలకులు పాఠం నేర్చుకోవడం లేదని తెలిపారు. విజన్ 2047ని కొత్త సీసాలో పాత సారాగా ఆయన అభివర్ణించారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు జరపకుండా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తూ రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తుంటే వైసిపి, టిడిపిలు బిజెపిని ఎలా బలపరుస్తున్నాయని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానంటూ వాగ్దానాలు చేసే చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ విధానాలను అమలు చేయాలని, విద్యాసంస్థలను కుదించాలని, విద్యుత్ సంస్కరణలను కొనసాగించాలని తన విజన్ 2047లో చెప్పడం ప్రజా ప్రయోజనాలకు, రాష్ట్రాభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. పి4 విధానంలో ప్రజల పాత్ర ఒక భ్రమ అని, సహజ వనరులను దోచుకోవడానికే పి4 విధానం తోడ్పడుతుందని విమర్శించారు. వైసిపి విధానాలు రాష్ట్రాభివృద్ధిని దెబ్బతీశాయని, దానికి ప్రత్యామ్నాయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని చెబుతున్న చంద్రబాబు నాయుడు గత విధానాలనే అనుసరించడం, అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో చెప్పాలన్నారు. బిజెపి కేంద్రంలో అనుసరించే విధానాలనే రాష్ట్రంలో వైసిపి అనుసరిస్తున్నదని, ఈ రెండు విధానాలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన విజన్‌కు ఏ మాత్రమూ భిన్నం కాదని అన్నారు. గతం నుండి పాఠాలు నేర్చుకోకుండా, పాచిపోయిన పాత విధానాలనే అమలు చేసి రాష్ట్రాన్ని సుడిగుండంలోకి నెట్టొద్దని, టిడిపి తన విధానాలపై పునరాలోచన చేసి రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, యువతరం భవిష్యత్‌కి తోడ్పడే ప్రత్యామ్నాయ విధానాలు తీసుకోవాలని, ప్రపంచంలో మారుతున్న కొత్త పరిస్థితులను అధ్యయనం చేయాలని శ్రీనివాసరావు సూచించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని మట్టి కరిపించాలని, బిజెపిని ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరిచే మిత్రులకు కూడా మద్దతు ఇవ్వొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సిపిఎం ప్రజా పునాదిని విస్తరించుకోవడానికి, పార్టీ బలపడటానికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపకారవేతనాలు పెంచండి

- మంత్రి హరీశ్‌రావు హోమియో వైద్యవిద్యార్థుల పోస్ట్ కార్డులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమకు ఉపకారవేతనాలు పెంచాలని కోరుతూ హైదరాబాద్ రామాంతపూర్‌లోని హోమియో కళాశాల పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు డిమాండ్ చేశారు. గత 22 రోజుల నుంచి విధులను బహిష్కరించి ఆస్పత్రి ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న వారు బుధవారం మంత్రి హరీశ్ రావుకు పోస్టు కార్డులపై తమ డిమాండ్‌లను రాసి పోస్ట్ చేశారు.

ప్రతి రెండేండ్లకు ఒకసారి ఉపకారవేతనాలను పెంచాల్సి ఉన్నప్పటికీ తెలంగాణ వచ్చినప్పటి నుంచి పెంచలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ చరిత్ర మహోన్నతం

ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ లింబాద్రి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ చరిత్ర మహోన్నతమైనదని ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ ఆర్ లింబాద్రి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చరిత్రకారులు అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్యనారాయణ రచించిన 'తెలంగాణ చరిత్ర' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ సమాజం ఆది నుంచి మత సామరస్యం, మానవీయ విలువలకు కేంద్రంగా నిలిచిందని చెప్పారు. భారతదేశ చరిత్ర పటంలో తెలంగాణ చరిత్ర అజరామరమైందని అన్నారు. రాష్ట్ర అవతరణ తర్వాత చరిత్రను వెలికితీసే కృషి ముమ్మరంగా కొనసాగుతున్నదని వివరించారు. తెలంగాణ చరిత్ర, కళలు, సాహిత్యం, ఈ నేలపై ఎగిసిన విప్లవాలు, ఉద్యమాల సమగ్ర చరిత్ర అవగాహన చేసుకుంటేనే భవిష్యత్ పునర్నిర్మాణం శక్తివంతంగా ఉంటుందన్నారు. ప్రధానంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి ఈ గ్రంథం ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తర్వాత తరాలకు అందజేయాలంటే చరిత్ర, సంస్కృతిని నిక్షిప్తం చేసి అందచేయాల్సిన అవసరముందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) ఉపకులపతి డి రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మొదట దీన్ని ఆంగ్లంలో, ఇప్పుడు తెలుగులో అందించటం వల్ల చరిత్ర విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఎంతో సాహిత్యం వెలువడుతున్నప్పటికీ చరిత్ర, సంస్కృతి, ఉద్యమాల విషయంలో ఇది ఒక అద్భుతమైన గ్రంథమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, ప్రొఫెసర్ రమణ నాయక్, తెలంగాణ ఇంజనీర్ల జేఏసీ ఛైర్మెన్ తన్నీరు వెంకటేశం, పుస్తక రచయితలు అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్యనారాయణ, పబ్లిషర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

గో సంరక్షకుడు బిట్టూ బజరంగి అరెస్ట్

చండీఘడ్ : గత నెల 31న హర్యానాలోని నూహ్ జిల్లాలో చెలరేగిన మతవరమైన హింసాకాండతో సంబంధమున్నదన్న ఆరోపణపై స్వయం ప్రకటిత గో సంరక్షకుడు, బజరంగ్‌దళ్ నాయకుడు బిట్టూ బజరంగి అలియాస్ రాజ్‌కుమార్‌ను హర్యానా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిని అడ్డుకోవడం, అవమానించడం, అల్లర్లకు పాల్పడడం, భయపెట్టడం వంటి ఆరోపణలపై ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద, అలాగే ఆయుధాల చట్టం కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. వీహెచ్‌పీ నిర్వహించిన ర్యాలీ సందర్భంగా బజరంగి, ఆయన అనుచరులు ఆయుధాలతో స్వైరవిహారం చేశారని, ముస్లింలపై దాడి చేశారని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. బజరంగి, ఆయన అనుచరులు పోలీసు వాహనం నుండి ఆయుధాలను అపహరించి, అధికారులను బెదిరించారని చెప్పారు. బ్రిజ్ మండల్ జలాభిషేక్ యాత్రను పురస్కరించుకొని బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ సంస్థలు నూహ్‌లో నిర్వహించిన ప్రదర్శన సందర్భంగా ఘర్షణలు జరిగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇతర ప్రాంతాలకు కూడా హింసాకాండ వ్యాపించింది. ముస్లింల నివాస గృహాలు, దుకాణాలపై మతోన్మాదులు దాడులు జరిపారు. కాగా తాను మీరట్ వచ్చానంటూ బజరంగి జూలై 30న అనేక వీడియోలను సామాజిక మాధ్యమాలలో అప్‌లోడ్ చేశారు. దీనికి సంబంధించి ఆయనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అయితే ఆ తర్వాత బజరంగి బెయిల్‌పై విడుదలయ్యారు. ఆయనను మంగళవారం పోలీసులు మరోసారి ప్రశ్నించి అరెస్ట్ చేశారు.